ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole,Guntur,Vijayawada, Srikakulam ,Visakhapatnam,Hyderabad,Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
15-6-2026 సోమవారం సంపుటి: 32 సంచిక: 135 పేజీలు: 12 వెల: 6.50



స్వర్ణంతో మెరిసిన భారత్ ఆర్చర్లు
-'ఆట'లో

# భారీగా సింగపూర్ పెట్టుబడులు!



ఆదివారం ఫ్రాన్స్‌లోని నైస్ నగరంలో 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్

## 'భారత్ ఇన్నోవేట్స్'

- ప్రపంచానికి ఒక ఆహ్వానం
- ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌తో కలిసి పాల్గొన్న ప్రధాని మోడీ
- మేకిన్ ఇండియాను ఫ్రాన్స్ గౌరవిస్తుంది: మేక్రాన్
- ప్రవాస భారతీయులతో మోడీ భేటీ

**నైస్ (ఫ్రాన్స్), జూన్ 14:** భారతదేశం ఇకపై ప్రపంచ పరిష్కారాలను కేవలం వినియోగించే దేశం మాత్రమేకాదని, వాటికి ప్రధానంగా దోహద పడే దేశంగా మారిందని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. ఆవిష్కరణలు, సాంకేతికత ద్వారా ప్రపంచానికి సుస్థిర భవిష్యత్తును అందించాలన్న న్యూఢిల్లీ దార్శనికతను ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఆదివారం మధ్యధరా తీరంలోని ఈ ఫ్రెంచ్ నగరంలో, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ సమక్షంలో జరిగిన 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమ ప్రారంభోత్సవంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో భారత దేశం, ఫ్రాన్స్, మరికొన్ని దేశాలకు చెందిన అగ్రశ్రేణి ఆవిష్కరణల స్టార్టప్‌లు పాల్గొంటున్నాయి. "ప్రపంచ ఆవిష్కరణల తదుపరి అధ్యాయాన్ని భారతదేశంతోకలిసి సృష్టిం >>2

## రెండు రోజుల పర్యటనకు వెళ్లిన సిఎం చంద్రబాబు బృందం

## స్టార్టప్ వెంచర్ కేపిటలిస్టులతో భేటీ

### సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్, పలువురు మంత్రులతోనూ సమావేశాలు


ఆదివారం సింగపూర్ చేరిన సిఎం చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలుకుతున్న ప్రవాస భారతీయులు

**విజయవాడ,జూన్ 14,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు పెట్టుబడులే లక్ష్యంగా ఆదివారం బెంగళూరు నుంచి సింగపూర్ బయలు దేరి సాయంత్రానికి అక్కడికి చేరుకున్నారు. రెండ్రోజుల పర్యటన కోసం సిఎం చంద్రబాబు సింగపూర్‌కు వచ్చారు. అక్కడ తెలుగు ప్రజలు,ఎన్ఆర్ఐలు చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. అందరినీ పలకరించిన సిఎం చంద్రబాబు వారితో ఫొటోలు దిగారు. రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్టులు సహా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు సిఎం బృందం సింగపూర్‌లో పర్యటించనుంది. 16 తేదీ రాత్రి ముఖ్యమంత్రి స్వదేశానికి తిరిగి రానున్నారు. సింగపూర్ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం ఆ దేశంలోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో మొదటగా సిఎం చంద్రబాబు సమావేశం అవుతారు.
పర్యటనలో తొలిరోజు స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో జరిగే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు హాజరవుతారు. అనంతరం యుఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రాస్ బాచ్‌తో విందు సమావేశంలో సిఎం పాల్గొంటారు. సింగపూర్ సీనియర్ మంత్రి లోయెన్ లింగ్‌తో సమావేశమవుతారు. గూగుల్ క్లౌడ్ అధ్యక్షుడు కరణ్ భజ్వా, జీఐసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ అడ్వైజర్ లిమ్ సియాంగ్ గౌన్‌తో చర్చిస్తారు. వైసీహెచ్ లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రాబర్ట్ యాప్‌తోనూ, నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ టాన్ యెంగ్ చెయ్‌తో భేటీ అవుతారు. సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్‌తోనూ పలు అంశాలపై చర్చిస్తారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్‌తో, సిఐఐ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందంతోనూ సమావేశం అవుతారు. హోం మంత్రి కె షణ్ముగమ్, మానవ వనరుల శాఖ మంత్రి టాన్ సీ లెంగ్‌తో చివరిగా భేటీ అవుతారు. రెండవ రోజు పర్యటనలో భాగంగా 16వ తేదీ ఉదయం కాకతీయ కల్చరల్ అసోసియేషన్ సిబిఎన్ .361ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. ఎపిఎసి సెమికండక్టర్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. సుర్బానా జురాంగ్ అమరావతి ప్లానింగ్ సమావేశానికి హాజరవుతారు. అనంతరం సింగపూర్ ఉప ప్రధాన మంత్రి, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్ బృందంతో సమావేశం అవుతారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్ లీడర్షిప్ ప్లీనరీలో పాల్గొని ప్రసంగిస్తారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్ ఎగ్జిబిషన్ సందర్శిస్తారు. సింగపూర్ పెవిలియన్, ఇన్నోవేటర్ల అలయ్, గూగుల్ టెక్నాలజీస్ స్టాల్స్ ప్రధానంగా పరిశీలిస్తారు. సీట్రియమ్ సమావేశం >>2

## ప్రకాశం బ్యారేజికి వరద కళ

### ఎగువ నుంచి భారీగా చేరుతున్న వర్షం నీరు


ప్రకాశం బ్యారేజ్ దగ్గర ప్రవహిస్తున్న వరద నీరు

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల కృష్ణా నది జలకళను సంతరించుకుంది. ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహం పెరిగింది. దీంతో ఈ ఉదయం గేట్లను ఎత్తివేశారు అధికారులు. సుమారు 2,000 నుంచి 3,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన తర్వాత ప్రకాశం బ్యారేజీ నుంచి కృష్ణా నది దిగువ భాగానికి నీరు వదలడం ఇదే మొదటిసారి. తెలంగాణా,ఎపీల్లోని ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. దీంతో కృష్ణకు ఉప నది మున్నేరుకు వరద నీరు పెరిగింది.ఇదే సమయంలో వైరా,కట్టలేరులకు వరద నీరు పెరిగింది.ఈ వరద దిగువన కృష్ణా నదిలో కలుస్తుంది.దీంతో ప్రకాశం బ్యారేజీకి భారీ వరద నీరు వచ్చి చేరుతుంది.ఇకఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో స్థానిక పరివాహక ప్రాంతాల నుంచి బ్యారేజీకి వచ్చే నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు తెలిపారు. దీంతో అదనపు నీటిని పరిమితంగా విడుదల చేసేలా నిర్ణయం తీసుకున్నారు. కృష్ణా సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఈ ఉదయం 9 గంటల నుంచి 10 గంటలమధ్య నాలుగుగేట్లు ఎత్తారు. ఆ సమయంలో >>2

## పలుచోట్ల పిడుగులు భారీ వర్షాలు

**విజయవాడ, జూన్ 14 (ప్రభాతవార్త):** పశ్చిమమధ్య బంగాళాఖాతం, దక్షిణ నైరుతి బంగాళాఖాతం మీదుగా అల్పపీడన ద్రోణి విస్తరించి ఉందని దీని ప్రభావంతో సోమవారం మన్యం, అల్లూరి, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, నంద్యాల, తిరుపతి జిల్లాల్లో >>2

## అమరావతిని ఆపలేరు..

### శరవేగంతో సాగుతున్న నిర్మాణం పనులు

### కళకళలాడుతున్న రాజధాని

### మంత్రి లోకేష్



**విజయవాడ, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి నిర్మాణం పనులకు అడ్డంకులు వేయడం సాధ్యం కాదని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఈ పనులు ఆగిపోవాలనుకునే వారికి ఆ అవకాశం ఇవ్వమని స్పష్టం చేసారు. ఎక్స్ వేదికగా అమరావతిపై వస్తున్న విమర్శలకు ఘాటుగా బదులిచ్చారు. అమరావతి నిర్మాణం ఇప్పుడు వేగంగా దూసుకెళ్తోంది. ఐదేళ్ల నిరీక్షణ తర్వాత రాజధాని కళకళలాడుతోంది. పనులు ఎక్కడా ఆపడం లేదు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా కార్మికులు శ్రమిస్తున్నారు. భారీ యంత్రాలతో నిర్మాణ పనులు పరుగులు పెట్టిస్తున్నారు. అమరావతి నిర్మాణ ప్రయాణంలో ఇక పాజ్ అనే మాటే లేదని లోకేశ్ స్పష్టం చేశారు. స్పీడ్ పెంచిన అమరావతి, నవ్యాంధ్ర భవిష్యత్తుకు అసలైన గ్యారంటీ అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సారీ బ్రో ఏమనుకోవద్దు, అమరావతిలో పనులు >>2


ఆదివారం జె గుమడంలో రైతులతో మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

### గజపతినగరంలో 10వేల ఉద్యోగాల భర్తీ లక్ష్యం

### కొత్తపాలెం, జె గుమడంలో రోడ్లు ప్రారంభం

### డబులింజన్ సర్కార్‌తో అభివృద్ధి పరుగులు: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**బొండపల్లి (విజయనగరం జిల్లా), జూన్ 14 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల సమయంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ చేపట్టిన రెండేళ్ల ప్రజా పాలన విజయోత్సవ సభా సమావేశంలో పాల్గొనడం సంతోషంగా ఉందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం బొండపల్లి మండలం జె గుమడం గ్రామంలో విజయోత్సవ సభా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రూ.2 కోట్ల 34 లక్షలతో నిర్మించిన కొత్తపాలెం-జీడిపాలెం రోడ్డు, 50 లక్షల రూపాయలతో నిర్మించిన జె.గుమడం రోడ్డు ప్రారంభించి ప్రజలకు అంకితంచేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను శాలువాలతో మంత్రి కొండపల్లి సత్కరించారు. ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు మండలాలకు ప్రభుత్వం నుంచి వచ్చిన అభివృద్ధి కార్యక్రమాల నిధులను తెలియపరిచారు. గంట్యాడ మండలం తరపున పార్టీ అధ్యక్షులు భాస్కర నాయుడు ఆధ్వర్యంలో భారీ గజమాలతో మంత్రి కొండపల్లిని సత్కరించి నాగలి బహుకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం డబుల్ ఇంజిన్‌తో ఎపి అభివృద్ధిలో దూసుకుపోతోందన్నారు. రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధితో ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని విడగొట్టి కాంగ్రెస్ చేసిన నష్టంతో పాటు వైసీపీకి ఒక్క ఛాన్స్‌తో రెండింతల నష్టం జరిగిందని, వైసిపి 10 లక్షలకోట్ల రూపాయల అప్పుల భారాన్ని ఆంధ్ర ప్రజలపై మోపిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, ప్రజాప్రతినిధులు ప్రతినిత్యం ప్రజల్లో ఉండాలని సంక్షేమ పథకాల అమలు తీరును పర్యవేక్షించాలని, ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారన్నారు.

**వైసీపీ ఐదేళ్లలో ఆంధ్రాకు చేసింది సున్నా ప్రోగ్రామ్ చేయాలి :** వైసిపి చేయాల్సింది రెండేళ్ల వెన్నుపోటు కార్యక్రమం కాదు... ఐదేళ్లలో ఆంధ్రాకు చేసింది సున్నా అన్న కార్యక్రమం చేయాలన్నారు. యువగళం కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యను మంత్రి లోకేష్ సారథ్యంలో పరిష్కారానికి కృషి చేస్తున్నారనీ, ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, >>2



## నేడు ఢిల్లీలో జనసేన సమావేశం

### పాల్గొననున్న డి.సిఎం పవన్

**విజయవాడ,జూన్ 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ఢిల్లీలో 15వ తేదీన జనసేన సమావేశం నిర్వహిస్తున్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం, భాషలను గౌరవించే సంప్రదాయం, సంస్కృతులను >>2

## కొత్త మెడికల్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా విధానం


### - మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ.జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల్లో వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన మేనేజ్‌మెంట్ కోటా విధానం కొనసాగుతుందని వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.ఈ మేరకు ఆయన కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. కొత్త మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో చేపట్టాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులోభాగంగా పిపిపివిధానంలో అప్పగిస్తున్నామని, ఈ విధానం ద్వారా కేంద్ర ప్రభుత్వంనుంచి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ వస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం కూడా పిపిపిలో భాగంగానే ప్రభుత్వ వైద్య కళాశాలల్లో మేనేజ్‌మెంట్ కోటా, ఎన్ఆర్ఐ కోటా ప్రవేశపెడుతూ వైసిపి ప్రభుత్వం 107,108 జివోలను విడుదల చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా మేనేజ్‌మెంట్ కోటాను రద్దుచేస్తారా? కొనసాగిస్తారా? అని విలేకరులు అడగగా రద్దుచేయలేమని చెప్పారు. ఇప్పటికే దీనిపై నిర్ణయం జరిగిందని, దీనిని మార్చలేమన్నారు. గత రెండేళ్లుగా చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వంచేసిన ప్రయత్నాలవల్ల ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు, ఇతర సిబ్బంది హాజరు >>2

## 'సత్తుపల్లి, కొవ్వూరు రైల్వే లైన్ చేపట్టండి'

**విజయవాడ,.జూన్ 14,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల రవాణా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సత్తుపలి -కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టును వెంటనే చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైల్వే బోర్డును కోరింది. ఈ ప్రాజెక్టు అమలైతే రైల్వే శాఖకు గణనీయమైన ఆదాయం లభిస్తుందని, ఫైనాన్షియల్ ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్ (ఎఫ్ఐఆర్ఆర్) 14 శాతానికి పైగా ఉంటుందని ప్రభుత్వం వివరించింది.సత్తుపలి-కొవ్వూరు రైల్వే లైన్ పూర్తయితే కొత్తగూడెం, మణుగూరు ప్రాంతాల్లోని సింగరేణి గనుల నుంచి బొగ్గును కాకినాడ పోర్టుకు తరలించే దూరం 140 కిలోమీటర్లకు పైగా తగ్గనుంది.


ఆదివారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి ఎన్సీపిలో విలీనానికి సంబంధించిన లేఖను సమర్పిస్తున్న తృణమూల్ ఎంపీలు

## చీలిన తృణమూల్

### 20 మంది ఎంపీలు ఎన్డీయేకు మద్దతు

### త్రిపుర ప్రాంతీయపార్టీ 'నేషనల్ సిటిజన్స్'లో చేరిక

**న్యూఢిల్లీ,జూన్ 14:** తృణమూల్ కాంగ్రెస్‌లో రాజకీయ సంక్షోభం మరింత ముదిరింది. లోక్‌సభలో పార్టీకి చెందిన 20 మంది తిరుగుబాటు ఎంపీలు త్రిపురకు చెందిన ప్రాంతీయ పార్టీ అయిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ (ఎన్సిపి)లో విలీనమవుతున్నట్లు ప్రకటించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి విలీనానికిసంబంధించిన లేఖను సమర్పించిన అనంతరం తిరుగుబాటు వర్గ నేత కాకోలి ఘోష్ దస్తిదార్ ఈ సమాచారం వెల్లడించారు. తమ వర్గానికి తృణమూల్ లోక్‌సభ సభ్యుల్లో మూడింట రెండొంతుల మద్దతు ఉందని ఆమె పేర్కొన్నారు. మేము ఎన్డీయేలో భాగమవుతాం. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తాం. పార్లమెంట్‌లో >>2

## కృష్ణలో పడవ బోల్తా

### నలుగురి మృతి

**సత్తెనపల్లి, జూన్ 14, ప్రభాతవార్త:** అచ్చంపేట మండలం కోనూరు గ్రామంలో ఆదివారం విషాదం చోటుచేసుకుంది. బంధువుల ఇంటి కార్యక్రమానికి వచ్చిన 9 మంది సరదాగా కృష్ణా నదిలో పడవపై లంకకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో పడవ ఒక్కసారిగా బోల్తా పడటంతో అందరూ నీటిలో పడ్డారు. స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి ఐదుగురిని సురక్షితంగా రక్షించారు. అయితే నలుగురు గల్లంతవగా, అనంతరం కార్తీక్ (12), గంధం సంధ్య (9), గంధం సైని (11), కొనతం చైతన్య (28) మృతదేహాలను వెలికితీశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**సిఎం చంద్రబాబు తీవ్రవిచారం : మృతుల కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియో**
పలనాడు జిల్లా కోనూరు వద్ద కృష్ణా నదిలో పడవ బోల్తాపడి నలుగురు >>2



ఆదివారం శ్రీశైలం చేరిన మంత్రి కిషన్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. శ్రీనివాసరావు

## శ్రీశైలం చేరిన మంత్రి కిషన్ రెడ్డి

**శ్రీశైలం ప్రాజెక్టు జూన్ 14:** అష్టాదశ శక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకునేందుకు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ఆదివారం రాత్రి శ్రీశైలం కు చేరుకున్నారు. వారికి దేవస్థానం అతిథి గృహం వద్ద పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి శ్రీశైలం దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. శ్రీనివాసరావు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. ఉదయమున శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకోనున్నారు.

## జనసేన సమావేశం

>> కాపాడే సమాజం... లాంటి సిద్ధాంతాలను పుణికి పుచ్చుకున్న జనసేన పార్టీ జాతీయ సమగ్రత దృక్పథంతో "సేన ప్రస్థానం,జాతీయ సమైక్యత కోసం.. అనే అంశంతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తోంది. జనసేన పార్టీ స్థాపించి పుష్కర కాలమైంది. ఈ కాలంలో జాతీయ సమైక్యత కోసం జనసేన ప్రస్థానం ఏ విధంగా కొనసాగింది, జాతీయ సమైక్యతపై జనసేన ఎటువంటి భావజాలంతో పని చేస్తుందో పవన్ ఈ సమావేశంలో వివరించనున్నారు. జాతీయతకు కేంద్ర బిందువైన దేశ రాజధానిలో ఈ సమావేశం ఏర్పాటైంది. జనసేన తరఫున ఎన్నికైన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నామినేట్ అయిన కార్పొరేషన్ ఛైర్మన్లు, ఇతర ముఖ్య నేతలు, తెలంగాణ నేతలు, కర్ణాటక, తమిళ నాడు, కేరళం రాష్ట్రాల నుంచి ఇటీవల పార్టీలో చేరిన సభ్యులను ఈ సమావేశానికి ఆహ్వానించారు. ప్రాంతీయతకు విలువ ఇస్తూనే జాతీయ సమగ్రత కోసం ఒక రాజకీయ పార్టీగా నిలబడాలి.. వర్తమాన పరిస్థితుల్లో సమైక్యంగా నిలవాల్సిన ఆవశ్యకతతోపాటు జాతీయ రాజకీయాలపై నాయకులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేస్తారు. ఈ సమావేశానికి అవసరమైన ఏర్పాట్లను పార్టీ నేతలు ఢిల్లీలో పర్యవేక్షిస్తున్నారు. సోమవారం ఉదయం ఢిల్లీలో అశోక హోటల్లో ఈ సమావేశం మొదలై సాయంత్రం ముగుస్తుంది.

## అమరావతిని ఆపలేరు..

>> అస్సలు ఆగడం లేదు. వర్షం పడితే చాలు పరిగెత్తుకొచ్చి 'అమరావతి మునిగింది' అంటూ ట్రోల్ చేసే మీ కష్టాన్ని గుర్తించాం. ఈరోజు ఎలాగైనా మీకు హెల్ప్ చేద్దామని ట్రై చేశాం. కానీ ఏం చేద్దాం. అన్ని సైట్లలో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఐకానిక్ టవర్స్, అసెంబ్లీ పనులు, హైకోర్టు పనులు, రోడ్లు, రిజర్వాయర్లు ఇలా ఏ పనీ ఆగలేదు. ఎమ్మెల్యే టవర్లు, ఐఏఎస్ టవర్లు, సీజీవో టవర్స్, ఎన్జీఒ టవర్స్ ఎక్కడా పనులు ఆగలేదు. హ్యాపీనెస్ట్, మినిస్టర్ బంగ్లాస్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. అర్థమైందా బ్రో? అమరావతి ఈజ్ అన్‌స్టాపబుల్. ఇకనైనా ఏడవడం మానేసి మీ పని మీరు చూసుకోండి. జై అమరావతి అని పేర్కొన్నారు.ఆయన పోస్టుతో పాటు జతపర్చిన వీడియోలో అమరావతిలో ప్రతిష్ఠాత్మక భవనాల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయి. ఏ వర్షం వీటిని ఆపలేకపోతోంది. మంత్రి పంచుకున్న వీడియో ప్రకారం ముమ్మరంగా సాగుతున్న పనులు ఇవే. ఐకానిక్ టవర్స్ పనులు, అసెంబ్లీ, హైకోర్టు భవనాలు, ప్రధాన రహదారులు, రోడ్లు, భారీ రిజర్వాయర్లు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టవర్లు, ఐఏఎస్ టవర్లు, సీజీవో, జీవో, ఎన్జీఒ, గ్రూప్ డి టవర్స్, హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు, మినిస్టర్ బంగ్లాస్ ఉన్నాయి అనే వ్యాఖ్యానం సాగింది.

## కృష్ణలో పడవ బోల్తా

>> మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.సింగపూర్ నుంచి ఈ ఘటనపై పలనాడు జిల్లా కలెక్టర్ సహా ఉన్నతాధికారులతో ఫోన్‌లో సమీక్షించారు.పడవ బోల్తా ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియాను సిఎం చంద్రబాబు ప్రకటించారు.

## వేర్వేరు చోట్ల పిడుగు పడి ఇద్దరు మృతి

**సంతకవిటి (విజయనగరం జిల్లా), జూన్ 14 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా సంతకవిటి మండలం మిర్తివలస గ్రామనికి చెందిన రైతు పాండ్రంకి రామానాయుడు (56) పిడుగు పడి మృతి చెందాడు. ఆదివారం తన పొలంలో వరి విత్తనాలు జల్లు తుండడంతో అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ప్రారంభమైంది. అదే సమయంలో పిడుగు పడటంతో రామానాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనతోపాటు పొలంలో ఉన్న మరో ఇద్దరు రైతులు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. అలాగే మధ్యాహ్నం సమయంలో సంతకవిటి మండలం మామిడిపల్లి పంచాయతీ లింగాపురం గ్రామానిక చెందిన కొనారి అప్పన్న (70), అతని మనవడు కొనారి యుగంధర్(18) ఇద్దరు వారి ప్రక్క గ్రామమైన జి.సిగడం మండలం, పెంట గ్రామ పొలాల్లో గొర్రెలు మేపుతుండగా అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగు పడడం వలన కొనారి యుగంధర్ అక్కడ అక్కడే పొలంలో చనిపోయాడు. కొనారి అప్పన్నకు మెరుగైన చికిత్స నిమిత్తం శ్రీకాకుళం తరలించారు.

## ప్రకాశం బ్యారేజికి వరద కళ

>> దిగువకు సుమారు 2,000 నుంచి 3,000 క్యూసెక్కుల మధ్య నీటిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. వాస్తవంగా విడుదలైన నీటి పరిమాణం సుమారు 2,900 క్యూసెక్కులుగా నమోదైంది. స్థానిక క్యాచ్‌మెంట్ ప్రాంతాల నుంచి ఇన్‌ఫ్లో పెరగడంతో మిగులు నీటిని వదిలినట్లు వివరించారు.ప్రకాశం బ్యారేజీ ఎగువ, దిగువ ప్రాంతాల్లో కృష్ణా నది ఒడ్డున ఉన్న ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. సంబంధిత శాఖల అధికారులకు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి విడుదల తక్కువ పరిమాణంలోనే ఉన్నప్పటికీ, ప్రవాహం పెరిగే పరిస్థితులు ఉంటే ముందస్తు జాగ్రత్తలు అవసరమని అధికారులు పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి విడుదల దృశ్యాలను చూసేందుకు వచ్చిన సందర్శకులు బ్యారేజీ పరిసరాల్లో నిలిచారు.

# 'భారత్ ఇన్నోవేట్స్'

చడానికి ప్రపంచానికి భారత్ ఇన్నోవేట్స్ ఒక ఆహ్వానం" అని ప్రధాని అన్నారు. భారతదేశ యువ ఆవిష్కర్తలు యావత్ మానవాళికి ప్రయోజనం చేకూర్చే పరిష్కారాలను కనుగొంటున్నారని ప్రధానమంత్రి అన్నారు. మోడీ తన ప్రసంగంలో, హైటెక్నాలజీ, రక్షణ, ఆవిష్కరణలతో సహా పలు కీలక రంగాలలో తన ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల కార్యక్రమాలను ప్రముఖంగా ప్రస్తావించారు. "భారతదేశ 'సంస్కరణల ఎక్స్‌ప్రెస్' ఆగదు, అది ఆగకుండా ముందుకు సాగుతూనే ఉంటుంది," అని ఆయన పునరుద్ఘాటించారు. దశాబ్దం క్రితం ప్రపంచం భారతదేశాన్ని సాంకేతికతను స్వీకరించే దేశంగా చూసిందని, కానీ ఇప్పుడు దేశం సాంకేతికతను అందించే దేశంగా



ఆదివారం నైస్‌లో ప్రవాసభారతీయులతో ప్రధాని మోడీ

ఎదుగుతోందని మోడీ అన్నారు. "భారతదేశం సుస్థిర భవిష్యత్తు కోసం ఆవిష్కరణలు చేస్తోంది. భారతదేశం ప్రపంచం కోసం ఆవిష్కరణలు చేస్తోంది," అని ఆయన అన్నారు, ఆవిష్కరణ దేశ డిఎన్ఎలోనేఉందన్నారు. "భారతదేశం పరిష్కారాలను వినియోగించుకునే దేశంగా కాకుండా, ప్రపంచంలో పరిష్కారాలను అందించే దేశంగా ఎదిగింది," అని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి భారత్-ఫ్రాన్స్ సంబంధాల గురించి కూడా ప్రస్తావించారు. "భారత్, ఫ్రాన్స్‌లకు ఒక ప్రత్యేక భాగస్వామ్యం ఉంది. దానిలో అనుబంధం, దృఢ విశ్వాసం, ఆవిష్కరణ, స్ఫూర్తి, ఉమ్మడి దార్శనికత ఉన్నాయి" అని ఆయన అన్నారు.
ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ మాట్లాడుతూ, 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని ఫ్రాన్స్ గౌరవిస్తుందని, పారిస్ వివిధ రంగాలలో దానిలో భాగస్వామిగా ఉందని అన్నారు. భారతదేశాన్ని 'ఆవిష్కరణల దేశం'గా అభివర్ణిస్తూ, ఎఐ, వాతావరణ మార్పు వంటి కీలక రంగాలలో న్యూఢిల్లీ, పారిస్‌ల మధ్య 'నిజమైన భాగస్వామ్యం' ఉందని ఆయన అన్నారు. స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల రంగంతో సహా, పౌర అణుశక్తి రంగంలో ద్వైపాక్షి క సహకారాన్ని విస్తరించుకోవడానికి ఆస్కారం ఉందని ఆయన తెలిపారు. 'భారత్ ఇన్నోవేట్స్ 2026' అనేది దేశంలోని డీప్‌టెక్ స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థల అభివృద్ధిని ప్రపంచ వేదికపై వేగవంతం చేయడానికి భారత ప్రభుత్వం చేపట్టిన ఒక కీలక కార్యక్రమం. ఈ కార్యక్రమంలో 120కి పైగా ప్రముఖ భారతీయ డీప్‌టెక్ స్టార్టప్‌లు, ఐఐటీల వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలు, 13 కీలక సరిహద్దు రంగాలకు చెందిన 500 మందికి పైగా వెంచర్ క్యాపిటలిస్టులు, గ్లోబల్ సిఇఒలు ఒకచోట చేరారు. భారత్ ఇన్నోవేట్స్ 2026లో సుమారు 120 మంది భారతీయ ఆవిష్కర్తలు, దాదాపు 15 ఉన్నత విద్యాసంస్థలు (హెచ్ఇఐలు), ప్రముఖ కార్పొరేట్లు, వెంచర్ క్యాపిటల్ సంస్థలతో పాటు గ్లోబల్ సిఇఒలు, పారిశ్రామిక నాయకులతో సహా 500 మందికి పైగా పెట్టుబడిదారులు పాల్గొంటున్నారు.

**ప్రపంచ పెట్టుబడిదారులతో ప్రధాని మోడీ:**
నైస్‌లో జరగనున్న భారత్ ఇన్నోవేట్స్ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ముందు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం భారత్, ఫ్రాన్స్, పలు ఇతర దేశాలకు చెందిన ఎంపిక చేసిన పెట్టుబడిదారులు, వెంచర్ క్యాపిటల్ నాయకులతో సమావేశమయ్యారు. భారత్, ఫ్రాన్స్ తమ ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం కింద వర్ధమాన సాంకేతికతలు, ఆవిష్కరణలు, వ్యవస్థాపకతలో సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవాలని చూస్తున్న తరుణంలో పెట్టుబడిదారులతో ఈ సమావేశం జరిగింది.

**ప్రధాని మోడీకి ఆత్మీయ స్వాగతం**
ఫ్రాన్స్ నైస్‌నగరంలో ప్రధాని మోడీకి ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం నైస్‌లోని ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. వారితో ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన విషయాలను ప్రధాని మోడీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. "నైస్‌లోని భారతీయ సమాజం నుండి చిరస్మరణీయమైన స్వాగతంలభించింది. వారు తమ దేశానికి కొన్ని వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ, భారతదేశంతో మన ప్రవాస భారతీయుల బంధం మునుపెన్నడూ లేనంత బలంగా ఉంది" అని ప్రధానమంత్రి మోడీ 'ఎక్స్'లో రాసుకొచ్చారు.

**మేక్రాన్‌తో కలిసి చారిత్రక 'విల్లా కెర్లియోస్' సందర్శన**
ప్రధాని నరేంద్ర మోడీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఆదివారం ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో ఉన్న చారిత్రక 'విల్లా కెర్లియోస్'ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు తేలికపాటి సంభాషణలో మునిగిపోయారు. విల్లాను కలియతిరుగుతూ ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. విల్లా కెరిలోస్ అనేది 20వ శతాబ్దం ప్రారంభంలో నిర్మించిన ఒక అసాధారణమైన హౌస్ మ్యూజియం. క్రీస్తుపూర్వం 2వ శతాబ్దానికి చెందిన ఒక ప్రాచీన గ్రీకు ఉన్నత కుటుంబ నివాసాన్ని నమూనాగా తీసుకుని, ఎంతో నిశితంగా ఆధునిక కాలంలో దీన్ని పునఃసృష్టించారు. ఫ్రాన్స్‌లోని ఫ్రెంచ్ రివేరా తీరంలో, నైస్, మొనాకో నగరాల మధ్య ఉన్న బ్యూలీసర్‌మెర్ అనే ప్రాంతంలో ఈ విల్లా ఉంది. మధ్యధరా సముద్రానికి అభిముఖంగా ఒక రాతి ద్వీపకల్పంపై కొలువై ఉన్న ఈ భవనం, ప్రస్తుతం చారిత్రక కట్టడంగా వర్గీకరించబడింది. దీని యాజమాన్య హక్కులను 'ఇన్‌స్టిట్యూట్ డి ఫ్రాన్స్' కలిగి ఉంది.

## మేనేజ్‌మెంట్ కోటా విధానం

>> 28.13శాతం పెరిగిందని చెప్పారు. తిరుపతి బోధనాసుపత్రిలో ఓపి 39శాతం, విశాఖపట్నం కెజిహెచ్‌లో 38శాతం, కర్నూలు బోధనాసుపత్రిలో 53శాతం చొప్పున శస్త్ర చికిత్సలు పెరిగాయని తెలిపారు. కూటమి పాలనలో ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద లబ్దిదారుల సంఖ్య 2 లక్షలకు పెరిగితే పెరగ్గా పథకం నిర్వీర్యమైందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎలా అంటారని ప్రశ్నించారు.
ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య సేవల ప్రమాణాలను, ఆసుపత్రుల నిర్వహణను మెరుగు పరిచేందుకు కూటమి ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వల్ల ప్రజల్లో ప్రభుత్వాసపత్రులపట్ల ఆదరణ గణనీయంగా పెరిగిందన్నారు. వ్యాధులు వచ్చినప్పుడు చికిత్స చేసేటటువంటి సంప్రదాయానికి భిన్నంగా వ్యాధులను ముందుగానే పసిగట్టి నిరోధించేందుకు తాము కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒకరి ఆరోగ్య వివరాలను డిజిటల్‌గా క్రోడీకరించి వ్యక్తి స్థాయిలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ లక్ష్యంతోనే రూపొందించిన సంజీవని పథకాన్ని ఆగస్టులో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నట్లు వెల్లడించారు.

## ప్రత్యేక ప్రణాళిక

>> ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమన్వయంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడం, అనకాపల్లిలో నూతన స్టీల్ ప్లాంట్ నిర్మాణం, భోగాపురం ఎయిర్‌పోర్ట్ సాధన, వైజాగ్‌లో గూగుల్ వంటి సంస్థలను కేంద్రం సహకారంతో తీసుకురావడం జరిగిందన్నారు. విజయనగరం జిల్లాలో రిలయన్స్ డేటా సెంటర్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, జీడి గింజల ఇండస్ట్రీ ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం ఈ ప్రాంతంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉన్న మక్కువ తెలియజేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో గజపతినగరంలో పదివేల ఉద్యోగాల కోసం ప్రణాళిక సిద్ధం చేయటం జరుగుతుందని మంత్రి తెలిపారు.

**వైసీపీ ప్రభుత్వంలో ఆస్తులు దోచుకుంటారన్న భయంతో జనం: కిమిడి నాగార్జున**
పార్టీ జిల్లా అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజల ఇళ్లు, ఆస్తులు దోసుకుంటారని భయంతో ఉండేవారని, భావితరాల భవిష్యత్తు కోసం కూటమీ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని మాట్లాడుతూ దేశ ప్రజల సహకారంతో మోడీ సర్కార్ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని రికార్డు సాధిస్తే, ఆంధ్ర రాష్ట్ర ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకోవటం గర్వంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తూ అనేక పథకాలను అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ముద్రాపు సురేష్ మాట్లాడుతూ విధ్వంస పాలనకు చరమగీతం పాడి మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజేష్ వర్మ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రజా సేవకుడుగా పనిచేస్తుంటే, నియోజకవర్గంలో కొండపల్లి శ్రీనివాస్ సేవకుడిగా పని చేస్తున్నారని, అయోధ్య నిర్మాణంతో పాటు ఆపరేషన్ సింధూర వంటి కార్యక్రమాలను రూపొందించిన రూపకర్త ప్రధానమంత్రి మోడీ అని అన్నారు. సమావేశానికి ముందు మంత్రి కొండపల్లి రైతులతో, మత్స్యకారులతో సమావేశమై, సమస్యలను తెలుసుకున్నారు.

## భారీ వర్షాలు

>> అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందనివిపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. శ్రీకాకుళం, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, గుంటూరు, బాపట్ల, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఈదురుగాలులు, ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల క్రింద,భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని సూచించారు. వర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలుతో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రకాశం బ్యారేజి వద్ద నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నదిలో పశువులను వదిలేయకుండా సురక్షి త ప్రాంతాలకు తరలించాలన్నారు. సాయంత్రం 5 గంటలనాటికి విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 38మిమీ, గుర్లలో 35.7, శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో 33, శ్రీకాకుళం జిల్లా లావేరులో 32, మన్యం జిల్లా సీతంపేటలో 32, శ్రీకాకుళం జిల్లా జి. సిగడాంలో 30.5 మిమీ వర్షపాతం రికార్డైందన్నారు.వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటిని గమనిస్తూ వీలైనంత దూరంగా ఉండాలన్నారు. ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సురక్షి త ప్రాంతాలకు

### వారం - వర్జ్యం

15-06-2026, సోమవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, మృగశిర కార్తె
అమావాస్య ఉ.8.24, పాడ్యమి తె.4.32
మృగశిర రా.7.10
వర్జ్యం : రా.2.33 - రా.3.57
దు.ము.12.34-ము.1.26,
2) మ.3.11-సా.4.03
రాహుకాలం - ఉ.7.30-9.00

### వార్తాఫలం

**మేషం :** తండ్రి ద్వారా ఆస్తి ధనలాభాలు పొందుతారు. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పుతుంది. వస్త్రలాభం.

**వృషభం:**అనేకాంశాలు అనుకూలంగా ఉన్నా నిష్కారణమైన చికాకులు కొంత అశాంతికి గురి చేస్తాయి.నూతన విద్యావకాశాలు కలవు.

**మిథునం:** అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. కాంట్రాక్టులు లాభిస్తాయి. దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు.

**కర్కాటకం:**కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది.

**సింహం:** బ్యాంకు లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి. శ్రమకు తగిన ప్రతిఫలం ప్రతిపనిలోనూ కనబడుతుంది.

**కన్య :**చిన్ని చిన్ని నిర్మాణ పనులకు ధనం ఖర్చు చేయవలసి వస్తుంది. వృత్తిలో చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఉండవు.

**తుల :** సెంటిమెంటు వస్తు భద్రత పట్ల జాగ్రత్తలు పాటించండి. కీలక వ్యవహారాలలో గోప్యతను వహించి లాభపడతారు.

**వృశ్చికం:**మీ వెంటే ఉంటూ మీ వైరి వర్గానికి సహాయ సహకారాలు అందించే వారిని గుర్తిస్తారు. శుభవార్తలు అందుకుంటారు.

**ధనుస్సు:**దగ్గరి బంధువులతో కొలిక చర్చించి ఒక శుభకార్యాన్ని ఖరారు చేస్తారు. విందులో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు.

**మకరం:**మీకు ఇష్టమైన తోటలు కొనుగోలు చేస్తారు. ప్రభుత్వ ఉద్యోగులకు స్థాన చలనం. సంఘంలో ప్రత్యేక గౌరవం.

**కుంభం:** కొత్త పెట్టుబడులకు తగిన లాభం పొందుతారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.వస్త్రలాభం.

**మీనం :** పరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఖనక్తి చూపుతారు. విదేశీ పర్యటన అవకాశాలు ఉన్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఆదివారం న్యూఢిల్లీలో యమునానది శుభ్రతా కార్యక్రమంలో పాల్గొన్న సిఎం రేఖా గుప్తా

## చీలిన తృణమూల్

>> ప్రత్యేకంగా కూర్చుంటామని ఆమె తెలిపారు.ఈ పరిణామంతో లోక్‌సభలో 28 మంది సభ్యులు ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌కు గట్టి దెబ్బ తగిలింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ప్రతిపక్ష బలంకూడా గణనీయంగా తగ్గనున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. చట్టపరమైన ఇబ్బందులు తప్పించేందుకే నిర్ణయంప్రత్యేక వర్గంగా ఏర్పడితే ఎదురయ్యే చట్టపరమైన సమస్యలను నివారించేందుకే ఎన్‌సిపిలో విలీనమయ్యే నిర్ణయం తీసుకున్నట్లు వర్గాల సమాచారం. తృణమూల్ సీనియర్ నేత సుదీప్ బంద్యోపాధ్యాయ్ మాట్లాడుతూ, 'మేము నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీలో విలీనమవుతున్నాం. ఇది ఒక ప్రాంతీయ పార్టీ అని చెప్పారు. పార్టీలో మూడింట రెండొంతుల మెజారిటీతో బయటకు వచ్చిన వెంటనే అదే పార్టీ పేరుపై హక్కు కోరలేం. జూలైలో తృణమూల్ పేరును మాకు కేటాయించాలని కోరతామన్నారు. ఆ విషయంలో తుదినిర్ణయం కోర్టే తీసుకుంటుందని' వివరించారు.

**తిరుగుబాటు ఎంపీలపై తృణమూల్ ఆగ్రహం**
తిరుగుబాటు వర్గంపై తృణమూల్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ సీనియర్ నేత మదన్ మిత్రా మాట్లాడుతూ, మమతా బెనర్జీ నాయకత్వాన్ని బలోపేతం చేస్తామని చెప్పి తృణమూల్ గుర్తుపై ఎన్నికల్లో గెలిచారు. ఇప్పుడు ఆ హామీని విస్మరించి పార్టీని వీడటం మోసం చేసినట్టేనని విమర్శించారు.ఈ అంశాన్ని కోర్టుకు తీసుకెళ్తారా అనే ప్రశ్నకు ఆ నిర్ణయం మమతా బెనర్జీ తీసుకుంటారు. మూడింట రెండొంతుల మద్దతు ఉందని చెప్పడం మాత్రమే సరిపోదు. ప్రత్యేక పార్టీ ఏర్పాటుకు అనేక ప్రక్రియలు ఉన్నాయి. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని అన్నారు. ముందుగా స్పీకర్‌ను ఆశ్రయించిన తృణమూల్ఇదిలా ఉండగా, తిరుగుబాటు వర్గాన్ని గుర్తించవద్దని కోరుతూ తృణమూల్ ఎంపీలు సాగరికా ఘోష్, కీర్తి ఆజాద్‌లు స్పీకర్ ఓం బిర్లాను కలిశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటరీ పార్టీ నేత అభిషేక్ బెనర్జీ తరఫున లేఖను సమర్పించారు.ఆ లేఖలో లోక్‌సభలోని శాసనసభా పార్టీ ఉనికి రాజకీయ పార్టీ నుంచే ఉద్భవిస్తుంది. పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు తమ ఇష్టానుసారం విడిపోయి స్వతంత్ర వర్గంగా గుర్తింపు కోరలేరని పేర్కొన్నారు. స్పీకర్ రాజకీయ పార్టీని మాత్రమే గుర్తిస్తారని, ఒకే పార్టీపై రెండు వర్గాలు హక్కు కోరితే అసలు పార్టీ ఏదో నిర్ణయించే బాధ్యత స్పీకర్‌దేనని తృణమూల్ తన వాదనలో పేర్కొంది.ఈ పరిణామాలు పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లోనే కాకుండా జాతీయ రాజకీయాల్లో కూడా కీలక మార్పులకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## చిన్నారి జ్ఞానేశ్వరి కేసుపై డి సిఎం పవన్ మళ్లీ ఆరా

**విజయవాడ.జూన్ 14, ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ జిల్లా తుని మండలం సీహెచ్ అగ్రహారంలో అదృశ్యమైన రెండేళ్ల చిన్నారి జ్ఞానేశ్వరి కేసు చిక్కుముడిగా మారింది. చిన్నారి ఆచూకీ కోసం పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టినా ఇప్పటికీ ఎలాంటి ఆధారం లభించలేదు. ఈ కేసులో కీలకంగా భావించిన పెంపుడు శునకం మృతి చెందడంతో దర్యాప్తు మరింత క్లిష్టంగా మారింది. కిడ్నాప్ కోణంలో పోలీసుల దర్యాప్తు సాగుతోంది. చిన్నారి ఆచూకీ కోసం మరిన్ని బృందాలను రంగంలోకి దించాలని మరో పర్యాయం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం గాలింపు చర్యల్లో పాల్గొంటున్న పోలీసు, ఎస్‌డిఆర్ఎఫ్‌తో పాటు ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల సేవలూ వినియోగించుకోవాలని సూచించారు. దట్టమైన అడవుల్లోకి వెళ్లగలిగే నిపుణుల సహాయం తీసుకుని, పరిసర ప్రాంతాల్లో జల్లెడ పట్టాలన్నారు.ఈ ఘటనపై హోంమంత్రి అనిత ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. రోజూ ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి కేసు వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. మంత్రి ఆదేశాలతో ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, అటవీ శాఖ సిబ్బంది రంగంలోకి దిగారు. అధికారులు అంతా సమన్వయంతో పని చేస్తున్నారని మంత్రి తెలిపారు. అధికారులకు ఆమె పలు కీలక సూచనలు చేస్తూ చిన్నారి కోసం గాలింపు చర్యలను మరింత వేగవంతం చేయించారు.

## క్రికెట్ అయినా, ప్రెస్ కాన్ఫరెన్స్ అయినా.. అమ్మే ఫస్ట్
## నితీష్ కుమార్ రెడ్డిపై లోకేష్ ప్రశంసలు

**విజయవాడ,జూన్ 14,ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మ ప్రేమ గురించి నారా లోకేష్ చేసిన ట్వీట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. తెలుగు క్రికెటర్ నితీష్ కుమార్ రెడ్డికి సంబంధించిన వీడియోకు నారా లోకేష్ ఇచ్చిన రిప్లై ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి, టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ , నారా భువనేశ్వరి మధ్య బాండింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పే పని లేదు. అమ్మంటే తనకు ఎంత ప్రేమ ఉందో పలు సందర్భాల్లో నారా లోకేష్ ప్రజలతో పంచుకున్నారు. అలాగే భువనేశ్వరి సైతం నారా లోకేష్ క్రమశిక్షణ, పనితీరును ప్రశంసించిన ఘటనలు కూడా అనేకం. ఈ క్రమంలో అమ్మ గురించి లోకేశ్ చేసిన వ్యాఖ్యలు అందరిని ఆకట్టుకుంటున్నాయి.టీమిండియా, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య శనివారం ధర్మశాల వేదికగా తొలి వన్డే జరిగిన సంగతి తెలిసిందే. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించి సిరీస్‌లో శుభారంభం చేసింది. ఇక మ్యాచ్ ముగిసిన అనంతరం ఆటగాళ్లు విలేకర్ల సమావేశంలో పాల్గొనటం సర్వసాధారణం. ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ కోసం భారత జట్టు నుంచి ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి వచ్చారు.
రిపోర్టర్లు ఆయనను ప్రశ్నలు అడుగుతున్న సమయంలో ఊహించని ఘటన జరిగింది. కొడుకు విలేకర్ల సమావేశంలో ఉన్న సంగతి తెలియని నితీష్ కుమార్ రెడ్డి తల్లి.. ఆయనకు ఫోన్ చేసింది. అమ్మ నుంచి ఫోన్ వస్తున్న విషయాన్ని గమనించిన నితీష్ కుమార్ రెడ్డి.. కాసేపు విలేకర్ల సమావేశం ఆపేశారు. ఫోన్ లిఫ్ట్ చేసి.. ఐదు నిమిషాల్లో మళ్లీ చేస్తానమ్మా అని తెలుగులో బదులిచ్చారు. ఆ తర్వాత విలేకర్లకు క్షమాపణలు చెప్పిన ఆయన.. ప్రెస్ మీట్ కొనసాగించారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.
ఈ వీడియోకు రిప్లై ఇచ్చిన నారా లోకేష్.. క్రికెట్ అయినా, ప్రెస్ కాన్ఫరెన్స్ అయినా అమ్మే ఫస్ట్ .. వెల్ ప్లే నితీష్ అంటూ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతుండగా.. నెటిజన్లు ఫన్నీ కామెంట్లు పెడుతున్నారు. ఢిల్లీకి రాజైనా, తల్లికి కొడుకే అంటూ కామెంట్లు పెడుతున్నారు.

## భారీగా సింగపూర్ పెట్టుబడులు!

>> లోనూ పాల్గొంటారు. పర్యటనలో చివరిగా సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ 2026 బిజినెస్ రోడ్ షోలో పాల్గొంటారు. ముఖ్యమంత్రి వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఇడిబి సిఇఒ షన్మోహన్, సిఆర్డీఏ అధికారుల బృందం పర్యటనలో ఉన్నారు.

**ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హాబ్‌గా ఏపి**
రాష్ట్రాన్ని ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశలో కార్యచరణ రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.. ఇందుకు రాష్ట్రంలో బీచ్ సాండ్ వంటి మినరల్స్‌ను సమర్థంగా వినియోగించుకోనే చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ ( ఏపీటిఎస్ఎంఎస్) రూపకల్పన, పెట్టుబడులు, . ఈ మిషన్ ద్వారా భారీగా పెట్టుబడులు ఆకట్టుకోవడంతో పాటు వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని సిఎం అన్నారు.గనుల శాఖకు సంబందించి "ఎక్స్"లో చేసిన పోస్టులో పలు అంశాలు సమగ్రంగా వివరించారు. ఇది రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఊతంగా నిలుస్తుందన్నారు. ఈ మిషన్ ద్వారా వచ్చే పదేళ్లలో రూ.50,000 కోట్ల పెట్టుబడులు, 40,000 ఉద్యోగాల సాధనే లక్ష్యం కావాలన్నారు.రాష్ట్రంలోని తీరప్రాంతంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్ దేశంలోనే అత్యంత విలువైనవని, వీటిలో ప్రధానంగా ఇల్మెనైట్, రుటైల్, జిర్కాన్, మోనాజైట్, గార్నెట్, సిల్లిమనైట్ వంటి ఖనిజాలు ఉన్నాయని అధికారుల సమాచార నివేదికలు స్పష్టం చేస్తున్నాయని ముఖ్యమంత్రికి తెలిపారు.
బీచ్ సాండ్ మినరల్స్ ఉత్పత్తులు పెయింట్స్, కాస్మెటిక్స్, ఔషధ పరిశ్రమ, ఏరోస్పేస్, రక్షణ రంగం, శస్త్రచికిత్స, సెరామిక్స్, ఎలక్ట్రానిక్స్, అణు ఇంధనం, అణు రియాక్టర్ భాగాల వంటి కీలక పరిశ్రమలకు అవసరం అవుతాయని వివరించారు. రాష్ట్రంలో లభిస్తున్న మినరల్స్‌ను సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు మూడు ముఖ్యమైన ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేయాలని అధికారులకు నిర్దేశించామని ముఖ్యమంత్రి వివరించారు. అందులో ఒకటి శ్రీకాకుళంలో టైటానియం పార్క్, సంవత్సరానికి 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం. రెండవది అనకాపల్లిలో రేర్ ఎర్త్ కారిడార్, సంవత్సరానికి 25,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యం. మూడవది మచిలీపట్నంలో సమగ్ర టైటానియం, రేర్ ఎర్త్ కారిడార్ అని సిఎం తెలిపారు. రేర్ మినరల్స్ విషయంలో కేంద్రం, మిగిలిన రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలు, వాల్యూ ఎడిషన్ పైనా అధికారులను మరింత అధ్యయనం చేయాలని ఆదేశించినట్లుసీఎం స్పష్టం చేశారు. వనరుల సద్వినియోగం చేసుకోవాలంటే వాటిపై అవగాహన పెంచుకోవాలని, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలన్నారు.

15-6Pg3exHMNWJQETK.qxd:15-6Pg3exHMNWJQETK.qxd 1/1/02 7:18 AM Page 1



# తిరుమల సమాచారం



## ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.కోటి విరాళం

**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న అనేక పథకాలు, ట్రస్ట్‌లలో ప్రాణదానం కూడా ఒకటి. ఆదివారం ఉదయం కోల్‌కతాకు క్రిప్టాన్ ఫ్యామిలీ ట్రస్టుకు చెందిన పదమ్ కుమార్ అగర్వాల శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.1,00,00,536 కోట్ల విరాళంగా అందించారు. దాత తరఫున టిటిడి బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథంకు విరాళం డిడిని అందజేశారు.

## పద్మావతీ ఆలయానికి రెండు గొడుగులు



**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతి అమ్మవారికి తమిళనాడు రాష్ట్రం సేలంకు చెందిన విష్ణు వారి ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం రెండు గొడుగులను విరాళంగా అందజేశారు. ఆ గొడుగులను ఆలయ సూపరింటెండెంట్ సురేష్‌కు అందజేశారు. అంతకుముందు ఫౌండేషన్ ప్రతినిధులు పద్మావతీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఇన్‌స్పెక్టర్లు చలపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## 18న ఆన్‌లైన్‌లో సెప్టెంబర్ ఆర్జితసేవ టిక్కెట్లు

● 18న ఎలక్ట్రానిక్ డిప్, 21న ఆర్జితసేవా టిక్కెట్లు



**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న సెప్టెంబర్ నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఈ నెల ఆర్జిత సేవా టిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 18 గురువారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 20 వరకు బుక్ చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 21వ తేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. సెప్టెంబర్‌లో వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో ఆర్జిత సేవలు ఆ తొమ్మిది రోజులు టిక్కెట్లు జారీ నిలుపుదల చేశారు. ఇక ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్ చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23 ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప) 750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వ తేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వ తేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు.

## 25 నుండి పద్మావతి వార్షిక తెప్పోత్సవాలు



**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరులో వెలసిన పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక తెప్పోత్సవాలు ఈనెల 25 నుండి 29వ తేదీ వరకు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వ హించనున్నారు. ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు పద్మసరోవరంలో సుందరంగా అలంకరించిన తెప్పలపై విహరిస్తూ అలమేలుమంగమ్మ భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. ఈ తెప్పోత్సవాల్లో 25వ తేదీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామి, 26న సుందరరాజస్వామివారి తెప్పోత్సవం, 27 నుండి 29 వరకు పద్మావతి అమ్మవారి తెప్పోత్సవం నిర్వహిస్తారు. జూన్ 28వ తేదీ రాత్రి 8.30 గంటలకు గజవాహన సేవ, జూన్ 29వ తేదీ రాత్రి 8.30 గంటలకు గరుడవాహన సేవ వైభవంగా జరుగనున్నాయి. తెప్పోత్సవం అనంతరం ప్రతిరోజూ ఆలయ మాడవీధుల్లో అమ్మవారి ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించనున్నారు.

**ఆర్జిత సేవలు రద్దు:** తెప్పోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు పద్మావతి అమ్మవారి ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, జూన్ 26న జరిగే లక్షీ మపూజలను రద్దు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత కచేరీలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజనలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని పంచనున్నారు. అలమేలుమంగ తల్లి దివ్య కటాక్షం పొందేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని టిటిడి కోరింది.

## తిరుపతిలో మంచినీళ్లగుంట శుభ్రత



**తిరుపతి, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం మంచినీళ్ల గుంట (నరసింహ తీర్థం) శుభ్రత కార్యక్రమాన్ని కొనసాగించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష రామకృష్ణ ఆధ్వర్యంలో వడ్డిపర్తి పద్మాకర్ శిష్య బృందం "గుడిబడి" వాలంటీర్ల సహకారంతో గత వారం ప్రారంభమైన ఈ కార్యక్రమంలో చెరువు ఒడ్డున పేరుకుపోయిన రాళ్లు, చెట్ల కొమ్మలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా అనూష రామకృష్ణ మాట్లాడుతూ, తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయా నికి తీసుకెళ్లే నీరు ఈ మంచినీళ్ల గుంట నుంచే సేకరిస్తున్నందున, ఈ పవిత్ర జలాశయాన్ని కాలువ మురుగునీరు కలుషితం కాకుండా కాపాడేం దుకు మున్సిపల్ కార్పొరేషన్ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణతో పాటు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ఈ జలాశయాన్ని సంరక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు.

# రాజకీయాల్లోకి రండి

# అమ్మాయిలకు బిజెపి ఆహ్వానం

● యువత రాజకీయాల్లోకి రావాలి ● వికసిత భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి ● బిజెవైఎం రాష్ట్ర పదాధికారుల సమావేశంలో బిజెపి చీఫ్ మాధవ్



**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిది:** అమ్మాయిలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివియన్ మాధవ్ అభిప్రాయపడ్డారు. 25యేళ్ల లోపు ఉన్న అమ్మాయిలు తప్పకుండా రాజకీయల్లోకి వచ్చి రాణించాలని, యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేసేలా బిజెపి తన వంతు కృషి చేస్తుందని చెప్పారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన బిజెవైఎం పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివియన్ మాధవ్ ముఖ్య అతిథిగా హాజరై యువతకు మార్గనిర్దేశం చేశారు. "యువత ప్రతీ ఏడాది క్యాలెండర్‌ను పెట్టుకుని వాటిని అమలు చేసే విధానాన్ని అలవరచుకోవాలి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం గళమెత్తాలి. అదే సమయంలో విపక్షాలు చేసే కుట్రపూరిత దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి. కేంద్రం వంద శాతం నిధులు ఇచ్చిన ఏకైక ప్రాజెక్టు పోలవరం, త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యమైన తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులు నేడు ఎపికి వచ్చాయి. అనేక ప్రాజెక్టులు పెట్టేందుకు ఎపికి చాలా మంది పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. విశాఖలో డేటా సెంటర్‌తో పాటు అనేక భారీ పరిశ్రమలు నెలకొల్పుతున్నారు. మోడీ ఆలోచనలు ఆకాంక్షలు, అభివృద్ధి అంశాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి. ప్రపంచంలో భారతదేశం ప్రత్యేకంగా తన స్థానాన్ని నిలబెట్టుకున్న తీరు, మోడీ అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలి. కీటకాలతో పార్టీ పెట్టుకున్నవారి వెనుక ఎవరున్నారనేది బహిర్గతం అయింది. దేశాన్ని అభివృద్ధి బాటలో నడిచేలా యువత నుంచి లక్ష్యంతో పనిచేయాలి" మాధవ్ బిజెవైఎం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంతంలో వెయ్యి కిలోమీటర్ల మేర పది లక్షల తాటి చెట్ల నాటే లక్ష ్యంతో యువమోర్చా చేపట్టిన కార్యక్రమంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకుని కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఏ రంగంలోకి వెళ్లాలన్నా భయాన్ని విడనాడి, కష్టపడే తత్వాన్ని అలవరచుకోవాలని అన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా సమగ్ర ఆలోచనతో ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ యువ మోర్చా బలోపేతానికి చేరికలను ప్రోత్సహిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎపికి చేసిన సేవలు యువతకు వివరిస్తామన్నారు. రాష్ట్ర యువమోర్చాకు ఇంఛార్జి గా ఉన్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్‌రాజు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం యువమోర్చా చేస్తున్న కృషిని అభినందించారు. బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య, బిజెవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మిట్టా వంశీకృష్ణ, బిజెవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందా... గోవింద.. వెంకన్న దర్శనానికి 40గంటలు

● అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి వెనుదిరుగుతున్న సామాన్యభక్తులు





**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభమైనా, వారాంతం సెలవులు వరుసగా రెండరోజులు సెలవులు రావడంతో కలియుగ వైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా మారింది. ఆదివారం వేకువజామునకే తిరుమలలో వైకుంఠమ్ 1, 2, క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లన్నీ భక్తులతో నిండిపోయి గోగర్భమ్ డ్యామ్ వరకు ఐదు కిలోమీటర్లు ఆలయం వెలుపలకు చేరాయి. దీంతో సాధారణ సర్వదర్శనానికి 40గంటలు సమయంపైగానే భక్తులు దర్శనానికి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారీగా పెరిగిన భక్తులతో కొండంతా గందరగోళంగా మారింది. చిన్నపిల్లలు, వృద్దులు, మహిళలు క్యూలైన్లలో నిలబడే ఓపికలేక ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుని వెనుదిరుగుతున్నారు. లడ్డూ వితరణశాలలో భక్తులు బారులుతీరి నిలబడినా ఒక్కో భక్తునికి 4లడ్డూలు విక్రయిస్తున్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు 24గంటలు దర్శనానికి పడుతుండగా వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులు కంపార్టుమెంట్లకు చేరుకునేందుకు మరో 16గంటలు సమయంపైగానే పట్టే సూచనలు ఉన్నాయి. భక్తులు క్యూలైన్లలో గోవిందా... గోవింద నామస్మరణ చేస్తున్నారు. ముందుగానే రద్దీని ఊహించిన టిటిడి అధికారులు భక్తులకు నిరంతరాయంగా శ్రీవారి సేవకులతో పాలు, అన్నప్రసాదాలు, తాగునీరు, కాఫీ పంపిణీ చేస్తున్నారు.

భక్తులు కూడా సంయమనం పాటించాలని, తమ దర్శన సమయం వచ్చేవరకు ఓపికతో క్యూలైన్లలో సకల సౌకర్యాలు అందుకోవాలని టిటిడి అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, వివిఎస్ఒ ఆల్లం సురేంద్ర పర్యవేక్షిస్తున్నారు. పూర్తిగా విజిలెన్స్ సిబ్బంది, తిరుమల పోలీసులు సేవాభావంతో భక్తులకు సేవలందిస్తున్నారు.

ఆదివారం సాయంత్రానికి 51వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. వెంగమాంబ అన్నదాన భవనంలో లక్షమంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. తిరుమల నుండి తిరుగు ప్రయాణమయ్యే భక్తులు బస్సుల కోసం బస్టాండ్లలో తోపులాట తప్పడంలేదు. బస్సుల కోసం పరుగులు తీస్తున్నారు. ట్యాక్సీలు రూ.150లు వసూలు చేస్తూ భక్తులను నిలువుదోపిడీ చేస్తున్నారు.

## ఏడుకొండలవాడా.. ఎక్కడున్నావయ్యా!

● పెరిగిన రద్దీతో నిరంతరం క్యూలైన్ల పర్యవేక్షణ



**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవి సెలవులు ముగుస్తుండటం, రెండో శనివారం, ఆదివారం సెలవులు కావడంతో తిరుమలకు భక్తులు గత మూడు రోజుల నుండి పోటెత్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా టిటిడి సేవలు అందిస్తోంది. వైకుంఠ క్యూ కాంప్లెక్స్ 1, 2, నారాయణగిరి షెడ్లు బయట క్యూలైన్లలో భక్తులకు అందుతున్న సౌకర్యాలను వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో అనునిత్యం పర్యవేక్షి స్తూ భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశాల మేరకు శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అన్న ప్రసాదం విభాగం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, ఆరోగ్య విభాగం డిప్యూటీ ఇఒ సోమన్నారాయణ, రిసెప్షన్ డిప్యూటీ ఇఒ భాస్కర్, శ్రీవారి సేవా విభాగం పర్యవేక్షకుడు సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి అందరూ సమన్వయంగా వివిధ కళ్యాణ కట్టలను ఆ విభాగాధిపతి రమాకాంత్, అశ్విని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి, భద్రతా విభాగం విస్ఒ సురేంద్ర తమ బృందాలతో క్యూలైన్లలో భక్తులకు తమ తమ విభాగాల అందిస్తున్న సౌకర్యాలను నిరంతరాయంగా పర్యవేక్షి స్తున్నారు. క్యూలైన్లలో 29 పాయింట్లలో భక్తులకు అన్న ప్రసాద పంపిణీ చేస్తున్నారు. ఒక్కో పాయింట్ దగ్గర నలుగురు మంది శ్రీవారి సేవకులు భక్తులకు అన్న ప్రసాదాలు, టీ, కాఫీ, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. బాట గంగమ్మ వద్ద గల 69వ గేట్ నెంబర్ నుండి నారాయణ గిరి షెడ్ల వద్ద ఉన్న సర్వీస్ లైన్ గేట్ నెంబర్ 1 వరకు భక్తులకు అందుబాటులో తాగునీటి కుళాయిలు ఉన్నాయి. టిటిడి విజిలెన్స్ విభాగం ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని అంచనా వేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా భక్తులు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. బాట గంగమ్మ గుడి సర్కిల్ నుండి పాచికాల్వ గంగమ్మ గుడి సర్కిల్ వరకు మరో 29 బ్లాకులను ఏర్పాటు చేయడంతో భక్తులు సౌకర్యవంతంగా, క్రమపద్ధతిలో క్యూలైన్లలో వేచి ఉంటున్నారు. ఒక్కో బ్లాకులో 150 మంది భక్తులు వేచి ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రాంతాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు, అదనపు తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశారు. ఒక్కో బ్లాక్ వద్ద ఒక సెక్యూరిటీ గార్డుతో పాటు ఇద్దరు శ్రీవారి సేవకులు విధులు నిర్వహిస్తున్నారు. గత మూడు రోజుల్లో 2,42,894 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. శనివారం 92,830 మందికి టిటిడి శ్రీవారి దర్శనం కల్పించగా, స్వామివారి కైంకర్యాల నేపథ్యంలో దర్శన సమయం తక్కువగా ఉన్నప్పటికీ ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయడంతో అత్యధిక సంఖ్యలో శుక్రవారం 74,636 మంది భక్తులు, గురువారం 75,428 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. మరోవైపు తిరుమలలో ఉన్న ఐదు యాత్రికుల వసతి సముదాయాల్లో భక్తులు వసతి పొందేందుకు వీలుగా టిటిడి ఏర్పాట్లు చేసింది. ఈ ఐదు ప్రాంతాల్లో దాదాపు తొమ్మిది వేల లాకర్లు అందుబాటులో ఉన్నాయి. గత మూడు రోజుల్లో 1,34,637 మంది భక్తులు తలనీలాలు సమర్పించడం విశేషం.

## తిరుమలలో స్వచ్ఛందంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం



**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మొత్తం 52 మంది భక్తులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్విని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌరి, హెడ్ నర్స్ పుష్ప, బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ నర్స్ విజయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ కోదండపాణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


**FORMAT C-7**

(For Political Party to Publish in website, Newspaper, TV)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also to why other individuals without criminal antecedents could not be selected as candidates.

(As per the Commission's directions issued in Pursuance of the order Dt.13.02.2020 of the Hon'ble Supreme Court in Contempt Petition (C) No.2192 of 2018 in WP(C) No.536 of 2011)

Name of the Political Party : JANASENA PARTY
Name of Election : To the Council of States (Rajya Sabha) by the Members of the Legislative Assembly
Name of State / UT : Andhra Pradesh
Name of the Candidate : Lingamaneni Ramesh

| | | | |
|---|---|---|---|
| Sl.No | | | |
| 1. | | Criminal Antecedents | |
| A. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.292/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| B. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.294/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| C. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.296/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| D. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.311/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.15836/2024 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.03.01.2025 and extended vide Order Dt.06.05.2026 |
| E. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.313/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| F. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.314/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| G. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.315/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| H. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.345/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.284/2025 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.24.01.2025 and extended vide Order Dt.06.05.2026. |
| I. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.819/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| J. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1160/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| K. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1192/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| 2. | | The reasons for the Selection of the Candidate, Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate and not mere winnability at the Polls (Not more than 100 Words) | Sri.Lingamaneni Ramesh has been selected in recognition of his distinguished achievements as an entrepreneur, institution builder and philanthropist, and for his proven contribution to economic development, infrastructure growth and social welfare. He has consistently supported initiatives in education, healthcare and community development, demonstrating a sustained commitment to public service. Associated with Jana Sena Party since its formative years, he has shown unwavering dedication, integrity and loyalty to its ideals. His extensive experience in industry, governance-related matters and public affairs is expected to contribute valuable practical insights and informed perspectives to the deliberations of the Rajya Sabha. |
| 3. | | Reasons as to why other individuals without Criminal antecedents could not be selected as Candidates (Not More than 100 Words) | Upon a comparative assessment of merit, experience, contribution to public life and suitability for parliamentary responsibilities, Sri.Lingamaneni Ramesh was found to be the most appropriate candidate. The pending cases against him primarily arise from complaints under Section 138 of the Negotiable Instruments Act in connection with his position as Director of a company and do not involve allegations of moral turpitude, violence, corruption or offences against society. Moreover, one of the similar cases has already been quashed by the Hon'ble High Court of Telangana at Hyderabad, while in two other matters, proceedings are presently stayed and orders have been reserved. His distinguished professional achievements, philanthropic contributions and long-standing commitment to the Party's ideals outweighed such considerations. |

RAM TALLURI, GENERAL SECRETARY, JANASENA PARTY.

15-6pg4_15-6pg4.qxd 14/Jun/26 11:59 PM Page 1





వార్త

విశ్వవిద్యాలయాల్లో చదివిన వారు, పట్టాలు పుచ్చుకున్నవారు మాత్రమే విద్యావంతులు కారు. గడ్డుకాలంలో తొణకనివారు, సామాజిక వ్యవహారాల్లో తెలివిగా ఉండేవారు కూడా విద్యావంతులే.

న- లావోసు


# రాచపుండుకు ధరల సలుపు!

బతుకగలిగినంత కాలమే కాదు బతకాలనుకున్నంత కాలం కేన్సర్ మహమ్మారి మానవాళి దరి చేరకపోవడం వైద్యశాస్త్ర అద్భుతం. అలనాడు రాచపుండుకు వైద్యం లేదు. ఆధునిక వైద్య విధానంలో కేన్సర్‌ను ముందుగా కనుగొని వైద్యం చేయడంతో రోగి జీవన ప్రమాణాన్ని పెంచగలుగుతున్నారు. అది సంప్రదాయ వైద్యమా? ఔషధ సేవనమా? కీమోథెరపీలా? ఎలాంటి చికిత్సకైనా కేన్సర్ లొంగుతుందనే ప్రజల్లో నమ్మకం కలిగించడంలో ఎంతో మంది వైద్యులు కృతకృత్యులయ్యారు. అందుకే కేన్సర్‌చికిత్సలో అధునాతన శాస్త్రీయ చికిత్సలు రోగుల్లో ఆశలు రేపుతున్నాయి. వచ్చింది కేన్సర్ కదా! దాని ప్రస్థానం అంతిమయాత్రేనని బాధపడుతూ వైద్యం ఎందుకులే డబ్బులు దండుగ అనే ఆలోచన నుండి చాలా మంది బయటపడిపోయారు. భారత్‌లో గత పదేళ్లకాలంలో మహిళల్లో కేన్సర్ రుగ్మత బాగా పెరిగింది. 2024లో 7.8లక్షల మంది మహిళలే కేన్సర్ బారినపడ్డారు. ఆధునిక శాస్త్రీయ పరిశోధనలు కేన్సర్ కణ నిర్మూలనకు వీలైన వినూత్న చికిత్సలను అందుబాటులోకి తెచ్చాయి. కేన్సర్ మూలకణాలను, రూపాలను, దశలను కనుగొనేందుకు 'పెట్' స్కాన్‌లు అందుబాటులోనే ఉన్నాయి. ఇన్ని సౌకర్యాలున్నా కేన్సర్ నివారణ ఔషధాలు సామాన్యుడికి అందకుండాపోతున్నాయి. ఎన్నో ఔషధాలకు జనరిక్ ఔషధాలను సామాన్యుడికి అందించగలుగుతున్నా కేంద్ర ప్రభుత్వం కేన్సర్ రోగులకు చౌకధరకు ఔషధాలు అందించడంలో వెనుకబడింది. తాజాగా కేన్సర్ నిరోధక ఔషధాలను 50 శాతం పెంచాయి. రానురాను ఆధునిక వైద్య చికిత్సలు తక్కువ ఖర్చుకే అందుబాటులోకి రావడంతో కేన్సర్ రోగాల్లో తమ జీవన ప్రమాణంపై ఎంతో భరోసా ఏర్పడి మనోవ్యాకులత లేకుండా దర్జాగా కాలం గడిపేస్తున్నారు. ఎంతో ధీమాగా ఉన్నారు. కేన్సర్ అధునాతన చికిత్సలు వ్యాధి నిర్ధారణ పరికరాలు ఎన్నెన్నో ఆవిష్కరణలు సమాజానికి అందుతున్న వేళ ఔషధ ధరలు పెరిగిపోవడం అత్యంత విచారకరం. కేన్సర్ మందులు, టెటనస్ సీరం, చిన్న పిల్లల వాక్సిన్‌ల ధరలను ఒక్కసారిగా 50 శాతం పెంచుతూ జాతీయ ఫార్మాస్యూటికల్ ధరల నియంత్రణ అధారిటీ (ఎన్.పి.పిఎ) తీసుకున్న నిర్ణయం కేన్సర్ రోగులు మీద శరాఘాతమే. వీరి రోగ చికిత్సలో ఒక్క డోస్ ఆలస్యమైనా రోగి ప్రాణాలపై ప్రభావం చూపుతుంది. పెరిగిన ధరల ప్రభావమూ ప్రాణాంతకమే. ఈ రెండు సమస్యలూ రోగిని చావనివ్వక, బతుకనివ్వక త్రిశంకు నరకంలో ఉంచే పరిస్థితి కాగలదు. ఒకపక్క ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సామాన్యుడి ప్రయోజనాలు కాపాడే వైపుగా తీసుకుకెళ్లే లక్ష్యంతో ముందుకు సాగుతుంటే అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలిగే నక్కపై తాడిపండు పడ్డ చందంగా కనపడుతోంది. ప్రస్తుత దేశ కాలమానఆరోగ్య వాతావరణ పరిస్థితుల్లో కీలక ఆంకాలజీ ఔషధాలు, ఇమ్యూనో గ్లోబులిన్ ఇంజెక్షన్‌లు వ్యాక్సిన్‌ల గరిష్ట ధరలను సవరించడం అవసరమని ఔషధ తయారీదారుల వాదన. కానీ ఒక్కసారిగా ఈ భారం రోగి తట్టుకోలేనిది. దేశంలో కేన్సర్ చికిత్స పొందుతున్న 35 లక్షల మంది రోగులది మోయలేని దైన్యం. సిస్ప్లాటిన్, కార్బోప్లాటిన్ మందులు కేన్సర్ రోగనివారణలో కీలకంగా వాడుతుంటారు. ఇవి రెండూ కీమోథెరపీ ఔషధాలు. ఈమందుల ధరల పెంపులో వాడే అతిఖరీదైన 'ప్లాటినం' ముడి సరుకుల గురించి చెప్పచ్చునేమోకానీ మిగిలిన ఔషధాల ధరలు అదే స్థాయిలో పెంచడం అంత సమర్థనీయం కాదు. పెరిగిన ఉత్పత్తివ్యయాల విషయంలో మందుల తయారీదారులు ఆందోళన కాదనలేం. కానీ కేన్సర్ రోగుల మీద పడే భారం గురించి ప్రభుత్వమే ఆలోచించాలి. లేకుంటే ప్రధాని తన మానస పుత్రికగా చెప్పుకునే 'ఆయుష్మాన్ భారత్' పథకం లక్ష్యం నెరవేరనట్లే! ఆయుష్మాన్ భారత్ లక్ష్యాలు అందనంత ఆకాశంలో ఉంటే ఆపథకం ప్రయోజనాలు సామాన్యుడికి చేరకుండా దూరంగా జరగడం ప్రభుత్వ ప్రతిష్టకు అంత మంచిది కాదు. ఆయుష్మాన్ భారత్ పథకంలో 5 లక్షల రూపాయల మేరకు నగదు రహిత వైద్యంతోపాటు కేన్సర్ శస్త్రచికిత్సలు, కీమోథెరపీ, రేడియోథెరపీ వంటి సేవలున్నాయి. ఇప్పుడీ ప్రాణాంతక వ్యాధులను నయంచేసే ఔషధాల ధరలుపెంచిన నేపథ్యంలో కేన్సర్ రోగుల బతుకు అంధకారం కాకుండా చూసుకునే బాధ్యత కేంద్రప్రభుత్వం మీదఉంది. ఒకవైపు ప్రభుత్వం ధరలను నియంత్రించాలని చూస్తూ మరోపక్క తయారీదారుల లాభదాయకతను దృష్టిలో ఉంచుకుని, వారికి నష్టాలొస్తే ప్రాణాధార ఔషధ ధరల ఉత్పత్తి ఆగిపోతుందన్న భయంతో కేంద్రంవారికి అవసరమైన విధంగా ధరల సర్దుబాటు చేయడం భారతీయ ఆరోగ్య విధానంలో వైరుధ్యం ఉన్నట్లు స్పష్టమౌతోంది. కేన్సర్ నివారణలో కీలక మందులు ఉత్పత్తి, సరఫరా సాధ్యాసాధ్యాల రీత్యానే ప్రాణాధార మందుల ధరలు పెంచాల్సిన అవశ్యకత ఏర్పడిందని ఎన్‌పిపిఎ వివరణనిస్తోంది. కర్ర విరగదు పాము చావదు' అన్నరీతిలో కాకుండా పేదలకు ప్రాణాధారాల మందులు అందుబాటులో ఉంచే విధంగా కేన్సర్ నివారణ 'ఔషధ సబ్సిడీ'ని ప్రవేశపెట్టడం కేంద్ర ప్రభుత్వం తక్షణకర్తవ్యం. ఇప్పుడు పెరిగిన ధరల నేపథ్యంలో ఆయుష్మాన్ భారత్ వైద్యప్యాకేజిల మీదకూడా పడుతుంది. ఆసుపత్రులు ఒత్తిడి తట్టుకోలేక చేతులు ఎత్తేస్తే తొలుత ఇబ్బంది పడేది పేదరోగులే. భారత్‌లో దొరికే ఆధునిక వైద్యం కోసం ఎంతోమంది విదేశీయులు కూడా వస్తుండడమే మెడికల్ టూరిజంకానీ వైద్యం ఖరీదౌతోందని తెలిస్తే వెనుకంజే తప్ప వారికి గత్యంతరం లేదు. ఆయుష్మాన్ భారత్ వైద్య సౌకర్యాలకు, ఔషధ ధరలకూ మధ్య పొంతన కుదరక ధరల చట్టంలో రోగి సతమతమవకుండా పథకాన్ని పునర్నిర్వచించాలి.



చేజారిన ఓ నిమిషాన్ని భూమిపై ఉండే సిరిసంపదలేవీ తిరిగి చేకూర్చజాలవు.

మార్టిన్ లూథర్ కింగ్



దేనినైనా ఆశించబోయే ముందు అందుకు కావలసిన అర్హతను సంపాదించుకో.

బర్ట్రండ్ రస్సెల్

# ఆధార్‌తో 'సర్'ను సరిచేయలేమా!

*ప్రతి చిన్న విషయానికి గుర్తింపు కార్డుగా ఆధార్ కార్డును ఉపయోగిస్తున్నారు. ఎవరైనా ఆధార్ కార్డు ఉన్నచోటే ఓటు హక్కును కూడా కలిగి ఉండటం మంచిది. ఒకవేళ ఆధార్ కార్డు ఒక అడ్రస్‌లో ఉండి, ఓటుహక్కు ఇంకొక అడ్రస్‌లో ఉంటే ఆధార్ కార్డు అడ్రస్‌ను త్వరితగతిన సులభంగా మార్చుకునే అవకాశం కల్పించాలి. దీంతో అనేక సమస్యలు పరిష్కారం అవుతాయి. అప్పుడు మాత్రమే ఓటర్ల జాబితా ప్రక్షాళన అనేది బాగా జరుగుతుంది. ఏది ఏమైనా ఓటర్ జాబితా ప్రక్షాళనలో బిఎల్ ఓ లు, వారి పైఅధికారులు, బిఎల్‌ఎలు ,రాజకీయ పార్టీలు ప్రజలు నిష్పక్షపాతంగా, నిజాయితీగా వ్యవహరించినట్లయితే ఓటరు జాబితా పూర్తిగా ప్రక్షాళన అవుతుంది. అప్పుడే 'సర్' లక్ష్యం నూటికి నూరు పాళ్లూ నెరవేరినట్లే.!*

డాక్టర్ టి .సేవకుమార్

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)మూడవ దశ జూన్ నెలలో కొన్ని ఇతర రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో ప్రారంభం కాబోతోంది. ఇందులో ఎన్నో దశల ప్రక్రియలు ఉన్న,ముఖ్యంగా నెలరోజుల పాటు బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బిఎల్‌ఓలు) ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ పత్రాలుఇచ్చి, పూర్తి చేసిన తర్వాత వాటిని స్వీకరించి, ఆ పత్రాలను ఇచ్చిన వారికే ఓటు హక్కు కల్పించడంలో కీలక పాత్ర పోషించబోతున్నారు. గతంలో 2002లో మన ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన ఈ సమగ్ర సవరణను 24ఏళ్ల తర్వాత మళ్లీ 2026లో మన తెలుగు రాష్ట్రాలలో చేపడుతున్నారు. దేశ స్వాతంత్రానంతరం జరుగుతున్న11వ సమగ్ర సవరణ ఇటీవల 2025లో తొలిసారిగా బీహార్‌రాష్ట్రం నుంచి ప్రారంభించారు. ఈ సవరణలో ఆ రాష్ట్రంలో సర్వసాధారణ గుర్తింపు కార్డుగా భావించే ఆధార్ కార్డును అంగీకరించకుండా ఈసీ సూచించిన మొత్తం 11రకాల కార్డులు, పత్రాలను ఆమోదించి ఓటు హక్కును కల్పించడంతో రాజకీయ పార్టీలలో కలవరం మొదలైంది. అదే లేకుంటే సర్ సజావుగా సాగిపోయేది. 20సంవత్సరాల వ్యవధిలో ఈసీ ప్రకటించిన గణాంకాల ప్రకారం చనిపోయిన వారు, డూప్లికేట్ ఓటర్లు, వివిధ కారణాలతో రాష్ట్రం పరిధి దాటి వెళ్లి పోయినవారు, ఇంకా అసలు ఆచూకీ తెలియని వారు మొత్తం 68లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. ఈ విషయంలో ఈసీ, ప్రతిపక్ష పార్టీల మధ్య పెద్ద యుద్ధమే జరిగింది. రాహుల్ గాంధీ 'ఓట్ చోర్' యాత్రకు అంకురార్పణకు ఈ తకరారుతో మొదలు, దేశవ్యాప్త ప్రతిపక్షాల నిరసనలు సర్‌పై ప్రభావం చూపలేకపోయాయి. రెండో దశలో మరి కొన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జరిగింది. ఈ దశలో పశ్చిమ బెంగాల్‌లో జరిగిన రభస ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. 90లక్షలకు పైగా ఓట్లను తొలగించారు. ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా, ఈ అంశంలో ఏర్పడిన సందేహాలపై సుప్రీంకోర్టులో వాదించారు కూడా. చివరికి ఈసీ, టిఎంసి, బిజెపిల పరస్పర ఆరోపణలు, దాడులు సుప్రీంకోర్టుకే తలనొప్పి తెప్పించాయి. ముఖ్యంగా'సర్' లో చాలా రాష్ట్రాలలో అధికార పక్షం, ప్రతిపక్షాల ఓటర్లను గుర్తించి..ఆయా రాష్ట్రాలలో రాజకీయ పార్టీల అధికారమే లక్ష్యంగా..కొందరి ఓటర్లను కొందరు కావాలనే ఉద్దేశపూర్వ కంగా ,అక్రమంగా తొలగించారన్నది ప్రస్తుత ప్రధాన ఆరో పణ. ఈ ఆరోపణలలో వాస్తవం లేదని నిరూపించుకోవాల్సి న బాధ్యత 'సర్' పై అంటే ఈసీ పైనే ఉంది. ఇటీవల సుప్రీంకోర్టు'సర్' చట్టబద్ధమైనదని ఆ హక్కు ఈసీకి ఉందని తేల్చి చెప్పింది. ఈసీ మాత్రం తన పని తాను చేసుకుపో తూనే ఉంది. ఇక అసలు విషయానికి వస్తే.. మన రెండు తెలుగురాష్ట్రాల్లో దేశ సరిహద్దు రాష్ట్రాలైన బీహార్, పశ్చిమ బెంగాల్‌లలో లాగా ఎక్కువ మంది అక్రమ వలసదారులు ఉండకపోవచ్చు. అయితే హైదరాబాద్ వంటి నగరాలలో అక్రమ వలసదారులుకొందరు ఉండవచ్చు. ఇటీవల ఉగ్రవాదుల మూలాలు విజయవాడలో గుర్తించాక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అక్రమవలసదారులు లేరనే నిర్ణయానికి రాలేని పరిస్థితి. ఈ నేపథ్యంలోసర్ ఓటర్ల జాబితా ప్రక్రియలోలోపాలు ఎక్కడ ఉంటున్నాయి?ఎవరు,ఎలా సరిదిద్దాలి? అనే అంశంపై చర్చించాల్సి న అవసరం ఎంతైనా ఉంది. 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్క భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించాలన్న రాజ్యాంగబద్ధహక్కును ఎలా పరిరక్షించుకోవాలనే అంశంపై దృష్టి సారించాలి. ఇతర రాష్ట్రాల్లోని అనుభవాలను స్వీకరించి ,అధ్యయనం చేసి లోపరహిత ఓటర్ జాబితా తయారు చేయవలసిన కర్తవ్యం ఈసీ,ప్రభుత్వ అధికారుల పైన ఉంటే... అందుకు పూర్తిగా సహకారం అందించవలసిన



బాధ్యత ప్రజల పైన, రాజకీయ పార్టీల పైన ఉందన్నది వాస్తవం. ఆ బాధ్యతా యుత, కర్తవ్య నిర్వహణలో భాగంగా ప్రభుత్వ అధికారు లతో పాటు ,ఈసీ గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు భాగస్వామ్యం కల్పించింది. ఆ జాతీయ ,రాష్ట్ర పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్ (బిఎల్‌ఏ) లను నియమించుకునే అవకాశం కల్పించింది. అంతేగాక వీరికి ఈసీ,సర్‌పై పూర్తిస్థాయి శిక్షణ కూడా ఇస్తున్నారు. జూలై 1 నాటికి 18 సంవత్సరాలు నిండిపోతున్న వారు కూడా ఎన్యుమరేషన్ పత్రం ద్వారా ఓటు హక్కు పొందే అవకాశం కల్పించారు. ఎవరైతే ఆమోదించబడిన ధ్రువీకరణ పత్రాలతో ఎన్యుమరేషన్ పత్రాలను తిరిగి ఇస్తారో...వారికే ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని ఈసి స్పష్టం చేసింది. తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారికి ఆన్ లైన్ లో కూడా సంబంధిత పత్రాలతో ఓటు హక్కును నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. అంతేగాక కుటుం బ యజమాని కూడా వారి తరఫున ఎన్యుమరేషన్ పత్రా నికి, సంబంధిత ధ్రువీకరణ పత్రాలనుజతచేసి గార్డియన్ గా సంతకంచేసి ఇచ్చే అవకాశం కూడా కల్పించింది. ఇక్కడ గమనించాల్సి న ముఖ్య విషయం ఏమిటంటే చనిపోయిన వారి తరఫున, మరోచోట ఓటుఉన్న వారి తరఫున ఎన్యు మరేషన్ పత్రాలను పూర్తి చేసి ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇస్తే వారి ఓట్లను గుర్తించి తొలగించడం ఎంతవరకు సాధ్య మన్న విషయాన్ని పరిశీలించాల్సి న అవసరం ఉంది. ఒక యాప్ ద్వారా జరుగుతోన్న ఈ తతంగంలోనే అసలు సమస్య మొదలవుతుంది. ఆధార్‌కార్డును పరిగణలోకి తీసుకోకపోవడం వల్ల డూప్లికేట్ ఓట్లను తొలగించే అవకాశం తగ్గిపోతుంది. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీ ద్వారా కంప్యూటర్లో కొన్ని డూప్లికేట్ ఓట్లను గుర్తించిన, సరైన నిర్ధారణ లేకుండా తొలగించలేకపోతున్నారు. ఎన్నికల సంఘం నిర్వహించిన గత స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో అనేక లోపాలు ఉన్నాయి. చనిపోయిన వారిని ఓటర్ లిస్ట్‌నుండి తొలగించడంలో బిఎల్‌ఓలు అనేకఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఒక ఓటర్‌ను తొలగించాలంటే 2024 ఎన్నికలకు ముందు ఎన్నో నిబంధనలు ఉన్నాయి. తర్వాత వాటిని కొంతమేర సవరించారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను గుర్తించి వారి డూప్లికేట్ ఓట్లను కొంతవరకు బయటకు తీశారు. మీరు ఎక్కడ ఓటు ఉంచుకోవాలనుకుంటున్నారో తెలుపమనివారికి అప్పుడు నోటీసులు జారీ చేశారు. అందులో కొద్ది మంది మాత్రమే స్పందించారు. మరికొద్దిమంది అసలు స్పందించ లేదు. డూప్లికేట్ ఓటర్ ను కచ్చితంగా తొలగించాలి అంటే ఆధార్ కార్డుతో అనుసంధానం ఒకటే మార్గం. అయితే సర్ లో ఆధారకార్డును ఒక గుర్తింపు కార్డుగా మాత్రమే ఉపయోగించాలి గాని, పౌరసత్వం నిర్ధారణ కోసం ఉపయోగించకూడదని... ఆధార్ కార్డు ఉన్నంత మాత్రాన ఓటు హక్కు కల్పించబోమని చెప్పడం కుదరదని సుప్రీం కోర్టు ఆదేశాలు ఉండటంతో ఆధార్‌కార్డు ద్వారా డూప్లికేట్ ఓట్లను తొలగించడంలో కొంత స్తబ్దత ఏర్పడింది. సర్‌లో కుటుంబ యజమాని ప్రస్తుతం ఇంట్లోలేని వ్యక్తుల ఎన్యుమరేషన్ పత్రాలను పూర్తిచేసిఇచ్చే అవకాశం కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో నియమించే బిఎల్‌ఏలకు అక్కడ ఓటర్లందరూ తెలిసి ఉండే అవకాశం ఉంటుంది. అర్బన్ ఏరియాలో ఆ పరిస్థితి లేదు .నేడు తమ ఇంటి పక్కన ఎవరు ఉంటున్నారో కూడా తెలియని పరిస్థితి నగరాలలో నెలకొనిఉంది. ఈ నేపథ్యంలో అర్బన్ ఏరియాలో డూప్లికేట్ ఓట్లను తొలగించడం కోసం గుర్తింపు కార్డుగా ఆధార్ కార్డు ఉపయోగిస్తే డూప్లికేట్ ఓట్లు తొలగించడం చాలా సులభతరం అవుతుంది. సుప్రీంకోర్టు ఆధార కార్డును పౌరసత్వ నిర్ధారణకు ఉపయోగించకూడదని చెప్పిందే కానీ డూప్లికేట్ ఓట్లను తొలగించటంలో ఉపయోగించ వద్దని చెప్పలేదు. నేడు ఆధార్ కార్డు భారతదేశంలో ,తెలుగు రాష్ట్రాల్లో లేనివారు దాదాపు లేరనేచెప్పాలి. పుట్టిన తర్వాత కొద్ది రోజులకే ఆధార్ కార్డు తీసుకుంటున్నారు. ప్రతి చిన్న విషయానికి గుర్తింపు కార్డుగా ఆధార్ కార్డును ఉపయోగిస్తున్నారు. ఎవరైనా ఆధార కార్డు ఉన్నచోటే ఓటు హక్కును కూడా కలిగి ఉండటం మంచిది. ఒకవేళ ఆధార్ కార్డు ఒక అడ్రస్‌లో ఉండి, ఓటుహక్కు ఇంకొక అడ్రస్‌లో ఉంటే ఆధార కార్డు అడ్రస్ ను త్వరితగతిన సులభంగా మార్చుకునే అవకాశం కల్పించాలి. దీంతో అనేక సమస్యలు పరిష్కారం అవుతాయి. అప్పుడు మాత్రమే ఓటర్ల జాబితా ప్రక్షాళన అనేది బాగా జరుగుతుంది. ఏది ఏమైనా ఓటర్ జాబితా ప్రక్షాళనలో బిఎల్ ఓ లు,వారి పై అధికారులు, బిఎల్‌ఎలు ,రాజకీయ పార్టీలు ప్రజలు నిష్పక్షపాతంగా, నిజాయితీగా వ్యవహరించినట్లయితే ఓటరు జాబితా

# అపరిశుభ్రతకు నిలయాలుగా ప్రభుత్వ ఆసుపత్రులు!


బుగ్గన మధుసూదనరెడ్డి

మన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి పట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నో చర్యలు తీసుకుంటున్నప్పటికి ప్రభుత్వ అసుపత్రిలోని కొంతమంది సిబ్బంది నిర్లక్ష్య వైఖరి మూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు, పాములకు, విషసర్పాలకు నిలయా లుగా మారుతూ అక్కడికి వైద్య నిమిత్తమై వస్తున్న రోగు లకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోని వార్డులు ఒక నరకకూపంగా మారుతుండటం కడు శోచనీయం. ప్రయివేటు వైద్యశాలల్లో చికిత్స శక్తికి మించిన పని కావడంతో బీద,బిక్కి,నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆసుపత్రులకు నిత్యం ఎంతో దూర ప్రాంతాల నుంచి వందలాది మంది వస్తూ వుంటారు. మరీ వారికి లక్షలాది రూపాయలు జీతాలు తీసుకుంటున్న డాక్టర్లు, వేలాది రూపాయల జీతాలు తీసుకుంటున్న దిగువ స్థాయి ఆరోగ్య సిబ్బంది వంటివారు తమ వృత్తికి తగిన న్యాయం చేస్తూ రోగుల వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగు జాగ్ర త్తలు తీసుకునే గురుతర బాధ్యత ముమ్మాటికీ వారి భుజస్కందాలపై వుంది. ఇందులో భాగంగా అక్కడి బాత్రూంలలో గాని,వార్డులలో గాని ఎక్కడైనా పెద్ద పెద్ద రంధ్రాలు వుంటే తక్షణమే వాటిని పూడ్చివేయడంతోపాటు అక్కడి బండ సట్టం మరీ పాతపడిపోయి చీలికలు వచ్చి వుంటే తక్షణమే వాటి మరమ్మత్తులపై దృష్టి పెట్టాలి. అప్పుడే అక్కడి వార్డులలో పాములు, ఎలుకలు,దోమలు వంటివి చొరబడకుండా రోగులు తగిన రక్షణలో ఉండగలుగుతారు. ఎందుకంటే అక్కడికి వచ్చే రోగులు ఎంతో అపాయకరమైన పరిస్థితుల్లో, ఆందోళనతో ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తూ వుంటారు. అలాంటి రోగులు వారి తరఫున సహాయకారిగా ఉండేందుకు వచ్చే వారి కుటుంబసభ్యులకు తగిన సౌకర్యాలు కనీసం ఒక మోస్తారులోనైనా కల్పించాల్సి న బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రులలోని సిబ్బంది పై ఎంతైనా వుంది. ఏదిఏమైనా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలు అనేవి సామాన్యులకు,నిరుపేదలకు ఒక దేవాలయాల వంటివి కాబట్టి అక్కడికి విచ్చేసే రోగుల పట్ల భగవంతుడు భక్తులకు అనుగ్రహమిచ్చినట్లు, అక్కడి డాక్టర్లు, మిగతా ఆరోగ్య సిబ్బంది వారి పట్ల ఎంతో ప్రేమానురాగాలతో, అప్యాయతతో నడుచుకొని, వారు చేరిన వార్డులలో ఎలాం టి అపరిశుభ్రత వాతావరణం లేకుండా యుద్ధ ప్రాతిపదికన తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఏమైనా 'ఆరోగ్యమే మహా భాగ్యం' అంటారే అలా ఆనారోగ్యం పాలైన తమ ఆరోగ్యా న్ని మెరుగుపరచుకునేందుకు ప్రభుత్వ సర్వజన వైద్యశాల లకు వచ్చే నిరుపేద రోగుల పట్ల కాస్త కనికరం చూపి అక్కడి పరిసరాలలో దుమ్ము, ధూళి పేరుకుపోకుండా,విష పురుగులు, తేళ్లు వంటివి సంచరించకుండా అత్యంత అప్ర మత్తతతో వ్యవహారించాల్సి న తక్షణ కర్తవ్యం, బాధ్యత ప్రభుత్వ ఆసుపత్రిసిబ్బంది పై ఎంతైనా వుంది ఇలా అపరి శుభ్రతకు నిలయాలుగా దురదృష్టవశాత్తు ప్రభుత్వ ఆసుప త్రులు మారితే పేద,నిరుపేద రోగులకు వచ్చినజబ్బుమాట దేవుడెరుగు లేని కొత్తజబ్బులు కొనితెచ్చుకున్నవారవుతారు. కాబట్టి

# విద్య నాణ్యత పేరుతో గతానికి 'పరీక్ష' శిక్షలా?

తరిగోపుల నారాయణస్వామి

భారత రాజ్యాంగం ప్రతి బాలబాలికకు విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించిన నేపథ్యంలో విద్యా హక్కు చట్టం అమలులోకి రావడం దేశ విద్యా చరిత్రలో ఒక కీలక ఘట్టం. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, బోధనలో నాణ్యతను పెంపొందించడం, దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ నియామకాలకు ఒకే విధమైన ప్రమాణాలను తీసుకురావడం వంటి లక్ష్యాలతో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ప్రవేశపెట్టబడింది. ఈ లక్ష్యాలను ఎవరూ వ్యతిరేకించరు. అయితే చట్టం అమలులోకి వచ్చిన తర్వాత రూపొందించిన అర్హత ప్రమాణాలను, ఆచట్టం అమలులోకి రాకముందే చట్టబద్ధంగా నియమితులైన ఉపాధ్యాయులపై కూడా తప్పనిసరిగా వర్తింపజేయడం ఎంతవరకు న్యాయసమ్మతం అనే ప్రశ్న నేడు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉపాధ్యాయులను ఆలోచింపజేస్తోంది. 2010కు ముందు దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు అప్పటికి అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ఉపాధ్యాయ నియామకాలను చేపట్టాయి. టిటిసి, డీఈడీ, బిఈడి వంటి విద్యార్హతలను పరిశీలించి, ప్రభుత్వ నియామక పరీక్షలను నిర్వహించి, మెరిట్ ఆధారంగా ఉపాధ్యాయులను నియమించాయి. ఆ సమయంలో టెట్ అనే పరీక్ష విధానం అమలులో లేదు. టెట్ లేకపోయినకాలంలో టెట్ అర్హత లేకపోవడం ఎలాంటి లోపంగా పరిగణించబడలేదు. ఎందుకంటే ఆ వ్యవస్థే అప్పట్లో లేదు. ప్రభుత్వం స్వయంగా అర్హులుగా గుర్తించి నియమించిన వ్యక్తులను, దశాబ్దాల తర్వాత మరోసారి కొత్త ప్రమాణాలతో అర్హత నిరూపించుకోమని కోరడం సహజ న్యాయ సూత్రాల పరంగా అనేక సందేహాలను లేవనెత్తుతోంది. చట్టపరమైన వ్యవస్థలో ఒక ప్రధాన సూత్రం ఏమిటంటే చట్టాలు సాధారణంగా భవిష్యత్తుకు వర్తించాలి. ఇప్పటికే పూర్తయిన చర్యలను తిరిగి కొత్త ప్రమాణాలతో కొలవకూడదు. దీనినే న్యాయశాస్త్రంలో 'ప్రాస్పెక్టివ్ అప్లికేషన్'అని వ్యవహరిస్తారు. ఒక వ్యక్తి ఉద్యోగంలో చేరినప్పుడు అమలులో ఉన్న అర్హతలు, నిబంధనలు, ఎంపిక విధానాలే అతని నియామకానికి ప్రామాణికం కావాలి. భవిష్యత్తులో కొత్త ప్రమాణాలు తీసుకురావడం ప్రభుత్వ హక్కే అయినప్పటికీ, వాటిని గతానికి వర్తింపజేయడం అనేక సమస్యలకుదారితీయవచ్చు. నేడు అనేక మంది ఉపాధ్యాయులు 20,25,30 సంవత్సరాల అనుభవాన్ని కలిగి ఉన్నారు. వారు వేలాది మంది విద్యార్థులకు బోధించారు. వారి శిష్యులు వైద్యులు, ఇంజినీర్లు,న్యాయవాదులు, శాస్త్రవేత్తలు, పరిపాలనా అధికారులు, ప్రజాప్రతినిధులుగా ఎదిగారు. అలాంటి ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని ఒక్క పరీక్ష ఆధారంగా మళ్లీ అంచనా వేయడం సముచితమా అనే ప్రశ్నను విస్మరించలేం. ఉద్యోగంలో చేరిన తర్వాత సంవత్సరాల తరబడి నిర్వహించిన బోధన, సేవా రికార్డు, శిక్షణా కార్యక్రమాలు, విద్యార్థుల




ఫలితాలు, పాఠశాల అభివృద్ధిలో వారి పాత్ర వంటి అంశాలను పక్కనబెట్టి కేవలం ఒక పరీక్షనే తుది ప్రమాణంగా పరిగణించడం సమగ్ర మూల్యాంకనం కాదని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే ప్రస్తుతం బోధిస్తున్న సబ్జెక్టుకు సంబంధం లేని అంశాలు కూడా టెట్‌లో ఉంటాయి. ఉదాహరణకు ఒక ఉపాధ్యాయుడు ఎన్నో సంవత్సరాలుగా ఒక నిర్దిష్ట సబ్జెక్టును బోధిస్తూ ఉండవచ్చు. కానీ పరీక్షలో అతని రోజువారీ బోధనతో ప్రత్యక్ష సంబంధం లేని ఇతర అంశాలపై కూడా ప్రశ్నలు రావచ్చు. అటువంటి పరిస్థితిలో పరీక్ష ఫలితాన్ని మాత్రమే ఆధారంగా తీసుకుని అతని బోధనా సామర్థ్యాన్ని నిర్ణయించడం ఎంతవరకు శాస్త్రీయం అనే ప్రశ్న తలెత్తుతోంది. వయోభారంతో పాటు ఆరోగ్య సమస్యలు, కుటుంబ బాధ్యతలు, సేవా ఒత్తిడులు కూడా అనేక మంది ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను ప్రభావితం చేస్తుంటాయి. యువకుడిగా ఉద్యోగంలో చేరిన వ్యక్తి, మూడు దశాబ్దాల తర్వాత అదే పోటీ పరీక్షా వాతావరణంలో మళ్లీ ఉత్తీర్ణత సాధించాలని కోరడం ఆచరణాత్మకంగా కూడా సవాలుతో కూడుకున్న అంశమే. అనుభవం ద్వారా సంపాదించిన నైపుణ్యాన్ని కేవలం పరీక్షా మార్కులతో కొలవడం విద్యా రంగం సంక్లిష్ట స్వభావాన్ని పూర్తిగా ప్రతిబింబించదు. ఇక్కడ మరో కీలక ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఇదే సూత్రాన్ని ఇతర ఉద్యోగ వ్యవస్థలకు కూడా వర్తింపజేస్తే పరిస్థితి ఎలా ఉంటుంది? కొత్త న్యాయ విద్యా ప్రమాణాలు అమలులోకి వచ్చాయని ఇప్పటికే సేవలందిస్తున్న న్యాయవాదులను మళ్లీ పరీక్ష రాయమంటే అంగీకరిస్తారా? కొత్త న్యాయపరమైన ప్రమాణాలు వచ్చాయని న్యాయమూర్తులను మరోసారి అర్హత పరీక్షకు హాజరు కావాలని చెబుతారా? పోలీసు శాఖలో కొత్త శిక్షణ విధానాలు వచ్చాయని ఇరవై సంవత్సరాల సేవ కలిగిన పోలీసు సిబ్బందిని మళ్లీ నియామక పరీక్షలకు పంపుతారా? వైద్య రంగంలో కొత్త ప్రమాణాలు అమలులోకి వచ్చాయని ఇప్పటికే సేవలందిస్తున్న వైద్యులను మళ్లీఅర్హత పరీక్షలకు హాజరు కావాలని ఆదేశిస్తారా? ఈ ప్రశ్నలకు సమాధానం 'కాదు' అయితే ఉపాధ్యాయుల విషయంలో మాత్రమే భిన్నమైన ప్రమాణాలు ఎందుకు అమలవుతున్నాయనే సందేహం సహజంగానే వస్తుంది. ఉపాధ్యాయులు టెట్‌ను వ్యతిరేకించడం లేదు. కొత్తగా నియమితులయ్యే వారికి ఉన్నత ప్రమాణాలుండాలని వారూ కోరుకుంటున్నారు. కానీ చట్టంఅమలులోకి రాకముందే చట్టబద్ధంగా నియమితులైన వారిని తిరిగి కొత్తఅర్హతల కిందకు తీసుకురావడమే తమ అభ్యంతరమని చెబుతున్నారు. ఇది టెట్‌కు వ్యతిరేక ఉద్యమం కాదు. ఇది చట్టాల కాలపరిమితి అమలుపై జరుగుతున్న చర్చగా చూడాలి. ఈ మొత్తం వివాదం మరో పెద్ద వాస్తవాన్ని కూడా బయటపెడుతోంది. ప్రజా ప్రతినిధులు శాసనాలు రూపొందించే సమయంలో వాటి దీర్ఘకాలిక ప్రభావాలను, ఇప్పటికే సేవలో ఉన్న ఉద్యోగుల హక్కులను, న్యాయపరమైన చిక్కులను, పరిపాలనా వాస్తవాలను మరింత లోతుగా పరిశీలించాల్సి న అవసరంఉంది. కొన్నిసార్లు మంచి ఉద్దేశంతో రూపొందించిన చట్టాలు కూడా అమలు దశలో అనేక అనుకోని సమస్యలను సృష్టిస్తాయి. అందుకే చట్ట నిర్మాణ ప్రక్రియలో విస్తృత చర్చలు, నిపుణుల సూచనలు, ప్రభావ విశ్లేషణలు తప్పనిసరి కావాలి. విద్యా నాణ్యతను పెంచడం ఎంత ముఖ్యమో, ఇప్పటికే సేవలో ఉన్న ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడడం కూడా అంతే ముఖ్యం. అనుభవాన్ని, సేవా రికార్డును, విద్యార్థుల అభివృద్ధిలో వారి పాత్రను, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొన్న దాన్ని, పాఠశాలల అభివృద్ధికి చేసిన కృషిని కూడా సమానంగా పరిగణించాలి. ఒక ఉపాధ్యాయుడి విలువను కేవలం ఒక పరీక్ష ద్వారా మాత్రమే నిర్ణ యించడం విద్యావ్యవస్థకు కూడా నష్టం కలిగించే అవకాశం ఉంది. ●

## ప్రజావాక్కు



### అనాధలవుతున్న తల్లిదండ్రులు

ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం పిల్లలు విదేశాలకు వెళ్లడం నేటి కాలంలో సహజమైపోయింది. చిన్నప్పుడు పిల్లల ప్రతి అడుగులోనూ తోడుగా నిలిచిన తల్లిదండ్రులు, నేడు వృద్ధాప్యంలో వారికోసం ఎదురుచూస్తూ గడుపుతున్నారు. పిల్లలు డబ్బుసంపాదించి పంపుతున్నాతల్లిదండ్రులకు కావాల్సింది డబ్బుకాదు, పిల్లల ప్రేమాభిమానాలు. ఆప్యాయమైన పలకరింపు, ఆత్మీయమైన సాన్నిహిత్యమే. ఫోన్‌లో వినిపించే స్వరం క్షణిక ఆనందాన్ని ఇచ్చినా, పక్కన ఉండే ప్రేమను భర్తీ చేయలేకపోతుంది. పిల్లలుదూరంగా ఉంటే,తల్లిదండ్రులు తమసొంత ఇంట్లో నేఅనాధలుగా మారుతున్నపరిస్థితిఆందోళన కలిగిస్తోంది.

- నిమ్మగడ్డ కృష్ణ హైదరాబాద్

### టీచింగ్ డైరీ నుండి మినహాయింపు ఇవ్వాలి

వివిధ శారీరక వైకల్యాలతో, దృష్టిలోపం, అంధత్వంతో బాధపడుతూ విద్యాబోధన చేయుచున్న లెక్చరర్స్, టీచర్స్‌కు టీచింగ్ డైరీ రాయడం నుండి మినహాయింపు ఇవ్వాలి. సహాయకులు లేనిదే తమ పనులు తాము చేయలేకపోవుచున్నారు. అందరి వలెటీచింగ్ డైరీ రాయడం వికలాంగులైన టీచింగ్ స్టాఫ్‌కు కొంత ఇబ్బందికరం. అందుకోసం కూడా సహాయకుల సహాయం అవసరం ఉంటుంది. కనుక 2026-2027 నూతన విద్యా సంవత్సరం ప్రారంభంకాబోతున్నది. కనుకగురుకులాలలో అదనంగా పని ఒత్తిడి వలన వికలాంగులు గురుకులాలలో ఇబ్బందులు పడుతున్నారు. కనుక వికలాంగులైన టీచింగ్ స్టాఫ్‌కు టీచింగ్ డైరీరాయడం నుండి మినహాయింపు ఇవ్వాలి.

- కదురు శ్రీనివాస్, వరంగల్

### రైతులకు ఆసరా కల్పించాలి

ఈ సీజన్లో తెలంగాణలో ఎక్కువ మొత్తంలో పూడిక తీత పనులు జరుగుతున్నాయి. తెలంగాణ గ్రామీణా ఆర్థిక వ్యవస్థ స్థిరీకరణలోను తెలంగాణ వ్యవసాయంలో ఉత్పత్తి ఉత్పద్ధకతను పెంచడంలో పూడిక తీత పనులు ఉపయోగపడుతాయి. అయితే తెలంగాణలో నీటి వసతులు వివిధ మార్గాల ద్వారా పెరిగినా ఇప్పటికీ స్థిరనీటి వసతి లేని మారుమూల గిరిజన తాండాలు గ్రామాలున్నాయి. తెలంగాణలో ప్రతి గ్రామంలో మల్లమ్మ ఎల్లమ్మ పోషమ్మ దేవాలయాలు ఎట్లా ఉంటాయో అట్లనే ప్రతి గ్రామానికి కుంటలు చెరువులు సర్వసాధారణంగా ఉంటాయి. అయితే వాటిని పూడిక తీయించడం ముఖ్యం.

- భారత అవినాష్, జనగామ

### ఇల్లాలే జాతి నిర్మాత అంటున్న సుప్రీం

సుప్రీం కోర్టు నిన్న ఇల్లాలి ఘనతను చాటేలా తీర్పు వెలువరించింది. పంజాబ్‌లో2001లో రోడ్డుప్రమాదంలో దుర్మరణం పాలైన ఓ గృహిణికి రావాల్సి న పరిహారం విషయమై కేసు నడవగా, తుదితీర్పులో ఆమె ప్రాముఖ్యతను ఎలా చూడాలో చెప్తూ సమాజానికి దిశానిర్దేశం చేసింది. పరిహారం లెక్క కట్టేటప్పుడు ఆమెను కేవలం ఇంటిని చూసుకునే ఇల్లాలిగా పరిగణించడం తప్పు అన్నది సారాంశం. ఇంట్లో భర్త సంపాదనపై బ్రతికేమనిషిగా చూడడం అన్యాయమని,ఆమెని చూడాల్సింది ఇంటిని నిలబెట్టే మూలాధారం అన్నది నొక్కి చెప్పింది. ఆమె చేసే చాకిరీ,సేవలు వెలకట్టలేనివి. అవి లేకుంటే ఇంట్లో వారి పనితీరు ప్రభావితమై,జాతి సంపదకు నష్టం వాటిల్లుతుంది. పరోక్షంగా ఆ కుటుంబమే కాకుండా దేశం ఆర్థికంగా నష్టపోతుంది. కనుక ఇల్లాలి ఇంటి పనికి ఖరీదు కట్టాల్సిందేనంటూ చెప్పింది. ప్రస్తుతానికి ఆసేవల్ని డొమెస్టిక్ వాల్యూగా లెక్కించి కనీసంగా నెలకు 30వేల రూపాయలుగా నిర్ణయించింది.

- డా.డి.వి. జి. శంకరరావు, విజయనగరం

### జన్మిస్తే మాత్రమే చాలదు

జన్మదినం అంటే కేవలం జన్మిస్తే చాలదు నీ జననం వలన కుటుంబానికి ఏవిధంగా మేలుచేసావు. విపత్కర పరిస్థితుల్లో స్నేహితులకు,ఇతరులకు నీ వంతుగా ఏ విధమైన సహాయం చేశావు,ఇతరుల పట్ల గౌరవం,పేరు ప్రఖ్యాతలు అనేది మాత్రమే జననానికి నీవుఇచ్చే అర్థం. సార్థకతలేని జన్మదినం వృథా.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

### అంతరాయం లేని విద్యుత్ అందించాలి

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచిన ఆక్వా రంగాన్ని ఆదుకోవడం అత్యవసరంగా మారింది. దేశ విదేశీ మార్పిడి ఆదాయంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ రంగం ప్రస్తుతం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. అంతర్జాతీయ మార్కెట్లలో రొయ్యలు, చేపల ధరలు పతనం కావడం,రవాణా ఖర్చులు విపరీతంగా పెరగడం వల్ల రైతులు కోట్లలో నష్టపోతున్నారు. దీనికి తోడు నాణ్యమైన మేత, మందుల ధరలు నియంత్రణ లేకుండా పెరిగిపోవడం సాగు వ్యయాన్నిభారంగామార్చింది. విద్యుత్ రాయితీల కోత, నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల నిర్వహణ ఖర్చులు మరింతపెరిగాయి. ఆక్వా ప్రాసెసింగ్ కంపెనీలు,మధ్య వర్తుల సిండికేట్ వల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి | ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మద్యం దుకాణాల ఇష్టారాజ్యం..!

- బీరులపై బాదుడు
- ఎమ్మార్పీ కంటే రూ.10నుంచి రూ.20లు అధికం వసూళ్లు
- పట్టించుకోని ఎక్సైజ్‌శాఖ అధికారులు

**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలో మద్యం దుకాణాల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా విక్రయాలు సాగిస్తున్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన ఎమ్మార్పీ కంటే ఎక్కువగా అమ్ముతున్నారు. వ్యాపారుల దందాపై మందుబాబులు ఫిర్యాదు చేసిన ఎక్సైజ్ అధికారులు ఏమి తెలియనట్లు వ్యవహారిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 179వైన్ షాపులు, 29బార్లు ఉన్నాయి. వీటికి తోడు వందలాది బెల్టు షాపులు ఉన్నాయి. బెల్టు షాపుల వ్యవహారంలో స్వయంగా కొందరు ప్రజాప్రతినిధులు ప్రమేయం ఉండడంతో ఎక్సైజ్ పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయి. పై స్థాయిలో పట్టిపట్టనట్లు వ్యవహారిస్తున్నందువల్ల బెల్టు షాపులు ఇంత పెద్దఎత్తున నడుస్తున్నాయనే చర్చ ప్రజల్లో జరుగుతుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. నాటుసారాను అరికట్టేందుకు 99కే నాణ్యమైన మద్యం అందిస్తుంది. దాదాపు 90శాతం గ్రామాలకు మద్యం దుకాణాలు అందుబాటులో లేవు. దీని వలన బెల్టు షాపుల వ్యాపారం జోరుగా సాగుతుందనే విమర్శలు ప్రభుత్వంపై వ్యక్తమవుతున్నాయి. అమ్మకాలలో జిల్లాలో గత నాలుగు నెలలతో పోలిస్తే మార్చిలో 15వ శాతం సాధించగా, ఫిబ్రవరి, ఏప్రిల్, మే నెలలో 24, 25, 26స్థానాలు దక్కించుకుంది. దీంతో ఎక్సైజ్ ఉన్నతాధికారులు జిల్లా ఎక్సైజ్ అధికారులపై తీవ్ర ఒత్తిడి తెచ్చినప్పటికి ఫలితం లేకుండా పోయిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తున్నామనే బూచి చూపు బెల్టు షాపుల అమ్మకాలకు ఇష్టానుసారంగా అనుమతి ఇచ్చారనే విమర్శలు ఉన్నాయి. బెల్టు షాపుల యజమానులు ఇష్టానుసారంగా ధరలు వసూళ్లు చేస్తున్నారని మందుబాబులు గగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన మద్యం పాలసీలో ప్రైవేటు మద్యం షాపులకు లైసెన్సులు ఇచ్చే సమయంలో మండల కేంద్రాలను యూనిట్‌గా తీసుకున్నారు. మండలాల్లో ఎక్కడైనా మద్యం షాపులు ఏర్పాటు చేసుకోవచ్చు. దాంతో బస్టాండ్, రైల్వే స్టేషన్ సమీపంలో ఎక్కువగా ఏర్పాటు చేశారు. పెద్ద గ్రామాల్లో కూడా కొన్ని చోట్ల మద్యం షాపులు లేకుండా పోయాయి. క్వాటర్‌పై అదనంగా రూ.30లు అదనంగా అమ్మకాలు సాగిస్తున్నారు. ఇప్పటికే ఇష్టానుసారంగా రూ.15నుంచి రూ.20ల వరకు లైసెన్సు మద్యం దుకాణాల్లో ధరలు పెంచేశారు. క్వాటర్ వినియోగదారుడికి చేరే సరికి లైసెన్సు షాపు అదనం, బెల్టు దుకాణాల్లో లాభం కలుపుకుని రూ.50ల వరకు మందుబాబుల



జేబులకు చిల్లుపడుతుంది. వేసవి కావడంతో బీరులకు మరింత డిమాండ్ ఉంది. ఒక్కో బీరుపై రూ.50నుంచి రూ.70లు అదనంగా వసూళ్లు చేస్తున్నారు. ప్రైవేటు మద్యం షాపులు, బార్లు దక్కించుకున్న లైసెన్సు దారులు మండలంలోని గ్రామాలను పంచుకున్నారు. ప్రభుత్వ మద్యం డిపోల నుంచి వీళ్లు కొనుగోలు చేసి సరుకులో కొంత భాగాన్ని బెల్టు షాపులకు చేరవేస్తున్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు ఇటీవల ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నాలుగు షాపులపై కేసులు నమోదు చేశారంటే ఎక్సైజ్ శాఖ ఎలా పని చేస్తుందో దీనిని బట్టి అర్ధమవుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం జిల్లాకు భారీగా చేరుతుంది. ప్రధానంగా గోవా నుంచి అక్రమార్కులు ప్రత్యేక వాహనాల ద్వారా ప్రతి నెల లక్షల విలువైన సరుకు తెప్పించి విక్రయిస్తున్నారు. గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి, యర్రగొండపాలెం, సింగరాయకొండ తదితర ప్రాంతాలకు రవాణా అవుతుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ప్రతి మద్యం షాపులో ఎమ్మార్పీ కంటే పది నుండి రూ.20లు వసూళ్లు చేస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారుల కనుసన్నల్లోనే నడుస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి నెల ఒక షాపు నుంచి రూ.10వేల నుంచి రూ.20వేల వరకు లంచం రూపంలో ఉన్నతాధికారులకు చేరుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకు సంబంధించి ఒక సిబ్బందిని పెట్టుకుని వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఒంగోలు నగరంలోని రెండు షాపుల్లో జిల్లా నుంచి స్కానర్ ద్వారా షాపు వాళ్ళకు కొట్టిస్తే ఒక ఉద్యోగి అక్కడికి వెళ్లి ఆ కలెక్షన్స్ మొత్తం తీసుకుని అధికారులకు చేరవేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఎక్సైజ్ అధికారులు మద్యంషాపులపై దాడులు చేయడం లేదన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. సమయపాలన పాటించకుండా అర్ధరాత్రి వరకు దుకాణాలు తెరిచి మద్యం విక్రయిస్తున్నారు. లైసెన్సు గడువు మరో నాలుగు నెలలు మాత్రమే ఉండడంతో అదనపు ఆర్జన కోసం మరింత బరితెగిస్తున్నారు. మిగిలిన చోట్ల కూడా ఎమ్మార్పీని అధికమించి విక్రయించేందుకు ఎక్సైజ్ అధికారులతో బేరసారాలు సాగిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఒంగోలులో ఈ విషయంపై ఒప్పందం కూడా జరిగినట్లు సమాచారం. క్వాటర్ బాటిల్‌పై రూ.10లు పెంచి అమ్మేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. బెల్టు షాపులు చట్టరిత్య అంగీకారం కాదు. పోలీసు, ఎక్సైజ్ సిబ్బంది కేసులు నమోదు చేయవచ్చు. కానీ కొన్ని పరిస్థితిల్లో వారు ఏమి చేయలేకపోతున్నారు. ఉన్నతాధికరాఉల నుంచి ఏదైనా ఆగ్రహం వ్యక్తమైతే ఒకటి లేదా రెండు కేసులు నమోదు చేసి సరిపెడుతున్నారు. ఒంగోలులో 24గంటలు పర్మిట్ రూమ్‌లు, రెస్టారెంట్లు పనిచేస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. మద్యం దుకాణాల వద్ద పర్మిట్ రూమ్‌లు నిర్వహించాలంటే ఎక్సైజ్ శాఖకు సొమ్ములు చెల్లించాలి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 179 మద్యం దుకాణాలు నిర్వహిస్తుండగా వీటి అనుబంధంగా 156 చోట్ల పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇచ్చారు. వీరికి ప్రతి మూడు నెలలకు ఒక సారి రూ.2.50లక్షలు చొప్పున ఎక్సైజ్ శాఖకు ఫీజు చెల్లించాలి. ఈ మొత్తం చెల్లించకుండా సర్కారు ఆదాయానికి చిల్లు పెడుతున్నారు. అంతా కలిసి 110వాయిదా బకాయిలు ఉన్నాయి. ఈ చెల్లింపులు జరిగితే రూ.2 కోట్ల 19 లక్షలు ఆదాయం సమకూరుతుంది. ఒంగోలులో మొత్తం 39 దుకాణాలు ఉంటే 10కి పైగా దుకాణాల వారు మొదటి నుంచి చెల్లించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఏదీ ఏమైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి బెల్టు షాపుల నియంత్రణకు ఎమ్మార్పీ కన్నా ఎక్కువ అమ్ముతున్న వాటిపై కేసులు నమోదు చేయాలని జిల్లా ప్రజానీకం కోరుతుంది.

ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

**యర్రగొండపాలెం, ప్రభాతవార్త**





యర్రగొండపాలెం పట్టణంలోని కొత్తపల్లి సమీపంలో జాతీయ రహదారి-565పై ఎదురెదురుగా వస్తున్న కారు బొలెరో ఢీకొని పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా ప్రయాణిస్తున్న మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ వెంటనే తన కారును ఆపి క్షతగాత్రులను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించి సహకరించి మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను పలువురు ప్రసంశించారు.

## అద్దంకిలో ఎస్‌పి బాలు 80వ జయంతి వేడుకలు

**అద్దంకి, జూన్ 14, ప్రభాతవార్త :**

అద్దంకి పట్టణంలోని ఎస్‌పి బాలు కళాసమితి ఆధ్వర్యంలో మధురనగర్ సాయితేజ వృద్దుల ఆశ్రమంలో ఎస్‌పి బాలు 80వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్దులకు బట్టలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలు పాటలు పాడి శ్రోతలను ఆలరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పమిడి రత్న, సభ్యులు, కళాకారులు, పాల్గొన్నారు.










































6:6.qxd 6/14/2026 11:34 PM Page 1



# నూతన కమిటీకి సన్మానం



**చీరాల, జూన్ 14, ప్రభాతవార్త**

చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రౌండ్ నందు రోటరీక్లబ్ 2026-27 సంవత్సరంకు నూతనంగా నియమితులైన ప్రెసిడెంట్, తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్ని, సెక్రటరీ చందలూరి బాల వెంకటేశ్వరరావుని 7వ సారి కోశాధికారిగా నియమితులైన పోలుదాసు రామకృష్ణని, అసిస్టెంట్ గవర్నర్గా నియమితులైన డాక్టర్ ఇస్తార్ల బాబురావుని, రామోజీ ఫిల్మ్సిటీలో నేపాల్లో శిక్షణ పొంది వచ్చిన సందర్భంగా వారిని ఘనంగా సత్కరించి, ఈ సంవత్సరంలో రోటరీ క్లబ్ ద్వారా చీరాల ప్రాంత పేద ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, డాక్టర్ దేగల శ్రీనివాస్, నారాయణమూర్తి, ప్రసాద్, సురేష్, వీరాంజనేయులు, రమేష్, తిరుపతిరావు, ఉస్మాన్, దరియా సాహెబ్, ఎంఎస్ నారాయణరావు, భాస్కర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చీరాలలో పోలీసు కార్డెన్ సెర్చ్

## - 59 ద్విచక్రవాహనాలు, 9 ఆటోలు స్వాధీనం







**చీరాల, జూన్ 14, ప్రభాతవార్త**

చీరాల వన్టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని హరిప్రసాద్నగర్ ఏరియాలో పోలీసులు ఆదివారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ ఆధ్వర్యంలో నలుగురు సీఐలు, పదకొండ మంది ఎస్సైలు, 80 మంది చీరాల సబ్ డివిజన్ పోలీసు సిబ్బందితో హరిప్రసాద్ నగర్లో కార్డెన్ అండ్ సెర్చ్ చేపట్టారు. నాటుసారా, గంజాయి, ఇతర మత్తు పదార్ధాల క్రయ విక్రయాలకు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించినట్లు డీఎస్పీ మొయిన్ పేర్కొన్నారు. సరైన ధృవపత్రాలు లేని 59 ద్విచక్రవాహనాలు, 9ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా, గంజాయి వంటి మత్తు పదార్ధాల క్రయవిక్రయాలకు పాల్పడితే తీవ్రమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చీరాల డీఎస్పీ ఎండీ మొయిన్ హెచ్చరించారు. పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్, చీరాల టూటౌన్ ఇన్స్పెక్టర్ శివకుమార్, చీరాల రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఇంకొల్లు ఇన్స్పెక్టర్ రామానాయక్, చీరాల 1టౌన్, టూటౌన్, ఈపురుపాలెం, వేటపాలెం, కారంచేడు, ఇంకొల్లు, చిన్నగంజాం ఎస్సైలు, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం, 80 మంది, చీరాల సబ్ డివిజన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు విజ్ఞాన గనులు



**చీరాల, జూన్ 14, ప్రభాతవార్త**

గ్రంధాలయాలు మానవుని మేథస్సును పదును పెట్టే గనులని చీరాల శాఖ గ్రంధాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బత్తుల బ్రహ్మారెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని శాఖా గ్రంధాలయంలో ఉన్న మేథస్సును ఉపయోగించుకుని ఎక్సైజ్ ఎస్సైగా సెలెక్ట్ ట్రైనింగ్ పొందుతున్న గోలగాని మణిబాబుకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గ్రంధపాలకులు ప్రసాద్ మాట్లాడుతూ చీరాల ప్రాంతంలో దాతలకు కొదవలేదని, చదువుకున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను దాతల సహకారంతో సమకూరుస్తామని చెప్పారు. మణిబాబు గ్రంధాలయానికి పదివేల రూపాయలు విలువ చేసే పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాఠకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# యాచకులకు భోజనం ప్యాకెట్లు అందజేత



**టంగుటూరు, జూన్ 14, ప్రభాతవార్త**

టంగుటూరు మండలం ఆలకూరపాడు గ్రామానికి చెందిన కీ.శే బొమిడి సుబ్బయ్య ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని యాచకులకు,ఆసరా లేని అభాగ్యులకు,వృద్ధులకు, నిరుపేదలకు భోజనం ప్యాకెట్లు,వాటర్ బాటిల్లు యూత్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోఆదివారం పంపిణీచేశారు. ఈ కార్యక్రమం లో ఆర్గనైజేషన్ సభ్యులు దేవరపల్లి చంద్రశేఖర్, గరికముక్కల మార్క తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న నల్లమలపు



**వాగులుప్పలపాడు, జూన్ 14, ప్రభాతవార్త**

మద్దిపాడు మండలం మారెళ్ళగుంటపాలెం గ్రామంలో పార్టీ నాయకులు మందా ఆనందరావు మనుమరాలు మందా రోధే పుట్టిన రోజు వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో సీనియర్ నాయకులు నల్లమలపు కృష్ణారెడ్డి, పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు పోలినేని కోటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు కాటూరి ఆదియ్య, ఈదుమూడి గ్రామ పార్టీ అధ్యక్షులు యడవల్లి మోహనరావు, సాయిలు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన



**పామూరు, జూన్ 14, ప్రభాతవార్త**

మారుమూల ప్రాంతాల్లోని ప్రజానీకం సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని ఉద్దేశంతో మల్లిఖార్జునరెడ్డి వైద్యశాల ఆధ్వర్యంలో ప్రతి వారం ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ పాలిమేర మల్లిఖార్జునరెడ్డి తెలిపారు. ఆదివారం నాడు పామూరు మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో రమణమ్మ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. కనిగిరి పీవీఆర్ మల్లీ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన శిబిరం ద్వారా 350 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించిన డాక్టర్ పి.మల్లిఖార్జునరెడ్డి, డాక్టర్ పి.ప్రతాప్రెడ్డిలను గ్రామస్తులు అభినందించారు.

## కందుకూరు ప్రభుత్వవైద్యశాలలో రక్తదానం



**కందుకూరు జూన్ 14 ప్రభాతవార్త**

కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం కందుకూరు డిఎస్పీ సిహెచ్.వి. బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో 15 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఆర్ఎంఓ డాక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సూపరింటెండెంటు డా॥ ఇంద్రాణి ఆదేశానుసారం నిర్వహిస్తున్న ఈ శిబిరం ఆవశ్యకతను వివరించారు. రక్తదానం మహాదానం అన్నారు. రక్త నిల్వలు సంవృద్ధిగా ఉండటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో రోగుల ప్రాణాలను కాపోడొచ్చన్నారు.రక్తదాత ఆరోగ్యానికి ఎటువంటి హాని కలగదన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీను,కొండముడుసుపాలెం కల్వకురి మాధవ్తోపాటు ఆసుపత్రి సిబ్బంది అరుణ, రామారావు,సుకుమార్,ఆదామ్ తదితరులు పాల్గొన్నారు

# ఈ కెవైసీ ఉంటేనే బారత్గ్యాస్ !





**కందుకూరు జూన్ 14 ప్రభాతవార్త**

ఈకెవైసీ చేయించుకుంటేనే భారత్ గ్యాస్ సిలెండర్లు అందచేస్తామని ఆ ఏజెన్సీ నిర్వహకులు రాజునాయిక్ తెలిపారు. ఇందుకోసం సంబందిత గ్యాస్బుక్,ఆదార్ పోన్ నంబర్లుతో గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన ఆదివారం వినియోగదారులుకు సూచించారు. ఈకెవైసీ లేకపోతే బుకింగ్ నిలిచిపోతుందతని ఆయన వివరించారు.గ్యాస్ కనెక్షన్ పేరు,ఫోన్ నెంబర్ మార్చుకోవాలంటే వెంటనే తమను సంప్రదించాలని సూచించారు.

# ఓటరు జాబితా సవరణకు సహకరించండి

## - సబ్కలెక్టర్ హిమవంశీ ఐఏఎస్



**కందుకూరు జూన్ 14 ప్రభాతవార్త**

స్వచ్ఛమైన ఓటర్ల జాబితా బలమైన ప్రజాస్వామ్యానికి పునాది అవుతుందని కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ ఐఏఎస్ తెలిపారు.ఇందుకోసం భారతరాజ్యాంగం 18ఏళ్ల నిండిన ప్రతి పౌరుడికి ఓటుహక్కు కల్పించినట్లు తెలిపారు. అర్హులందరికి ఓటు హక్కు కల్పించునిమిత్తం భారత ఎన్నికలసంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఇందులోబాగంగా ఈ నెల 15 నుంచి జూలై 14వరకు పూర్తి సమాచార నిమిత్తం బిఎల్వోలు ఇంటింటికి వస్తారన్నారు.వీరికి ఖచ్చితమైన సమాచారం అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు.ఈ సందర్భంగా బిఎల్వోలు జారీచేసే ఎన్యూమరేషన్ పారంను పూర్తిచేసి,పోటోజతచేసి, ధృవీకరించి సదరు బిఎల్వోకు అందచేయాలని ఆయన సూచించారు. 21వతేదీన ముసాయిదా జాబితా ప్రకటిస్తామన్నారు.ఆగస్టు 20వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు.సెప్టెంబరు 18వరకు అభ్యంతరాలను పరిష్కరించనున్నట్లు తెలిపారు.సెప్టెంబరు 22తేదీ నాటికి ఖచ్చితమైన తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు.ఓటరు సవరణ ప్రక్రియలో 2002 ఓటరు జాబితాకు 2025 ఓటరు జాబితా మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.తద్వారా సవరణ ప్రక్రియ ఖచ్చితత్వంగానూ, సులభతరంగానూ, వేగవంతంగానూ ఉంటుందని ఆయన వివరించారు.ప్రధానంగా ఓటరు జాబితాలోని తప్పులను సరిచేయడం,డూప్లికేట్ నమోదులను,మరణించిన లేదా వలస వెళ్లిన వారి వివరాలను తొలగించడంతో అర్హులైన ఖచ్చితమైన ఓటరు జాబితా తయారు చేయనున్నట్లు సబ్కలెక్టర్ వివరించారు.పూర్తి వివరాలకు బిఎల్వోలు,ఎలెక్టోరల్ రిజస్ట్రేషన్ అధికారి లేదా అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజస్ట్రేషన్ అధికారిని సంప్రదించాలని ఆదివారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# నేడే డీఎస్పీ ఆఫీసులో గ్రీవెన్స్డే



**కందుకూరు జూన్ 14 ప్రభాతవార్త**

కందుకూరు డీఎస్పీ కార్యాలయంలో సోమవారం అనగా 15వ తేదీన గ్రీవెన్స్డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కందుకూరు డీఎస్పీ సిహెచ్వి బాలసుబ్రహ్మణ్యం ఆదివారం తెలిపారు.జిల్లా ఎస్పీ హర్షవర్ధన్రాజు ఆదేశాల మేరకు ఉదయం 10గం॥లనుంచి మద్యాహ్నం 1గం॥ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## పోలీసులకు సీసీ కెమెరాలు బహుకరణ



**ఽకందుకూరు జూన్ 14 ప్రభాతవార్త**

కందుకూరు పట్టణ పోలీసులకు ఆదివారం కందుకూరు వెల్డింగ్ షాపుల యూనియన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు బహుకరించారు. ఈమేరకు రెండు అడ్వాన్స్డ్ కెమెరాలను సీఐ అన్వర్బాషాకు షాపు నిర్వహకులు అందచేశారు. ప్రజా భద్రతలో సహకరించినందుకు సీఐ కృతజ్ఞతలు తెలిపారు.సీసీ పుటేజి నిఘావ్యవస్థ బలోపేతంకు కృషిచేస్తుందన్నారు.కందుకూరు పట్టణ ఎస్ఐ పులి శివ నాగరాజు మాట్లాడుతూ నేరాలను అరికట్టుటకు సీసీ కెమెరాలు చాలా అవసరమన్నారు,ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులతోపాటు షాపుల నిర్వహకులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సర్వేని పరిశీలించిన తహసీల్దార్ రజనీకుమారి



**ముండ్లమూరు, జూన్ 14, ప్రభాతవార్త**

మండలంలోని ఎస్ఐఆర్(ఓటర్ జాబితా సవరణ) పోలింగ్ బూత్ నంబర్ 181, 182 నందు తహసీల్దార్ రజనికుమారి ఆదివారం ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయడమైంది.ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు.పూర్తి వివరాలతో పకడ్భందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్వో పంచాయతీ కార్యదర్శి రెవెన్యూ సిబ్బంది, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఏ-1 బెల్లంకొండ విజయలక్ష్మీ నియామకం



**పొదిలి, జూన్ 14, ప్రభాతవార్త**

విజయవాడలో ఆదివారం బీఎల్ఏ-1గా బెల్లంకొండ విజయలక్ష్మీ నియమితులయ్యారు. మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గం బూత్ లెవల్ ఏజెంట్-1గా ఆమెను నియమిస్తూ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పీవీఎన్ మాదవ్ విజయవాడ రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. బీఎల్ఏ-1 అంటే దేశంలో గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు అసెంబ్లీ నియోజకవర్గం కోసం ఎన్నికల కమీషన్తో సమన్వయం చేసుకోవడానికి ఆయా పార్టీల అధ్యక్షులు నియమించిన అధికారిక వ్యక్తి బీఎల్ఏ-1గా నియమింపబడిన వ్యక్తి తప్పనిసరిగా ఈఆర్ఓ బూత్ లెవల్ ఆఫీసర్తో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. ఎన్నికల కమీషన్ నిర్వహించే అన్ని సమావేశాలు, ట్రైనింగ్ పక్రియలో పాల్గొంటారు. ఎక్కడైనా ఎన్నికల అధికారి పక్షపాతంగా వ్యవహారించిన లేదా సమాచారంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైనా వెంటనే ఆ విషయాన్ని జిల్లా, రాష్ట్ర ఎస్ఐఆర్ ట్రోలికి ఎతలియజేయాలి. బీఎల్ఏ-1 ఎస్ఐఆర్ పక్రియపై అవగాహన కల్పించడానికి బీఎల్ఏ-2లకు నియోజకవర్గంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి అయ్యేలోగా చూడడం, తమ పార్టీల తరుపున ఓటర్ల జాబితాలో ఓటర్లు మిగిలిపోకుండా కాకుండా చూసుకోవడం, దొంగ ఓట్ల సృష్టికి ప్రయత్నాలు జరగకుండా ఎటువంటి అవకతవకలు లేకుండా చూడాలి. ప్రతి మండల పార్టీ అధ్యక్షులను సంప్రదించి బీఎల్ఏ-2 నియామకాలను పూర్తి చేసి జాబితాను బీఎల్ఓ, ఈఆర్వోలకు సమర్పించాల్సి ఉంటుంది. అసెంబ్లీ నియోజవకర్గంలో కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది.

## పొదిలిలో ఉత్సాహంగా ముగిసిన ఎన్టీఆర్ క్రికెట్ సంబరాలు

### - ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కందుల

**పొదిలి, జూన్ 14, ప్రభాతవార్త**

పొదిలి పట్టణంలో గత కొన్ని రోజులుగా ఉత్కంఠభరితంగా సాగుతున్న ఎన్టీఆర్ జిల్లా స్థాయి టెన్నీస్ క్రికెట్ బాల్ టోర్నమెంట్ పోటీలు ఆదివారంతో ముగిఆయి. జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన దిగ్గజ జట్ల మధ్య జరిగిన ఈ హోరాహోరీ పోరులో, ఫైనల్ మ్యాచ్లో అద్భుత ప్రదర్శన కనపరిచిన దీక్షిత క్రికెట్ క్లబ్ ఘన విజయం సాధించిఛాంపియన్గా నిలిచింది. ఈ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేసి, విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. టోర్నిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన 4 జట్లకు భారీ నగదు పురస్కారాలను అందజేశారు. టైటిల్ గెలుచుకున్న దీక్షిత క్రికెట్ క్లబ్ జట్టుకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మీగడ ఓబుల్రెడ్డి స్పాన్సర్ చేసిన రూ.1,00,000 నగదుతో పాటు మెరుస్తున్న విజేత ట్రోఫీని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. రన్నర్గా నిలిచిన ఎల్లో ఆర్మీ జట్టు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి అందించిన గెలుచుకుంది. మూడో స్థానాన్ని కైవసం చేసుకున్న వేవికానంద కాలేజీ జట్టుకు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ అందించిన టీడీపీ ఐకాన్ స్టార్ వరికుంట్ల నిరంజన్ రూ.75000 నగదును అందుకున్నారు. గట్టి పోటీ ఇచ్చిన నాల్గువ స్థానంలో నిలిచిన ఎన్వైసీపీ జట్టు, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ రూ.50,000, మారుశెట్టి సుబ్బారావులు సంయుక్తంగా అందించిన రూ.25వేలు నగదును సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువతలో ఉన్న అసమాన క్రీడా నైపుణ్యాన్ని బయటకు తీసేందుకు ఇలాంటి భారీ టోర్నమెంట్లు దోహదపడతాయన్నారు. ఇంతటి భారీ బహుమతులతో క్రమశిక్షణతో టోర్నమెంటును విజయవంతంగా నిర్వహించిన నిర్వాహక కమిటీని ఎమ్మెల్యే కందుల ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ, టీడీపీ నాయకులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తాళ్లూరు, జూన్ 14,ప్రభాతవార్త**

మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో వెలిసిన జిల్లా లో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు,పుచ్చకాయల విజయలక్ష్మి ్మ అమ్మవారి మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు.ఆలయ అర్చకుడు ఎన్.కామేశ్వర శర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, గోత్రనామాలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు,పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాతో పాటు పలుజిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.భక్తులు పొంగళ్లు పెట్టి,జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు.ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట,నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. అమ్మవారి దర్శించుకున్న భక్తులకు ఆలయ అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు.

**భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ చైర్మన్**

సానె సురేష్,ఈవో నర్రా నారాయణరెడ్డి, ఆర్ఏ కాటూరి ప్రసాదు,సిబ్బంది పర్యవేక్షించారు. అలాగే ఆలయ అన్నదాన సత్రానికి అవసరమైన వంట పాత్రలను కురిచేడుకు చెందిన తోమ్మండ్ర వెంకట సుబ్రహ్మణ్యం , విజయలక్ష్మి దంపతులు బహుకరించారు.

## ఎయిడెడ్ సర్దుబాటుపై 15న డీఈఓ సమీక్ష సమావేశం

**సింగరాయకొండ, జూన్ 14, ప్రభాతవార్త**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి ఈ నెల 15వ తేదీన జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించనున్నారు. జిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న 129 ఎయిడెడ్ పాఠశాలల వివరాలతో పాటు విద్యార్థులు లేని 12 పాఠశాలల్లో పనిచేస్తున్న 37 మంది ఉపాధ్యాయుల సమాచారం సేకరించాలని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక ఆదేశాలు జారీ చేశారు.కనిగిరిలో ప్రభుత్వంలో విలీనమైన అరుణశ్రీ జీఎంసీ, ఎల్ఎంకే ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలలో పనిచేస్తున్న 20 మంది ఉపాధ్యాయులతో పాటు ప్రతి పాఠశాలలోని సర్ప్లస్ ఉపాధ్యాయుల జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు ఈ నెల 15న ఉదయం 10 గంటలకు డీఈఓ కార్యాలయంలో హాజరుకావాలని ఆదేశించారు.జిల్లా స్థాయిలో ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా రూపొందించి, క్యాడర్ ప్రాతిపదికన నియోజకవర్గాల వారీగా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షుడు కోడూరి వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి సీహెచ్ ప్రభాకర్ రెడ్డి ఆదివారం పత్రికా ప్రకటనలో కోరారు.

# ఎమర్జెన్సీ ల్యాండింగ్ స్ట్రిప్పై కారు ప్రమాదం

## - నలుగురుకు స్వల్ప గాయాలు - ఓ మహిళకు తీవ్ర గాయాలు





**సింగరాయకొండ, జూన్ 14, ప్రభాతవార్త**

మండల పరిధిలోని జాతీయ రహదారిపై ఉన్న ఎమర్జెన్సీ ల్యాండింగ్ స్ట్రిప్ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ తీవ్రంగా గాయపడింది.పోలీసులు తెలిపిన వివరాలు మేరకు చెన్నై నుంచి విజయవాడకు కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు మార్గమధ్యలో సింగరాయకొండ జాతీయ రహదారి పై ఉన్న ఎమర్జెన్సీ ల్యాండింగ్ స్ట్రిప్ సమీపంలోని కుంభకోణం కాఫీ షాప్ వద్దకు చేరుకోగా, కారు అదుపుతప్పి రోడ్డుమధ్యలో ఉన్న సిమెంట్ దిమ్మను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురులో గోమతి అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న హైవే పోలీసులు, సింగరాయకొండ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం గాయపడిన మహిళను హైవే అంబులెన్స్లో సింగరాయకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న ఎస్ఐ సుదీర్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలగలేదని పోలీసులు వెల్లడించారు.

# స్థల వివాదంలో వ్యక్తిపై గొడ్డలితో దాడి

## - వ్యక్తి మృతి, నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**పుల్లలచెరువు, జూన్ 14 ప్రభాతవార్త**

స్థల వివాదంలో వ్యక్తిపై గొడ్డలితో దాడి చేసి హత్య చేసిన సంఘటన మండలంలోని శతకోడు గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. యర్రగొండపాలెం సిఐ అజయ్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం, గుంటూరు జిల్లా తాడేపల్లి మండలానికి చెందిన మొలబంటి రవికుమార్ (52) కొన్నేళ్ల క్రితం శతకోడు గ్రామానికి చెందిన వరికూటి చిన్న పోలిరెడ్డి భూమి విక్రయ వ్యవహారంలో మధ్యవర్తిగా వ్యవహరించాడు. సుమారు 67 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి సంబంధించి జరిగిన ఆర్థిక లావాదేవీలు, అలాగే భూమికి వెళ్లే దారి విషయంలో వివాదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో రవికుమార్పైనే అన్ని సమస్యలకు కారణమని భావించిన చిన్న పోలిరెడ్డి అతనిపై కక్ష పెంచుకున్నాడు. ఈ నెల 10న దారి కొలతల విషయమై మాట్లాడుకోవాలని ఫోన్ చేసి రవికుమార్ను శతకోడు గ్రామ శివారుకు రప్పించాడు. అక్కడ ముందుగానే యాకసిరి మల్లయ్యను గొడ్డలితో సిద్ధంగా ఉంచినట్లు పోలీసులు తెలిపారు. మధ్యాహ్నం సమయంలో భూమి వద్ద జరిగిన చర్చలో రూ.6 లక్షల డబ్బులు, దారి సమస్య అంశాలపై మరోసారి వాగ్వాదం జరిగింది. అనంతరం రవికుమార్ అక్కడి నుంచి వెళ్లిపోతుండగా, నిందితులు అతన్ని వెంబడించారు. ఈ క్రమంలో యాకసిరి మల్లయ్య వద్ద ఉన్న గొడ్డలిని తీసుకున్న చిన్న పోలిరెడ్డి రవికుమార్పై వెనుక నుంచి దాడి చేశాడు. మెడపై బలంగా గొడ్డలితో నరకడంతో రవికుమార్ అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. హత్య అనంతరం నిందితులు ఉపయోగించిన గొడ్డలి, ఇతర ఆధారాలను సమీపంలోని చెట్ల పొదల్లో దాచిపెట్టి పరారయ్యారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పుల్లలచెరువు పోలీస్స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు పర్యవేక్షణలో, యర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్ నాయకత్వంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. సంఘటన స్థల పరిశీలన, సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాల సేకరణతో పాటు పలు కోణాల్లో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుల కదలికలను గుర్తించారు. ఈ నెల 14న పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామ సమీపంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ఇటుక బట్టీ సమీపంలో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కేసును వేగంగా ఛేదించిన యర్రగొండపాలెం సీఐ అజయ్ కుమార్, పుల్లలచెరువు ఎస్సై సాంబశివరావు, పోలీసు సిబ్బందిని ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించారు.

## హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి చేరుకున్న హోంగార్డు ఓబులేష్ మృతదేహం

### - విషాదంలో నల్లగట్ల గ్రామం



**గిద్దలూరు, జూన్ 14, ప్రభాతవార్త**

హైదరాబాద్లోని ఫిల్మ్నగర్ పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన డి ఓబులేష్ (39) మృతదేహం ఆదివారం స్వగ్రామమైన మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం నల్లగట్ల గ్రామానికి చేరుకుంది. మృతదేహం గ్రామానికి చేరుకున్న వెంటనే కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భౌతికకాయానికి నివాళులర్పించారు. ఓబులేష్ను కడసారి చూసేందుకు గ్రామ ప్రజలు భారీగా తరలిరావడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. భార్య రోజా, కుమారులు సాత్విక్ (11), మరో కుమారుడు (8) తండ్రి మృతదేహాన్ని చూసి బోరున విలపించడం హృదయ విదారకంగా మారింది. వారి రోదనలు అక్కడున్న వారందరినీ కంటతడి పెట్టించాయి. 2007 బ్యాచ్కు చెందిన ఓబులేష్ సేవలను స్మరించుకుంటూ సహచర పోలీసులు, స్నేహితులు, గ్రామ పెద్దలు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం నల్లగట్ల గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# మొక్కు తీర్చిన దేవరపల్లి నేతలు - ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం

**మార్టూరు, జూన్ 14, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అత్యధిక మెజార్టీతో విజయం సాధించాలని ఎన్నికల సమయంలో గ్రామ దేవతలకు చేసిన మొక్కును దేవరపల్లి గ్రామస్తులు ఆదివారం ఘనంగా తీర్చుకున్నారు.గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు కొమ్మలపాటి సురేష్ కుటుంబ సభ్యులు నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి సంబరాల నడుమ సాగింది.గ్రామ ఆరాధ్య దేవతలైన శ్రీ అద్దంకమ్మ తల్లి, పోలేరమ్మ తల్లి ఆలయాల్లోప్రత్యేక మహోత్సవాలు నిర్వహించగా, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, గ్రామాభివృద్ధి, రైతాంగ సంక్షేమం కోసం ప్రార్ధనలు చేశారు. మొక్కుబడి చెల్లింపు సందర్భంగా దేవరపల్లి గ్రామం పండుగ వాతావరణాన్ని తలపించింది. గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో బోనాలు, హారతులతో స్వాగతం పలుకగా, యువకులు కోలాటం,తీన్మార్ నృత్యాలతో సందడి చేశారు. డప్పుల మోతలు, మంగళ వాయిద్యాల మధ్య ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం ఏర్పడటం, ఏలూరి సాంబశివరావు ఘన విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఎన్నికల ముందు గ్రామదేవతలకు చేసిన మొక్కు నెరవేరడంతో సామూహికంగా మొక్కుబడి చెల్లించడం తమ ఆనవాయితీ అని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి గ్రామంలోని ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూయోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రానికి రోల్ మోడల్గా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలోమండల నాయకులు షేక్ శంషుద్దీన్,కొల్లా శ్రీనివాసరావు,కోడూరి శేష బ్రహ్మాచారి, ఆకుల శ్రీను, వెంకట స్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు కాపు రవిచంద్ర, కోరిటాల సురేష్,గునుగుంట్ల నాగేశ్వరరావు, కొమ్మాలపాటి రామకృష్ణ, పుల్లెల సుబ్బారావు,





నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామమంతా ఒకే కుటుంబంలా కలిసి నిర్వహించిన ఈ మహోత్సవం దేవరపల్లిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

7:7.qxd 6/14/2026 11:36 PM Page 1





# మార్కాపురం వార్త

## పీఆర్సీ వెంటనే ప్రకటించాలి.. 30 ఐఆర్ ఇవ్వాలి

### - మార్కాపురంలో ఏపీ ఉపాధ్యాయ సంఘం డిమాండ్



**మార్కాపురం, జూన్ 14, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పీఆర్సీని ప్రకటించి, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మార్కాపురంలోని సాయి చైతన్య హైస్కూల్లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం మార్కాపురం జిల్లా అభ్యాస వర్గ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు కే శంకర్రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంఘటన కార్యదర్శి శ్రావణ్ కుమార్, ప్రకాశం జిల్లా అధ్యక్షుడు దిలీప్, జిల్లా కోశాధికారి బివి గుణ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జివి సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. 2003 డీఎస్సీ ద్వారా నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2010కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం సంఘం బలోపేతం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయ ప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తర్లపాడు మండలంలో మండల విద్యాశాఖ అధికారి-2గా సేవలందించి పదవీ విరమణ పొందిన అచ్యుత సుబ్బారావును సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. విద్యా రంగానికి ఆయన అందించిన సేవలను కొనియాడుతూ శాలువా, జ్ఞాపికతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగని శ్రీనివాసులు, జిల్లా కోశాధికారి రమణయ్య, జిల్లా సంఘటన కార్యదర్శి విశ్వేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేంద్రుడు, సుబ్రమణ్యం, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకృష్ణ, మార్కాపురం మున్సిపాలిటీ నుంచి అల్లూరయ్య, పుల్లలచెరువు మండలం నుంచి రమణయ్య, కొనకనమిట్ల మండలం నుంచి బుర్రి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరానికి విశేష స్పందన



**కంభం, జూన్ 14, ప్రభాతవార్త**

ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని కంభం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో పలువురు యువకులు,వైద్య సిబ్బంది స్వచ్ఛందంగా రక్తం దాన శిబిరానికి విశేష స్పందన లభించింది. రక్తదాన శిబిరంలో పలువురు యువకులు, వైద్యశాల సిబ్బంది పాల్గొని స్వచ్ఛంధంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులను, వైద్యశాల సిబ్బందిని వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ శిరీష ప్రియదర్శిని అభినందనలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ఆపదలో ఉన్నవారికి మీరు దానం చేసిన రక్తం ఉపయోగపడడమే గాక వారి ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. కంభం వైద్యశాలలో ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో సుమారు 40 మందికి పైగా యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సూపరిండెంట్‌తో పాటు రక్తనిధి కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రజ్ఞా దీపిక, డాక్టర్ శివకృష్ణా రెడ్డి, డాక్టర్ బిసి బాలాజీ, డాక్టర్ ఫణి, కిషోర్, డాక్టర్ నస్రీన్, హెడ్ ఎలిజబెత్, ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్ కృష్ణ నాయక్,ఫార్మాసిస్టు రాజు, మార్కాపురం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయితత్వాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి

### - జూలై 5న 10 వేల మంది భక్తులతో సాయి భక్త మహాసమ్మేళనం

### - గోపాలుని హరిహరరావు



**మార్కాపురం, జూన్ 14, ప్రభాతవార్త**

మార్కాపురంలోని నెహ్రూ బజార్లో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో ఆదివారం మార్కాపురం జిల్లా శ్రీ షిర్డీ సాయిబాబా మందిరాల కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి గోపాలుని హరిహరరావు అధ్యక్షత వహించగా, జిల్లాలోని సుమారు 38 సాయి మందిరాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపాలుని హరిహరరావు మాట్లాడుతూ సాయితత్వాన్ని ప్రజల్లో మరింత విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సాయి సూక్తులను ప్రజల జీవితాల్లో ఆచరణలోకి తీసుకురావడంతో పాటు సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. షిర్డీ సాయిబాబాపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారాలను ఖండిస్తూ, అలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కమిటీ సభ్యుడు దేవకీ సుబ్రహ్మణ్యం కోరారు.సమావేశంలో కీలక నిర్ణయంగా, మార్కాపురం జిల్లా సాయి మందిరాల ఆధ్వర్యంలో జూలై 5వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఎస్‌వీకేపీ కళాశాల మైదానంలో సుమారు 10 వేల మంది భక్తులతో "షిర్డీ సాయిబాబా భక్త మహాసమ్మేళనం" నిర్వహించాలని తీర్మానించారు.ఈ మహాసమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను సమావేశంలో ఆవిష్కరించారు. అనంతరం మార్కాపురం జిల్లా షిర్డీ సాయిబాబా మందిరాల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా గోపాలుని హరిహరరావు (మార్కాపురం), ప్రధాన కార్యదర్శిగా దేవకీ సుబ్రహ్మణ్యం (కనిగిరి), కోశాధికారిగా వసంతరావు (పామూరు) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నాగమల్లికార్జునరావు (తర్లుపాడు), రజనీకుమార్ (మార్కాపురం), వెంకటేశ్వర్లు (వై.పాలెం) ఎంపికయ్యారు. సహాయ కార్యదర్శులుగా రాజా (పొదిలి), లక్ష్మీదేవి (పెద్ద దోర్నాల), కిరణ్‌కుమార్‌రెడ్డి (అర్ధవీడు) ఎన్నికయ్యారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా మందిరాల కమిటీ సభ్యులను మార్కాపురం శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం అధ్యక్షుడు పేరం సత్యనారాయణ అభినందించారు. మందిర కోశాధికారి పీఎల్‌ఎన్‌వీ నాగరాజు వందన సమర్పణ చేయగా, అనంతరం అన్నదాన కార్యక్రమంతో సమావేశం ముగిసింది.

## జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**మార్కాపురం, జూన్ 14, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్ ఎలియా, ప్రధాన కార్యదర్శిగా వి సోల్మన్ ఫెలిక్స్, కోశాధికారిగా ఆర్ సంజీవ్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా డి సునీల్ బాబు, సంయుక్త కార్యదర్శిగా జి.సుబ్బారెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. కార్యవర్గ సభ్యులుగా పి కిరణ్ బాబు, బి. కిరణ్‌రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మార్కాపురం జిల్లాలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించడంతో పాటు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.క్రీడాకారుల సంక్షేమం, యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు రాణించేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నూతన కమిటీ వెల్లడించింది. నూతన కమిటీ సభ్యులకు పలువురు క్రీడా ప్రేమికులు, సంఘ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## 27న క్రిష్ణంశెట్టిపల్లె గ్రామంలో ముఖ్యమంత్రి బారీ బహిరంగ సభ

### - సిఎం సభకు స్థల పరిశీలన చేసిన కలెక్టర్ విజయ సునీత



**గిద్దలూరు, జూన్ 14 ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా పరిధిలోని గిద్దలూరు మండలం కృష్ణంశెట్టి పల్లె గ్రామంలో ఈ నెల 27వ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగ సభ ఏర్పాట్లలో భాగంగా జిల్లా కలెక్టర్ విజయసునీత, జిల్లా అధికార యంత్రాంగం సభా స్థలాన్ని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సభా వేదిక ఏర్పాటు, ప్రజల కోసం కల్పించాల్సిన సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సభను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఈ స్థల పరిశీలన కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు శాఖ ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో 34 కుటుంబాలు చేరిక

**మార్కాపురం, జూన్ 14, ప్రభాతవార్త**

మార్కాపురం మండలం జమ్మనపల్లి గ్రామానికి చెందిన 34 కుటుంబాలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు డా. షేక్ మహబూబ్ వలి సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయా కుటుంబాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డా. షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ విధానాలపై విశ్వాసంతో ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని, ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. పార్టీలో చేరిన కుటుంబ సభ్యులకు ఆయన స్వాగతం పలికి, పార్టీ అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని కోరారు. రానున్న రోజుల్లో గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువజన నాయకులు పాల్గొన్నారు. పార్టీలో చేరిన కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.



## నేడు కూటమి ప్రభుత్వ 'రెండేళ్ల నమ్మకం

### - అభివృద్ధి సంక్షేమం' విజయోత్సవ సభ

**టంగుటూరు, జూన్ 14, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు టంగుటూరులో రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి సంక్షేమం విజయోత్సవ సభ నిర్వహించడం జరుగుతుందని దామచర్ల సత్య కార్యాలయ ప్రతినిధి తెలిపారు. టంగుటూరులోని లక్ష్మీ శ్రీనివాస్ కళ్యాణ మండపం నందు ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిస్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్, జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, కొండపి నియోజకవర్గ పరిశీలకురాలు డాక్టర్ పారి చందన స్రవంతి పాల్గొంటారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## యోగ సాధనతో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం

### - జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత - యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

### - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

**మార్కాపురం, జూన్ 14, ప్రభాతవార్త**

ప్రతిరోజు యోగ సాధన చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత పేర్కొన్నారు. ఆదివారం మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన థిమాటిక్ యోగ కార్యక్రమంలో వారు పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు, వివిధ శాఖల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ముందుగా యోగ గురువులు సూచించిన విధంగా గంటపాటు యోగాసనాలు నిర్వహించి శారీరక, మానసిక ఉల్లాసాన్ని పొందారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ యోగ మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి అద్భుతమైన సాధనమని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగ ప్రాముఖ్యతను తెలుసుకొని నిత్యం సాధన చేయాలని సూచించారు. యోగ ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిరోజూ కనీసం గంటపాటు యోగ సాధన చేయడం ద్వారా ఆరోగ్యాన్ని, ఆయుష్షును పెంపొందించుకోవచ్చని తెలిపారు. యోగ ద్వారా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, డీఎస్పీ నాగరాజు, డీఆర్‌డీఏ పీడీ శివనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి అధికారి బాలాజీ నాయక్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, డీఎల్‌డీఓ బాలు నాయక్, బేజెపి జిల్లా అధ్యక్షుడు పి వి కృష్ణారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## కాళికామాత అలంకారంలో శ్రీ కోటా సత్యమాంబ దేవి అమ్మవారు దర్శనం



**కంభం, జూన్ 14 ప్రభాతవార్త**

కంభం పట్టణంలో వెలిసిన సర్వ మతాల ఆరాధ్య దైవం శ్రీ కోటా సత్యమాంబ దేవి అమ్మవారు ఆదివారం అమవాస్య సందర్భంగా శ్రీ కాళికామాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యల తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి నైవేద్యంగా పొంగళ్ళు, గుమ్మడికాయలు, సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం



**మార్టూరు, జూన్ 14, ప్రభాతవార్త**

బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ హైదరాబాద్ వారిచే అమరావతి సేవ ట్రస్టు ఒంగోలు, రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో సహకారంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం బల్లికురవ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా మెడికల్ క్యాంపు డాక్టర్ రవి శంకర్, డాక్టర్ శ్రీజ, డాక్టర్ సరిత, డాక్టర్ గిరీష్, మేనేజర్ లక్ష్మణన ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్త్రీలు 82 మంది పురుషులు 60 మంది పరీక్షలు జరపగా డాక్టర్లు ఎలాంటి కేసులు లేవని నిర్ధారణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రోటరీ 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ నామిని 2028-29 కేఎస్ఆర్‌కే ప్రసాద్ మండల తెలుగుదేశం నాయకులు మల్లినీడి గోవిందరావు, గుంటుపల్లి ఎంపీటీసీ దూళిపాళ్ల శ్రావణి పున్నారావు, దూళిపాళ్ల ఆదిశేషయ్య, అమరావతి సేవా ట్రస్టు నిర్వాహకులు దుగ్గినేని వెంకట్రావు పావులూరి బాపయ్య, రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, మాజీ అధ్యక్షులు జాష్టి సాంబశివరావు, తాళ్లూరి సాంబశివరావు, దొడ్డ రమేష్‌బాబు, రొటేరియన్స్ కొర్రపాటి సుబ్రహ్మణ్యం, కాకోలు వెంకటేశ్వర్లు, గరిమిడి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లకు, అక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన సదుపాయాలు, మంచినీళ్లు, టీ, స్నాక్స్ ఏర్పాటు చేశారు.

## 16న ఖాజా నాయబ్ రసూల్ స్వామి ఉరుసు మహోత్సవం



**రాచర్ల, జూన్ 14, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రాచర్లలో ఈ నెల 16వ తేదీ మంగళవారం శ్రీశ్రీఖాజా నాయబ్ రసూల్ స్వామి ఉరుసు మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని దర్గా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉరుసుమహోత్సవ కార్యక్రమం లో భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు. కార్యక్రమం విజయవంతానికి ప్రజలందరూ సహకరించాలని దర్గా కమిటీ సభ్యులుకోరారు.ఉరుసు సందర్భంగా దర్గాలోఅన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కారు, బొలెరో వాహనం ఢీ.. ఒకరు మృతి


### - 22 మందికి గాయాలు. ఇద్దరి పరిస్థితి విషమం



**యర్రగొండపాలెం, జూన్ 14, ప్రభాతవార్త**

యర్రగొండపాలెం పట్టణం దాపులోని కొత్తపల్లె గ్రామం సమీపంలో మార్కాపురం రోడ్డు జాతీయ రహదారి 565పై ఆదివారం సాయంత్రం రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో వాహనంలో ఉన్న 23 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒక మహిళ చనిపోయింది. ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు108 వాహనం ద్వారా సమీప బాధితులను ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బొలెరో వాహనంలో వచ్చిన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం దుబ్బతండా గ్రామానికి చెందిన వారు శుక్రవారం రాత్రి పుల్లలచెరువు మండలం నరజాముల తండా గ్రామ సమీపాన గల మంత్రు స్వామి దేవాలయం వద్దకు వచ్చి మొక్కుబడిని తీర్చుకొని అక్కడి నుండి శ్రీశైలానికి వెళ్తూ ఉండగా వారికి ఎదురుగా పల్నాడు జిల్లా మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వారు కారులో తిరుపతి నుండి మాచర్ల బయలుదేరి వస్తున్నారు. ఈ రెండు వాహనాలు యర్రగొండపాలెం వద్ద ఢీకొనడం వలన ఈ ప్రమాదం జరిగింది. కారులో ఉన్న ఆరుగురిలో వెంకటరమణ(50) మృతి చెందింది. కారులోని మరో ఇద్దరు భార్యభర్తలు తీవ్ర గాయాలతో బయట పడ్డారు. వారి పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టనున్నట్లు ఎస్సై దేవకుమార్ తెలిపారు.

## కల్వరి అగాపే చర్చిలో భక్తిశ్రద్ధలతో అభిషేక అమావాస్య ఉపవాస ఆరాధన



**యర్రగొండపాలెం, జూన్ 13, ప్రభాతవార్త**

ఉపవాస ప్రార్ధనలు విశ్వాసుల ఆత్మీయ జీవితాలను బలపరుస్తాయని, ప్రతి విశ్వాసి అమావాస్య ఆరాధనలో పాల్గొంటే దేవుని దీవెనలు లభిస్తాయని కల్వరి అగాపే ట్రైబల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాస్టర్ జి.ఇస్రాయిల్ ప్రభోదించారు. యర్రగొండపాలెం చెర్లోతండా కల్వరి అగాపే ట్రైబల్ ఫౌండేషన్ చర్చిలో అభిషేక అమావాస్య ఉపవాస ఆరాధన మహోత్సవం ఆదివారం ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ ప్రత్యేక ఆరాధనలో విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్ధనలు, స్తుతులు, ఆరాధనలతో దేవుని సన్నిధిని అనుభవించారు. దైవ సేవకులు జి.ఇస్రాయెల్ మాట్లాడుతూ ఇశ్రాయేలీయులు అమావాస్య రోజున యోహోవాకు ప్రత్యేక బలులు అర్పించి భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు చేసి ఆరాధించి ఆశీర్వదించబడ్డారని వివరించారు. ఉపవాస ప్రార్ధన విశ్వాసుల ఆత్మీయ జీవితాన్ని బలపరుస్తుందని దేవుని చిత్తాన్ని గ్రహించడానికి ఉపవాసం ఒక శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. కుటుంబాలు, దేశం శాంతి, సాతాను శక్తుల పతనం కోసం ప్రార్ధనలు జరిపారు. రోగుల కొరకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పాస్టర్ జి.ఇస్రాయెల్ ప్రార్ధనలో ఏకీభవించిన విశ్వాసులు తమ జీవితాల్లో దేవుని ఆశీర్వాదాలు, కృపలు మరింతగా అనుభవించాలని ప్రార్ధించారు. దైవజనులు ఇస్రాయెల్ ప్రార్ధనలో విశ్వాసులు ఆత్మీయ ప్రోత్సాహం పొందారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ పాస్టర్ల సంఘం అధ్యక్షుడు చేదురి లక్ష్మయ్య పాల్గొన్నారు. ప్రార్ధనల అనంతరం ఒకరికొకరు వందనాలు తెలుపుకుని పాస్టర్ ఇస్రాయెల్ ఏర్పాటు చేసిన ప్రేమ విందులో పాల్గొన్నారు.

## మంత్రాలు మర్మాలు.. బూడిదతో కప్పుకున్న శరీరాలు

### - శ్రీశైలం అడవుల్లో నాగ సాధువుల అదృశ్య జీవితం



**పెద్దదోర్నాల, జూన్ 14, ప్రభాతవార్త**

శ్రీశైల క్షేత్రం ఆధ్యాత్మికతకు పురాతన సాంప్రదాయాలకు పేరుగాంచింది. ఈ పవిత్ర క్షేత్రానికి వచ్చే భక్తులలో చాలా మందికి నాగ సాధువుల గురించి ఆసక్తి, ఆశ్చర్యం కలుగుతుంటాయి. శరీరమంతా బూడిదతో కప్పుకొని సాధారణ ప్రపంచానికి దూరంగా జీవించే నాగ సాధువులు అనేక అదృశ్య, రహస్యాలకు ప్రతీకగా కనిపిస్తారు. హిందూ సన్యాస సాంప్రదాయాలలో భాగమైన నాగ సాధువులు భౌతిక సుఖాలను త్యజించి కఠోర తపస్సు, ధ్యానము యోగ సాధనకు తమ జీవితాన్ని అంకింతం చేస్తారు. వారు శరీరంపై ధరించే బూడిదను వైరాగ్యానికి శాశ్వత సత్యానికి ప్రతీకగా భావిస్తారు. జనన మరణాలు అనివార్యమని,శరీరం చివరికి బూడిదగా మారుతుందనే సందేశాన్ని అది సూచిస్తుందని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు. శ్రీశైలంలోని అడవి ప్రాంతాలు, కొండ గుహాలు, ఏకాంత ప్రదేశాల్లో కొందరు నాగసాధవులు తపస్సు చేస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. అయితే వీరి నివాసాలు, జీవన విధానం గురించి స్పష్టమైన సమాచారం చాలా అరుదుగా బయటకు వస్తుంది. సాధారణంగా ప్రజలకు దూరంగా ఉండే వీరు ప్రత్యేక ఆధ్యాత్మిక సందర్భాలలో మాత్రమే దర్శనం ఇస్తారని విశ్వసిస్తారు. మహాశివరాత్రి వంటి పర్వదినాల సమయంలో కొందరు నాగసాధవులు దర్శనం ఇవ్వడం భక్తుల్లో విశేష ఆసక్తిని కలిగిస్తుంది. వారి ఆశీర్వాదం పొందడం భక్తులు అదృష్టంగా భావిస్తారు. నాగ సాధువుల చుట్టూ అనేక కథనాలు, పురాణాలు, విశ్వాసాలు ప్రచారంలో ఉన్నప్పటికి, వారి ప్రధాన లక్ష్యం ఆత్మ సాక్షాత్కారం, భగవంతుని సాధన ,ప్రపంచ బంధనాల నుండి విముక్తి పొందడమేనని ఆధ్యాత్మిక పండితులు పేర్కొంటున్నారు. శ్రీశైలం అర్యణ్యం నడుమ, శివ తత్వాన్ని ఆరాధిస్తూ సాగుతున్న నాగసాధువుల జీవనం నేటికి భక్తుల్లో ఆశ్చర్యాన్ని, భక్తిని, ఆధ్యాత్మిక జిజ్ఞాసను రేకెత్తిస్తూనే ఉంది. వారి మర్మమైన జీవనశైలి శ్రీశైల మహిమలో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోయింది.

## డిజిటల్ నర్స్ సెంటర్ ఏర్పాట్లను వేగవంతం చేయండి

### - జిల్లా కలెక్టర్ విజయ సునీత

**గిద్దలూరు, జూన్ 14 ప్రభాతవార్త**

గిద్దలూరు మండలంలోని కృష్ణ శెట్టిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిజిటల్ నర్స్ సెంటర్ ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత వైద్యాధికారులను ఆదేశించారు. ఈనెల చివరి వారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్కడ సంజీవిని పథకంలో భాగంగా డిజిటల్ నర్స్ సెంటర్ ప్రారంభించునున్న నేపథ్యంలో ఆదివారం ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో చేయాల్సిన మరమ్మత్తులు, ఐటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి వసతుల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా సంజీవిని పథకానికి సంబంధించి రిజిస్ట్రేషన్ల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సభా స్థలాన్ని ఎక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుందనే విషయాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, మాకు అర్థం ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, డీఎస్పీ నాగరాజు, జిల్లా మలేరియా అధికారి కే రాహుల్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్డీఏ రెండేళ్ల విజయోత్సవ సభకు భారీ ఏర్పాట్లు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా జూన్ 18న ఉదయం 10 గంటలకు ఒంగోలు లోని ఎస్‌జీవీఎస్ (గుత్తా వెంకట సుబ్బయ్య) కళ్యాణ



మండపంలో విజయోత్సవ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. జిల్లా టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, చైర్మన్లు, ఎంపీతో పాటు రాష్ట్ర మంత్రివర్గానికి చెందిన ముగ్గురు మంత్రులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. జూన్ 17న మార్కాపురం మార్కెట్ యార్డులో "జలహారతి జలధార" కార్యక్రమంతో పాటు ప్రతి ఎకరాకు నీరు అందించే లక్ష్యంపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రకాశం జిల్లాలో భూగర్భ జలాల పెంపునకు జలహారతిజలధార కార్యక్రమం దోహదపడుతుందని, రైతులు, గ్రామస్తులు స్వచ్ఛందంగా చెరువుల పూడికతీత, కాలువల శుభ్రత పనుల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టును ప్రభుత్వం వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటోందని, కాలువల లైనింగ్ కోసం రూ.574 కోట్లు, నిర్వాసితుల పునరావాసం కోసం రూ. 1000 కోట్లు కేటాయించిందన్నారు. మార్కాపురం, గిద్దలూరు, ఎర్రగొండపాలెం, బద్వేల్, ఉదయగిరి ప్రాంతాలకు భవిష్యత్తులో నీరు అందించేలా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు అనుమతులు లభించాయని, నడికుడిశ్రీకాళహస్తి రైల్వే మార్గానికి రాష్ట్రం తన వాటా నిధులు చెల్లించిందని చెప్పారు. రాష్ట్ర రహదారులపై గుంతల్లో 80 శాతం వరకు మరమ్మతులు పూర్తయ్యాయని, బెంగళూరు-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే నవంబరులో జాతికి అంకితం చేసే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. జిల్లాలో త్వరలో ఐఐటీ కేంద్రం ఏర్పాటు కానుందని తెలిపారు. కాణిగిరి ప్రాంతానికి రైల్వే అనుసంధానం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసిందన్నారు. సాగు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సంరక్షణ కార్యక్రమాలను ప్రజా ఉద్యమంగా మార్చుతున్నామని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం జిల్లాలో వ్యవసాయ రంగానికి కొత్త ఊపు వస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పారదర్శక పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాకు తీసుకురానున్నామని వెల్లడించారు. ఈ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు.













### బల్లికురవలో నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన

**బల్లికురవ, ప్రభాతవార్త**



రాష్ట్ర, ఇంధన శాఖా మంత్రి గొట్టి పాటి రవికుమార్ నేడు బల్లికురవ మం డలంలో పర్యటించను న్నారు. ఉదయం 10:00 గంటలకు నరసరావుపేట లోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించ బోయే "కూటమి రెండేళ్ల పాలన" విజయోత్సవ బహిరంగ సభలో పాల్గొం టారు. అనంతరం కొప్పెర పాలెం, మల్లా యపాలెం గ్రామంలో సైకిళ్ల పంపిణీ, పీఎం సూర్య ఘర్ ఉచిత సోలార్ పథకం కార్య క్రమంలో పాల్గొంటారు.




## ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు మృతి



**బల్లికురవ జూన్ 14( ప్రభాతవార్త)**

బల్లికురవ కొమ్మలపాడు రహదారిలో, మండలంలోని చెన్నుపల్లి చెరువు మూలమలుపు వాయు లింగేశ్వరుని ఆలయం సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు దుర్మరణం చెందాడు. చెన్నుపల్లి గ్రామానికి చెందిన గుంటుపల్లి రాముడు(60) ఆదివారం మధ్యాహ్నం సంతమాగులూరు మండలం మక్కినవారిపాలెం గ్రామంలో జరుగుతున్న కొలుపుల మహోత్సవానికి హాజరై మూడున్నర గంటల ప్రాంతంలో స్నేహితులతో కలిసి తిరుగు ప్రయాణమయ్యాడు. చెరువు సమీపంలోని మూలమలుపు వద్ద బైక్ అదుపు తప్పి కింద పడిపోయాడు. వెంటనే 108కు సమాచారం అందించారు. ఈఎంటి సురేఖ, పైలెట్ హరిప్రసాదులు సంఘటనా స్థలానికి చేరే క్రమంలో ఎదురు తీసుకు వస్తున్న రాముడిని పరీక్షించి మరణించినట్లు ధృవీకరించారు. రాముడికి భార్య భూలక్ష్మి, ఒక కుమారుడు ,కుమార్తె ఉన్నారు. కుమార్తెకు వివాహం కాగా, కుమారుడు చదువుకుంటున్నాడు. భార్య భూలక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మిడ్‌వెస్ట్ క్వారీప్రమాదంలో కార్మికుడు మృతి

- కార్మిక కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన గ్రానైట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**చీమకుర్తి, జూన్ 14, ప్రభాతవార్త**



చీమకుర్తి మండల పరిధిలోని మిడ్ వెస్ట్ గ్రానైట్ క్వారీలో ఆదివారం జరిగిన ప్రమాదంలో ఎన్జీ వెంకటేశం(54) అక్కడికక్కడే మరణించాడు. గ్రానైట్ రాళ్లను ఎత్తే వీల్ లోడర్ వస్తుండగా ప్రమాదవశాత్తు జాకీ కార్మికుడైన వెంకటేశం దాని కింద పడిపోయాడు. శరీరం ఛిద్రమై అక్కడికక్కడే చనిపోయాడు. ఈయన హైదరాబాద్ రామంతపూర్ కు చెందిన వ్యక్తిగా తెలుస్తోంది. చీమకుర్తి సీఐ దాసరి ప్రసాద్ సంఘటనస్థలికి వెళ్లి పరిశీలించారు. గ్రానైట్ యాజమాన్యం నిబంధనలు పాటించకుండా, లాభాలే పరమావధిగా కార్మికులతో పని చేయించుకుంటుంది. నిరంతరం ప్రమాదాలు జరుగుతున్న మైనింగ్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికంగా విమర్శలు వస్తున్నాయి. మైనింగ్ అధికారులు నిబంధనలు పాటించని యాజమాన్యంపై చర్యలు తీసుకుంటే ఈ తరహా ప్రమాదాలు నివారించడానికి అవకాశం ఉంటుంది. మృతుని కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, మృతుని కుటుంబానికి 50 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని గ్రానైట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, యూనియన్ కార్యదర్శి వీరాంజనేయులు సిఐటియూ జిల్లా నాయకులు పి ఆంజనేయులు ప్రకటనలో డిమాండ్ చేశారు.

## చెరుకూరి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**జె. పంగులూరు జూన్ 14 ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలకు కార్పొరేటు హాస్పటల్ వైద్యులు ఉచిత మేగా వైద్యశిబిరాలను నిర్వహించి సేవలందించడం వైద్య రంగానికి స్ఫూర్తిదాయకమని, వారి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల టీడీపీ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు మరియు మాజీ జడ్పిటిసి సభ్యురాలు కుక్కపల్లి పద్మ ఏడుకొండలు అన్నారు. మండల కేంద్రమైన పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చెరుకూరి హాస్పిటల్ ఇంకొల్లు వారి సౌజన్యముతో ఉచిత వైద్యశిబిరాన్ని మాజీ జడ్పిటిసి సభ్యురాలు కుక్కపల్లి పద్మ ఏడుకొండలు ఆదివారం ప్రారంభించారు. ఈ వైద్యశిబిరానికి షుమారు 150 మంది రోగులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు. ఈ వైద్యశిబిరంలో చెరుకూరి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఆర్.శృతి, డాక్టర్ బి.వెంకటేష్, డాక్టర్ జి.సౌమ్య, డాక్టర్ మహేందర్ రెడ్డి వారి సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి హాస్పిటల్ ఎండి చెరుకూరి రామకృష్ణ, రోటరీ క్లబ్ పంగులూరు అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ, బత్తుల వెంకట్రావు, వడ్డవల్లి వీరనారాయణ, మురుకొండ సుబ్బారావు, షేక్ వలి, పిచ్చిరెడ్డి, కాజా, వెంకట్రావు, గుడిబండ్ల ఆదిరెడ్డి వైద్యశిబిరం సమన్వయకర్త తాళ్ళూరి రామాంజనేయులు పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరంలో 270 మందికి చికిత్సలు

**సంతనూతలపాడు, జూన్ 14, ప్రభాతవార్త**



సంతనూతలపాడులోని సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన మెగా వైద్య శిబిరంలో 270 మంది రోగులకు వైద్యులచే చికిత్సలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సంతనూతలపాడు లోని పోలీసు స్టేషన్ సమీపంలో గల సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో ఈ మెగా వైద్య శిబిరంను నిర్వహించారు. ప్రతి నెల రెండవ ఆదివారం పలు హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు పర్యవేక్షణలో ఉచితంగా ఈ మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. నేటికి ఇది తొమ్మిదవ మెగా వైద్య శిబిరం. విజయవాడ స్వర హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు హెచ్‌సీజీ ఎమ్మెన్నార్ క్యాన్సర్ హాస్పిటల్, వారి ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు పర్యవేక్షణలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు ఉచితంగా గుండె 2డి ఎకో, కంటి శుక్లాల పరీక్షలు, షుగర్ వ్యాధిగ్రస్తులకు కంటి రెటీనా పరీక్షలు, బీపీ షుగర్ పరీక్షలు అందించారు. కార్యక్రమంలో సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శనగల వెంకట రమణ, వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి, సెక్రటరీ చివుకుల రాంగోపాల్, ట్రస్టు సభ్యులు ఎస్.మల్లారెడ్డి, గ్రందె శివ శంకర్‌రావు, కొప్పోలు శ్రీనివాసరావు, కురిచేటి రమేష్, కొత్తపల్లి ఆంజనేయులు, ఏ.ఎఫ్రాయం తదితరులు పాల్గొన్నారు.

## 65వ రోజు ముగించిన చలివేంద్రం

**అద్దంకి, జూన్ 14, ప్రభాతవార్త :**

అద్దంకి పట్టణంలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్ఫూర్తితో మున్సిపల్ సమీపంలో 11 వ వార్డు కౌన్సిలర్ లహరి ఆధ్వర్యంలో జరుగుతున్న చలివేంద్రం కార్యక్రమం అదివారం 65 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కొల్లి సురేంద్ర సౌజన్యంతో మజ్జిగ, మంచినీరు, అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చదువులలో రాణించిన ఉత్తమ విద్యార్థులకు శిద్దా సన్మానం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**




ఒంగోలు ఫ్యాన్సీ గూడ్స్ అసోసియేషన్ హాల్లో ఆదివారం జరిగిన ఆంధ్ర ప్రదేశ్ ఆవోపా ప్రతిభ పురస్కార్ 2026 కార్యక్ర మంలో ముఖ్య అతిధిగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చదువులలో రాణించి ఉత్తమ ఫలితాలు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులకు ఆవోపా సభ్యులతో కలసి శిద్దా రాఘవ రావు చేతుల మీదుగా నగదు పురస్కాలు అందించి అభినందించారు. సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ ఆవోపా చేస్తున్న సేవలు కొనియాడారు. సమాజ సేవలో అంకిత భావంతో పని చేసే వారికి అండగా ఉంటానని తెలిపారు. ఆర్యవైశ్య విద్యార్థులు క్రమ శిక్షణతో రాణించి తల్లితండ్రులకు, సమాజానికి దేశానికీ మంచి పేరు తేవాలని సూచించారు. నూతన ఆవోపా కార్యవర్గానికి తన శుభాకాంక్షలు తెలి పారు. కార్యక్రమంలో ఆవోపా ప్రెసిడెంట్ తడవర్తి రాంబాబు, వాసవి సత్ర సముదాయల అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు, గ్రంధి బాల, సుగ్గు పద్మశ్రీ, మలిపెద్దు నాగేశ్వరావు, ఆరవీటి నిర్మల, రావిపూడి లక్ష్మీనారాయణ, చలువాది బదరి నారాయణ,సత్యనారాయణ, ఆవోపా మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్రస్థాయి ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం

- పాల్గొన్న అద్దంకి ఆర్యవైశ్య వైసిపి నేతలు

**అద్దంకి, జూన్ 14, ప్రభాతవార్త :**



తాడేపల్లిలో వైసిపి కేంద్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి ఆర్యవైశ్యల, వైసిపి నేతల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి అద్దంకికి చెందిన వైసిపి ఆర్యవైశ్య నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, మాజీ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, ఎమ్మెల్సీ లేళ్లఅప్పిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి ఆర్యవైశ్య నేతలు గుణిపూడి రఘురాం గుప్తా, కనమర్ల పూడి శ్రీనివాసరావు, కూరపాటి రామకోటేశ్వరరావు, మద్ది లక్ష్మణ, కుంకుపాడు రోశయ్య, గోపు శ్రీనివాసరావు, కొత్త మాసు ఆదినారాయణ, తదితర ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వైద్య శిబిరం

**బల్లికురవ, జోన్ 14, ప్రభాతవార్త**



బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం బల్లికురవ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 142 మందికి క్యాన్సర్ నిర్ధారిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 2028 29 నామినేటెడ్ గవర్నర్ అయిన కే.ఆర్ కే.ప్రసాద్ హాజరయ్యారు. మార్టూరు రోటరీ క్లబ్ సౌజన్యంతో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జి మలినీడి గోవిందరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బసవతారకం వైద్యశాల ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారిత పరీక్షలు నిర్వహించటం సంతోషదాయకం అన్నారు. అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ రావి అంకమ్మ చౌదరి, ట్రెజరర్ జి.రవికుమార్, మార్టూరు రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు జాస్తి సాంబశివరావు, గుంటుపల్లి ఎంపీటీసీ సభ్యులు శ్రావణి పున్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్లపల్లి సంఘంలో కార్డెన్ చర్చ్

**బల్లికురవ, జోన్ 14, ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ, విష్ణువర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని కూకట్లపల్లి సంఘంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. దర్శి డిఎస్పి, బాల మురళీకృష్ణ పర్యవేక్షణలో 50 మంది సిబ్బందితో కార్డెన్ సెర్చ్ కొనసాగింది, .అనుమానిత వ్యక్తుల గురించి, సరైన ధ్రువపత్రాలు లేని వాహనాల గురించి ,మాదకద్రవ్యాల గురించి ప్రతి ఇంటిలో అణువణువు పరిశీలించారు. అనుమానం ఉన్న సుమారు 87 వాహనాలను, వాటి పత్రాలు తనిఖీ చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలు ,సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు తావు లేకుండా, కాలనీవాసులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో క సంతమాగులూరు సిఐ శేషగిరిరావు అద్దంకి సిఐ సుబ్బరాజు బల్లికురవ, ఎస్సై నాగరాజు, కొరిసపాడు,మేదరమెట్ల, జే పంగులూరు, సంతమాగులూరు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 9న ఒంగోలులో జరిగే ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి, జయంతిబాబు

**సంతనూతలపాడు, జూన్ 14, ప్రభాతవార్త**

పొగాకు కు గిట్టుబాటు ధరలు కల్పన కోసం ఈనెల 19న ఉదయం 10గంటలకు ఒంగోలు మినీ స్టేడియం ప్రాంతంలో జరిగే ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి జే.జయంతితబాబు కోరారు. సంతనూతలపాడులోని సుందరయ్య భవన్లో ఆదివారం నాడు జరిగిన రైతు సంఘం మండల విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

## పాఠశాల బస్సులు నిబంధనలు పాటించాలి: డీటీసీ సుశీల

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



పాఠశాల విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యాసంస్థల నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రకాశం జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీసీ) సుశీల స్పష్టం చేశారు. పాఠశాలలు పునఃప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థుల రవాణాలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల బస్సులు తప్పనిసరిగా ఏఐఎస్63 భద్రతా నిబంధనలను పాటించాలని ఆదేశించారు. బస్సులలో అత్యవసర ద్వారాలు, అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స పెట్టె, సీసీ కెమెరాలు, వేగ నియంత్రణ పరికరాలు వంటి భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. రవాణా శాఖ అనుమతి, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, చెల్లుబాటు అయ్యే బీమా పత్రాలు లేకుండా పాఠశాల బస్సులను రోడ్లపై నడపరాదని హెచ్చరించారు. అర్హత కలిగిన డ్రైవర్లు, సహాయక సిబ్బందిని మాత్రమే నియమించాలని సూచించారు. విద్యార్థుల భద్రతకు విఘాతం కలిగించే విధంగా నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని పాఠశాల యాజమాన్యాలు రవాణా నిబంధనలను కచ్చితంగా అమలు చేసి విద్యార్థుల సురక్షిత ప్రయాణానికి సహకరించాలని డీటీసీ సుశీల కోరారు.

## 17న నియోజవర్గ స్థాయిలో విజయోత్సవ సభ

**సంతనూతలపాడు, జూన్ 14, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం పెర్ణమిట్ట పరిధిలోని పాలకేంద్రం వద్దనున్న లింగారెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఈనెల 17న బుధవారం ఉదయం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా విజయోత్సవ సభ జరగనున్నట్టు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఒంగోలులోని ఎమ్మెల్యే విజయ్ కుమార్ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం జరిగిన టిడిపి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ విజయోత్సవ సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే విజయ్ కుమార్ టిడిపి నాయకులను కోరారు. ఈనెల 15వ తేదీన జరగనున్న స్పెషల్ ఇంటెన్స్ వ్ రివిజన్ (సర్ )పై టిడిపి నాయకులతో ఎమ్మెల్యే విజయ్ కుమార్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఆడకా స్వాములు, బాపట్ల పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమైక్య అధ్యక్షులు మండల జయంతి బాబు, మండలాల టిడిపి అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ పాలకవర్గం, క్లస్టర్ ఇన్చార్జిలు, క్లస్టర్ కో ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న స్నేహితునికి ఆర్థిక భరోసా

**వేటపాలెం, జూన్ 14, ప్రభాతవార్త**



గుంటూరు రోడ్ ప్రమాదంలో తీవ్రముగా గాయపడి కోలుకుంటున్న కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సహాయం చేసి వెన్ను తట్టి నిలిచినా ఘటన వేటపాలెంలో జరిగింది. గత నెల షేక్ సాదిక్ మరియు వారి కుటుంబ సభ్యులు గుంటూరు రోడ్డు కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా మంగళగిరి ఏఐఐఎంఎస్ హాస్పిటల్ నందు చికిత్స కొరకు తరలించారు. సాదిక్ భార్యకు మొదటిసారి కాలికి చేసిన శస్త్ర చికిత్స వికటించడంతో జూన్ 14 ఆదివారం మరలా శాస్త్ర చికిత్సను నిర్వహించారు. ఈ సందర్భంగా బి బి హెచ్ 1994 బ్యాచ్ పదవతరగతి సాదిక్ తోటి మిత్రులు 90,000 రూపాయలు విరాళాల రూపములో సేకరించిన విజయవాడలో వారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా1994 బ్యాచ్ పదవ తరగతి తోటి విద్యార్థులకు సాధిక ధన్యవాదాలు తెలియజేశారు.

## నవోదయ 11వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒంగోలులోని జవహర్ నవోదయ విద్యాలయంలో 11వ తరగతిలో మిగిలిన సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ సి. శివరాం తెలిపారు. ప్రకాశం జిల్లాలోని ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు మొత్తం 60 శాతం మార్కులు సాధించి ఉండాలని, సైన్స్ లేదా గణిత గ్రూప్‌లో ప్రవేశం కోరుకునే వారు సంబంధిత సబ్జెక్టులో కనీసం 60 శాతం మార్కులు పొందివుండాలని వివరించారు. 202526 విద్యా సంవత్సరానికి ముందు పదో తరగతి ఉత్తీర్ణులైన వారు అనర్హులని తెలిపారు. అభ్యర్థులు 2009 జూన్ 1 నుంచి 2011 జూలై 31 మధ్య జన్మించి ఉండాలని, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ జూన్ 25గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## చిన్నారి బాలిక రొదేను ఆశీర్వదించిన మాజీ మంత్రి నాగార్జున

**సంతనూతలపాడు(మద్దిపాడు), జూన్ 14, ప్రభాతవార్త**

మండలంలోని పెద్దకొత్తపల్లి ఎంపీటీసీ మందా సమాధానం, చిన్న మనవరాలు రొదే ప్రథమ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా మాజీ మంత్రి వైసీపీ సమన్వయకర్త డాక్టర్ మేరుగ నాగార్జున, చెంచిరెడ్డి, వాకా అరుణ కోటిరెడ్డి, పైనం ప్రభాకర్, పి.అంజయ్య, రామారావు, సమాధానం చిన్నా, పి.మహానందరెడ్డి, జి.రవికృషా రెడ్డి, పి.అన్వేష్, సురేష్, హాజరై చిన్నారి బాలికను ఆశీర్వదించారు.



15-6Pg5exHT_15-6Pg5exHT.qxd 15/Jun/26 12:17 AM Page 1



# ఇథనాల్ ఇంధనంగా 100 శాతం వినియోగం



### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 14:** దిగుమతి చేసుకునే శిలాజ ఇంధనాలపై భారతదేశం ఆధారపడటాన్ని తగ్గించడం, స్వచ్ఛమైన, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వైపు పరివర్తనను వేగవంతం చేయడం లక్ష్యంగా, ఇంధనంగా 100 శాతం ఇథనాల్ వినియోగానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. దీనివల్ల తక్కువ ధరకే ఇంధనం దొరుకుతుందని, దేశంపై చమురు దిగుమతుల భారం తగ్గుతుందని పేర్కొన్నారు. గత 12 యేళ్లలో ఎన్డీయే ప్రభుత్వం సాధించిన కీలక విజయాలను వివరిస్తూ, నాగ్‌పూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి ఈ ప్రకటన చేశారు. దేశంలో వాహన ఇంధనంగా 100 శాతం ఇథనాల్‌ను వినియోగించేందుకు మార్గం సుగమం చేస్తూ, అవసరమైన నియంత్రణ ఫైల్‌పై శనివారం సాయంత్రం సంతకం చేసినట్లు గడ్కరీ తెలిపారు. ముడి చమురు దిగుమతులను తగ్గించడం, ఇంధన భద్రతను మెరుగుపరచడం, స్వచ్ఛమైన ఇంధన ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం వంటి ప్రభుత్వ విస్తృత ప్రయత్నాలకు ఈ నిర్ణయం మద్దతు ఇస్తుందని భావిస్తున్నారు.

సాంప్రదాయ శిలాజ ఇంధనాలకు ఆచరణీయమైన ప్రత్యామ్నాయంగా ఇథనాల్‌కు తాను చాలాకాలంగా మద్దతు ఇస్తున్నట్లు మంత్రి పునరుద్ఘాటించారు. సాంకేతిక పురోగతులు, పెరుగుతున్న పారిశ్రామిక భాగస్వామ్యం ఇప్పుడు ఇథనాల్‌తో నడిచే వాహనాలను ఒక వాస్తవిక ఎంపికగా మార్చాయని ఆయన అన్నారు. 100 శాతం ఇథనాల్ ఇంధనంతో నడిచే సామర్థ్యం గల వాహనాలను ప్రవేశపెట్టడానికి అనేక ప్రముఖ ఆటోమొబైల్ తయారీదారులు సిద్ధమవుతున్నారని గడ్కరీ చెప్పారు. ప్రభుత్వ ప్రత్యామ్నాయ ఇంధన వ్యూహం విజయవంతం కావడానికి ఫ్లెక్స్ ఫ్యూయల్, ఇథనాల్ అనుకూల వాహనాల లభ్యత చాలా అవసరమని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. స్వచ్ఛమైన, దేశీయంగా ఉత్పత్తి అయ్యే ఇంధనాలకు ప్రోత్సాహం: ఇంధన వనరులను వైవిధ్యపరచడం, ఉద్గారాలను తగ్గించడం, దేశీయ వ్యవసాయ ఉత్పత్తికి మద్దతు ఇవ్వడం వంటి తన దీర్ఘకాలిక వ్యూహంలో ఇథనాల్‌ను ఒక కీలక భాగంగా కేంద్రం పరిగణిస్తోంది. ఇథనాల్ ప్రధానంగా చెరకు, మొక్కజొన్న వంటి వ్యవసాయ ముడి పదార్థాల నుండి ఉత్పత్తి అవుతుంది. ఇది ఇంధన భద్రతకు దోహద పడటంతో పాటు, రైతులకు అదనపు ఆదాయ వనరును కూడా అందిస్తుంది. 100 శాతం ఇథనాల్ ఇంధనానికి ఆమోదం లభించడం, దానికి అనుకూలమైన వాహనాలను త్వరలో విడుదల చేయనుండటంతో, రాబోయే సంవత్స రాల్లో ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మార్పును వేగవంతం చేసి, దిగుమతి చేసుకునే పెట్రో లియం ఉత్పత్తులపై భారతదేశం ఆధారపడటాన్ని

# వాణిజ్య నౌకలు హర్మ్యూజ్ జలసంధి మీదుగా రావద్దు

### పబ్లిక్ మారిటైమ్ రేడియో ఛానల్‌లో ఇరాన్ హెచ్చరికలు

**టెహ్రాన్, జూన్ 14:** అంతర్జాతీయ చమురు, సహజ వాయువుల రవాణాకు అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. ఈ వ్యూహాత్మక జలసంధిని ఇరాన్ పూర్తిగా మూసివేసింది. ఈ పరిసర ప్రాంతాల్లో ప్రయాణించే వాణిజ్య నౌకలు హార్మూజ్ జలసంధి వైపు రావద్దని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ నావికాదళం హెచ్చరికలు జారీ చేసింది. పబ్లిక్ మారిటైమ్ రేడియో ఛానల్ ద్వారా ఇరాన్ నావికాదళం పంపిన ఈ హెచ్చరికల ఆడియో రికార్డింగ్ ఇప్పుడు అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. ఆ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఒక వాణిజ్య నౌక సిబ్బంది అందించిన ఆడియో రికార్డింగ్ ప్రకారం పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్ పరిధిలో ఉన్న అన్ని నౌకలను ఉద్దేశించి ఐఆర్‌జీసీ హెచ్చరికలు జారీ చేసింది. హర్మ్యూజ్ జలసంధిని ప్రస్తుతం పూర్తిగా మూసివేయడం జరిగింది. ఈ జలసంధి గుండా ఎలాంటి నౌకల కదలికలు ఉన్నా వాటిని చాలా కఠినంగా ఎదుర్కొంటాం. మీ ఆరోగ్యం, భద్రత దృష్ట్యా, తదుపరి ఆదేశాలు వచ్చే వరకు హర్మ్యూజ్ జలసంధి వైపు రాకుండా దూరంగా ఉండండని ఆ రేడియో సందేశంలో ఇరాన్ స్పష్టం చేసింది. ట్రంప్ శాంతి ఒప్పందం డ్రోన్ల కూల్చివేత ఈ ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌తో ఆదివారం (జూన్ 14) ఒక శాంతి ఒప్పందం కుదరబోతోందని, ఆ ఒప్పం దంపై సంతకాలు ముగిసిన వెంటనే హర్మ్యూజ్ జలసంధిని తిరిగి తెరుస్తారని ట్రంప్ వెల్లడించారు. మరోవైపు క్షేత్రస్థాయిలో ఘర్షణ వాతావరణం కొనసాగుతూనే ఉంది. హర్మ్యూజ్ జలసంధిలోని వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ పంపిన పలు డ్రోన్లను తాము విజయవంతంగా కూల్చివేసినట్లు అమెరికా సైన్యం శుక్రవారం రాత్రి ప్రకటిం చింది. అంతర్జాతీయ మారిటైమ్ ఆర్గనైజేషన్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఈనెల 11 నాటికి హర్మ్యూజ్ జలసంధి, పశ్చిమాసియా పరిసర ప్రాంతాల్లో అంతర్జాతీయ నౌకలపై 46 దాడులు జరిగాయి. ఈ దాడుల వల్ల ఇప్పటివరకు 14 మంది అంతర్జాతీయ నావికులు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం ఒక చమురు ట్యాంకర్‌పై జరిగిన దాడిలో ముగ్గురు నావికులు మరణించగా, ఆ దాడిని తామే చేసినట్లు అమెరికా సైన్యం ఆ తర్వాత ధ్రువీకరించింది. ఈ నేపథ్యంలో ఆదివారం జరగబోయే శాంతి ఒప్పందం కోసం అంతర్జాతీయ వాణిజ్య వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

**యుఎస్‌తో డీల్‌పై గుస్సా..**
**ఇరాన్‌లో మిన్నంటిన నిరసనలు**

యుఎస్‌తో డీల్ కుదరనుందన్న వార్తలు ఇరాన్‌లో నిరసనలను రగిలించాయి. దేశ ప్రయోజనాల విషయంలో విదేశాంగ శాఖ మంత్రి అరాగ్చీ రాజీ పడ్డారంటూ ప్రజలు పలునగరాల్లో నిరసనలకు తెరతీశారు. యూఎస్‌తో డీల్ విషయంలో ఇరాన్‌లోని అతివాదులు నిరసన బాట పట్టారు. ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అరాగ్చీ, పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ ఘాలిబఫ్‌కు వ్యతిరేకంగా నిరసనలకు తెరతీశారు. నేడు ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు పాక్ కూడా ప్రకటించడంతో ఇరాన్‌లో నిరసనలు మిన్నంటుతున్నాయి. ఇరాన్ అధికార వర్గాలు మాత్రం ఈ విషయంపై ఆచితూచి స్పందిస్తున్నాయి. అయినప్పటికీ, తమ దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగేలా విదేశాంగ శాఖ మంత్రి, స్పీకర్ యూఎస్‌తో ఒప్పందానికి సిద్ధమవుతున్నారంటూ కొందరు ఇరానీయన్లు అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, మషాద్ నగరంలోని విదేశాంగ శాఖ కార్యాలయం ముందు అనేక మంది అతివాదులు పెద్ద ఎత్తున నిరసనకు




తెరతీశారు. యూఎస్‌తో ఒప్పందం గురించి మంత్రి అరాగ్చీ ప్రస్తావించిన అనంతరం దేశంలో ఆగ్రహా వేశాలు ఊపందుకున్నాయి. అనేక మంది అరాగ్చీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన దేశానికి తలవంపులు తెచ్చే పని చేశారని, మరణ శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. రాజధాని టెహ్రాన్‌తో పాటు అనేక ఇతర ప్రాం తాల్లో నిరసనలు వెల్లువెత్తినట్టు తెలుస్తోంది. యూఎస్‌తో కుదుర్చుకోనున్న ప్రతిపాదిత డీల్‌లో ఇరాన్ ప్రయోజనాలకు రక్షణలు లేవని ఇరాన్‌లోని అతివాద వర్గం ఆరోపిస్తోంది. ఈ డీల్ కుదిరితే హోర్మూజ్‌పై ఇరాన్ పట్టు సడలిపోతుందని వారు చెబుతున్నారు. అంతిమంగా ఇరాన్ ప్రయోజనాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డీల్ కోసం అమెరికా చెప్పినట్టల్లా తలూపుతున్నారని ఇరాన్ పాలకవర్గాన్ని తీవ్రంగా విమర్శి స్తున్నారు. ఈ డీల్ కుదిరాక అమెరికా విధించిన నిర్బంధం తొలగిపోతుందని అరాగ్చీ ఇటీవల చెప్పారు.

## జూలై 4 నుంచి దివంగత ఖొమేనీ అంత్యక్రియలు ప్రారంభం

### పలుచోట్ల అంతిమయాత్రలు.. చివరిగా 9న మషాద్‌లో తుది క్రతువు

**టెహ్రాన్, జూన్ 14:** ఇరాన్‌లో సుదీర్ఘ కాలంపాటు పరిపాలించిన మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల షెడ్యూల్ ఖరారైంది. జూలై 4 నుంచి రాజధాని టెహ్రాన్‌లో ఈ అంత్య క్రియల ప్రక్రియ ప్రారంభం కానుందని ఇరాన్ ప్రభుత్వ మీడియా ఆదివారం వెల్లడించింది. ఖమేనీ సంస్మరణ బాధ్యతలను పర్యవేక్షిస్తున్న ప్రధాన కమిటీ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. జూలై 4, 5 తేదీల్లో టెహ్రాన్‌లోని ప్రసిద్ధ ఇమామ్ ఖమేనీ ముసల్లా ప్రార్థనా మందిరంలో ఖమేనీ పార్థివ దేహానికి వీడ్కోలు వేడుకలు నిర్వహిస్తారు. అనంతరం జూలై 6, 7 తేదీల్లో రాజధాని టెహ్రాన్, పవిత్ర నగరం కోమ్‌లలో భారీ అంతిమ యాత్రలు సాగుతాయి. 9న దేశ ఈశాన్య ప్రాంతంలోని మషాద్ నగరంలో తుది వీడ్కోలు కార్యక్రమం ముగుస్తుంది. అదే రోజున షియా ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే ఎనిమిదవ మతపెద్ద ఇమామ్ రెజా పవిత్ర క్షేత్రంలో ఖమేనీ దేహాన్ని ఖననం చేయనున్నారు. నిజానికి మార్చి నెలలోనే జరగాల్సిన ఈ అంత్యక్రియలు యుద్ధ పరిస్థితుల కారణంగా వాయిదా పడుతూ వచ్చాయి. 86 యేళ్ల అలీ ఖమేనీ ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన భారీ వైమానిక దాడుల్లో మరణించారు. ఈ దాడితో ఇరాన్‌పై ఆయన సాగించిన 36 యేళ్ల పాలన ముగిసింది. ఖమేనీ మరణం తర్వాత మార్చి మొదటి వారంలో ఆయన కుమారుడు మొజ్తబాఖమేనీ ఇరాన్ కొత్తసుప్రీంలీడర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ దాడుల్లో ఖమేనీతోపాటు ఆయనకుమార్తె, మనవడు, అల్లుడు, మరోనలుగురు కుటుంబసభ్యులు ప్రాణాలు కోల్పోయారు.

## ముంబయిలోని 36 పెట్రోలు బంకుల్లో లీటరుకు రూ.5 తగ్గింపు

### ఎంఎన్ఎస్ రాజ్‌థాకరే పుట్టినరోజు కానుక

**ముంబయి, జూన్ 14:** మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్‌సేన వ్యవస్థాపకుడు రాజ్ థాక్రే పుట్టినరోజు సందర్భంగా ముంబైలోని ద్విచక్ర వాహన దారులకు పెట్రోల్‌పై ప్రత్యేక తగ్గింపును ప్రకటిం చింది. ఈ పథకం కింద నగరంలోని ఎంపిక చేసిన 36 పెట్రోల్ బంకుల్లో టూవీలర్లకు లీటర్ పెట్రోల్‌పై రూ.5 తగ్గింపును అందిస్తోంది. రాజ్ థాకరే పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఒక్కరోజు పాటు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. దేశంలో ద్రవ్యోల్బణం, ఇంధన ధరలు నిరంతరం పెరుగుతూ సామాన్యుల బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్న తరుణంలో ఎంఎన్ఎస్ ఈ నిర్ణయం తీసుకుంది. సామాన్యులపై పడుతున్న ఆర్థిక భారాన్ని కొంతమేర తగ్గించడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. ఈ చొరవపై ఎంఎన్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ జై శృంగార్‌పురే మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో పరిస్థితులు చాలా కష్టంగా ఉన్నాయి. ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగింది, పెట్రోల్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇలాంటి సమయంలో మా వంతుగా ప్రజలకు కొంత మద్దతు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని వివరించారు. మరో ఎంఎన్ఎస్ నేత సందీప్ దేశ్‌పాండే ఇంధన ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం విషయంలో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పెట్రోల్ ధరల భారాన్ని అంతిమంగా ప్రజలే మోస్తు న్నారని, వినియోగదారులపై ఒత్తిడి తగ్గించడానికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికా డాలర్ విలువలో హెచ్చుతగ్గులు కూడా ఇంధన ధరలపై ప్రభావం చూపుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ తాజా కార్యక్రమం ద్వారా ముంబై వాసులకు తక్షణ ఊరట లభిస్తుందని అన్నారు.

## అఖిలేష్‌యాదవ్ కుమార్తెపై అభ్యంతరకర పోస్టులు

### ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సిఎం యోగి ఆదేశం

**లక్నో, జూన్ 12:** సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కుమార్తె అదితి యాదవ్‌పై కొందరు తప్పుడు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం, సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ చేయడంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. సమాజంలో ఎవరి ఆడపిల్లపైనా ఒకటేనని, వారిని ఇలాంటి నీచమైన బహిరంగ చర్చల్లోకి లాగకూడదని అన్నారు. యూపీలోని అంజాంగఢ్‌లో రూ.955 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను యోగి ఆదిత్యనాథ్ ఆదివారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడకూతుళ్లపై అభ్యంతరకర వ్యాఖ్యలను అనుమతించే ప్రసక్తే లేదని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఇటీవల సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కుమార్తెపై కొందరు వ్యక్తులు అనుచిత వ్యాఖ్యలు చేయడం చూశాను. వారిపై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించానని యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. ఆడకూతుళ్లు అందరికీ కూతుళ్లేనని, గ్రామాల్లో ఆడపిల్లలను తమ ఆడపిల్లలుగా, అక్కాచెల్లెళ్లను తమ సొంత సోదరీమణులుగా చూస్తారని, అలాంటి సంస్కృతిలో పెరిగిన మనం ఆడపిల్లల పట్ల ఎలాంటి వైరుధ్యం చూపించరాదని అన్నారు. అఖిలేష్ యాదవ్ కుమార్తెను టార్గెట్ చేస్తూ సామాజిక మాధ్యమంలో పరువునష్టం కలిగించే పోస్ట్‌ను సర్క్యులేట్ చేసిన వారిపై ఇటీవల ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. తప్పుడు ఉద్దేశాలతో కొందరు వ్యక్తులు ఈ పోస్టులను సర్క్యులర్ చేస్తున్నారంటూ అఖిలేష్ యాదవ్ కాన్పూర్ పోలీస్ కమిషనరేట్ సైబర్ సెల్‌కు ఫిర్యాదు చేశారు. ఫోటో మార్ఫింగ్ చేసి, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆడపిల్లలు, సీనియర్ సిటిజన్లను కించపరచేలా సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు వ్యవహరిస్తుండటంపై కూడా యోగి ఆదిత్యనాథ్ చురకలు వేశారు. అఖిలేష్ జీ మహిళలు, సీనియర్ సిటిజన్లు, సీనియర్ నేతలను కించపరచే వ్యాఖ్యలు చేయవద్దని మీ కార్యకర్తలకు సూచించండి. తగిన సంయమనంతో వ్యవహరించేలా చూడండి. వారికి బాగా అర్థమయ్యేలా చెప్పండి. అప్పటికీ వారికి అర్థం కాకపోతే మాకు అప్పగించండి. వారికి ఎలా చెప్పాలో అలా మేము చెబుతామని అన్నారు.

# బావిలోకి దూసుకుపోయిన పికప్ ట్రక్కు

### 14 మంది మృతి, మరో ఆరుగురి వెలికితీత

**సోలాపూర్, జూన్ 14:** దైవ దర్శనానికి వెళ్లి తిరిగొస్తుండగా మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా తాండుల్వాడి సమీపంలో పికప్ ట్రక్కు బావిలో పడిపోయింది. ఈ ఘటనలో 14 మంది భక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో ఆరుగురిని బావిలో నుంచి సురక్షితంగా బయటకు తీసినట్లు అధికారులు వెల్లడించారు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం సోలాపూర్ జిల్లాలోని రంజణిగావ్ గ్రామానికి చెందిన 14 మంది భక్తులు పికప్ వాహనంలో మస్వాడ్ ప్రాంతంలోని సిద్ధనాథ్ దేవాలయం దర్శించుకు నేందుకు వెళ్లారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో పండర్‌పూర్ వెళ్తుండగా తాండుల్వాడీ సమీపంలో ఒక్కసారిగా అదుపుతప్పిన పికప్ వాహనం రోడ్డు పక్కనే ఉన్న వ్యవసాయ బావిలోకి దూసుకెళ్లింది. బావి పూర్తిగా నీటితో నిండి ఉండటంతో పికప్ ట్రక్కు క్షణాల్లోనే మునిగిపోయింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ బృందాల ఘటనాస్థలికి చేరుకుని సహాయక



చర్యలు చేపట్టాయి. బావిలో నుంచి ఎనిమిది మంది మృతదేహాలను వెలికితీశారు. మృతుల్లో నలుగురు మహిళలు, నలుగురు చిన్నారులు ఉన్నారు. ఇక మరో ఆరుగురిని సురక్షితంగా బయటకు తీసి ఆస్పత్రికి తరలిం చారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాదం ఎలా జరిగిందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. పికప్ ట్రక్కులో సాంకేతిక లోపం తలెత్తిందా లేదా డ్రైవర్ నిర్లక్ష్యంకారణమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మరోవైపు ప్రమాదం జరిగిన బావికి రక్షణ గోడలు లేవని దీనివల్ల ఇంతమంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని స్థానికులు చెబుతున్నారు.

## హిమాచల్‌ప్రదేశ్‌లో డ్రోన్ పోస్ట్ సర్వీస్

**సిమ్లా, జూన్ 14:** భారత తపాలా శాఖ హిమాచల్‌ప్రదేశ్‌లోని అత్యంతఎత్తైన, దుర్గమమైన కొండ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు వేగంగా సేవలు అందించడానికి డ్రోన్‌టెక్నాలజీని అందు బాటులోకి తెచ్చింది. రాష్ట్రంలోని మండీ జిల్లాలో తొలిసారిగా నిర్వహించిన డ్రోన్ పోస్టల్ డెలి వరీ ట్రయల్స్ విజయవంతమయ్యాయి. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధి యా సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ సేవల ద్వారా హిమాచల్‌ప్రదేశ్‌లోని మారు మూల ప్రాంతాలకు తపాలా సేవలను మరింత చేరువ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు



## బంగ్లా అక్రమ వలసల కట్టడికి అసోం సిఎం కార్యాచరణ

**దిస్‌పూర్, జూన్ 14:** అసోం ప్రభుత్వం ఆధార్ కార్డుల జారీ ప్రక్రియపై 18 ఏళ్లు నిండిన వారికి కొత్తగా ఆధార్ నమోదును నిలిపివేస్తున్నట్లు ప్రకటిం చింది. బంగ్లాదేశ్ నుంచి వచ్చే అక్రమ వలసదారులు ఆధార్ కార్డులు పొందకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ కఠిన చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో జనాభా కంటే అధికంగా, అంటే 100 శాతానికి మించి ఆధార్ కార్డులు జారీ అయినట్లు గుర్తించామని, ఈ అదనపు కార్డులు ఎవరికి జారీ అయ్యాయో నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అక్రమ చొర బాటుదారులు ఆధార్ పొందకుండా కట్టడి చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని సీఎం వివరిం చారు. అత్యవసర పరిస్థితుల్లో అర్హులైన వారు ఆధార్ పొందేందుకు ప్రత్యేక నిబంధ నలను రూపొందించారు. దీని ప్రకారం, జిల్లా కలెక్టర్ సంబంధిత వ్యక్తి వివరాలను సిఫార్సు చేస్తే, రాష్ట్ర ప్రభుత్వం వాటిని క్షుణ్ణంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటుంది. కాగా, షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), మరియు టీ గార్డెన్ కమ్యూ నిటీలకు చెందిన వారికి మార్చి 31, 2027 వరకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చారు. 18 ఏళ్లు పైబడిన వారికి కొత్త ఆధార్‌కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసినప్పటికీ, 18 ఏళ్లలోపు చిన్నారులకు ఆధార్ నమోదు యథాతథంగా కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# సంక్షిప్త వార్తలు

## లండన్‌లో భారత్ సంతతి యువకుడి దారుణ హత్య



**లండన్, జూన్ 14:** భారత సంతతి యువకుడు నగరంలో దారుణ హత్యకు గురయ్యాడు. పశ్చిమ లండన్‌లోని సౌత్‌హాల్ ప్రాంతంలో పంజాబ్‌కు చెందిన 26 ఏళ్ల గుర్బేజ్ సింగ్‌ను దుండగులు కత్తితో పొడిచి చంపారని మెట్రోపాలిటన్ పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో లండన్‌లోని భారత సమాజంలో ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం అర్థరాత్రి దాదాపు 12:30 గంటలకు నార్త్ రోడ్‌లోని డోర్మర్స్ వెల్స్ లేన్ జంక్షన్ వద్ద ఈ దాడి జరిగింది. కత్తిపోట్లపై సమాచారం అందుకున్న లండన్ అంబులెన్స్ సర్వీస్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, పారామెడికల్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకునేసరికి ఇద్దరు వ్యక్తులు గాయాలతో పడి ఉన్నారు.

## మమతా బెనర్జీకి లీగల్ నోటీసులు

**కోల్‌కతా, జూన్ 14:** పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి టిఎంసి రెబల్ ఎంపి కకోలీ ఘోష్ కుమారుడు బైద్యనాథ్ ఘోష్ లీగల్ నోటీసులు పంపారు. మాజీ సీఎం మమతాతోపాటు మరో ముగ్గురు ఎంపిలకు కూడా లీగల్ నోటీసులు పంపారు. బరసత్ అసెంబ్లీ టికెట్ కోసం తాను పార్టీని అడిగానని చేసిన ఆరోపణలపై క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. పదవి కోసం తాను ఆశపడలేదని ఆయన స్పష్టం చేశారు. మమతకు లీగల్ నోటీసులివ్వడంపై పశ్చిమబెంగాల్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. అటు తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో ప్రక్షాళన చేపట్టిన అధిష్ఠానం యువజన విభాగం అధ్యక్షుడిగా అర్నబ్‌బెనర్జీ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అలీఫా అహ్మద్‌ను నియమించింది.

## ఎఐఎడిఎంకెకు సీనియర్ నటి గౌతమి రాజీనామా


**చెన్నై, జూన్ 14:** తమిళనాడు రాజకీయాల్లో ఎఐఎడిఎంకెకు షాక్ తగిలింది. ఆ పార్టీకి సీనియర్ నటి గౌతమి రాజీనామా చేశారు. పార్టీ సభ్యత్వంతో పాటు తన పదవికి రాజీనామా చేస్తూ ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి పళనిస్వామికి లేఖ పంపారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీలోని అంతర్గత పరిణామాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. కచ్చితమైన కారణాలను మాత్రం వెల్లడించలేదు. బిజెపితో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన గౌతమి ఆ తర్వాత ఎఐఎడిఎంకెలో చేరారు. ఆమె తదుపరి అడుగుపై తీవ్ర ఆసక్తి నెలకొంది.

## పరిహారం ఫైల్ పెండింగ్.. అధికారిని చెప్పుతో కొట్టిన రైతు

**బెంగళూరు, జూన్ 14:** కర్ణాటకలోని బాగల్‌కోట్‌లో భూసేకరణ పరిహారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విసిగిపోయిన రైతు బసప్ప దొడమణి.. శనివారం టౌన్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయంలో ఒక అధికారిపై చెప్పుతో దాడి చేశాడు. ఈ ఘటనతో కార్యాలయంలో కలకలం రేగింది. కొందరు అధికారులు భయంతో గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పిఓకెలో ప్రజలపై షరీఫ్ సర్కార్ అణిచివేత, దమనకాండ

**ముజఫరాబాద్, జూన్ 14:** పాక్ ఆక్రమిత కాశ్మీర్ పీవోకేలో ప్రజలు రాజకీయ హక్కులు, అణచివేతకు వ్యతిరేకంగా తిరగబడుతున్నారు. అక్కడి ప్రజలు బాధల్ని వినకుండా పాకిస్తాన్ ప్రభుత్వం, పాక్ ఆర్మీ ప్రజల్ని పిట్టల్లా కాల్చి చంపుతోంది. తమ హక్కుల్ని పాక్‌లోని ఇతర ప్రాంతాల వారు ముఖ్యంగా పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన వారు దోచుకు పోతు న్నారని పీఓకేలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. పీఓకేను పంజాబ్‌గా పాకిస్తాన్ మారుస్తోందని, వలసల్ని ప్రోత్స హించడంతోపాటు పీఓకేలోని సహజవనరులను పంజాబ్ ప్రాంతానికి దోచిపెడుతోందని ఆరోపి స్తున్నారు. నిజానికి ఇది పీఓకే ఒక్క ప్రాంత సమస్య కాదు. పాకిస్తాన్‌లోని ఖైబర్ ఫఖ్తుంఖ్వా, బలూచిస్తాన్, సింధ్ ప్రావిన్సుల హక్కుల్ని కూడా పంజాబ్ ప్రావిన్స్ హరిస్తుందనే భావన అక్కడి ప్రజల్లో ఉంది. పాకిస్తాన్ అంటే పంజాబ్, పంజాబ్ అంటే పాకిస్తాన్ అనేది నిజం. ఎందుకంటే పాకిస్తాన్ సైనిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థలో పంజాబీ ఆధిక్యత కనిపిస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే పాక్ ఆర్మీని ఖైబర్ ఫఖ్తుంఖ్వావంటి ప్రాంతాల్లో పంజాబ్‌ఆర్మీ అని సంబోధిస్తుంటారు. పాకిస్తాన్ పంజాబీల ఆధిపత్యం గల సైన్యం, అధికార యంత్రాంగం, రాజకీయ వ్యవస్థలు పాక్ ఆక్రమిత కాశ్మీర్, గిల్గిత్‌బాలిస్తాన్‌లపై తమ నియంత్రణకోసం ఒత్తిడి చేస్తున్నాయని హక్కుల కార్యకర్తలు, సంస్థలు చెబుతున్నారు.





## ఒమన్ తీరంలో మునిగిపోతున్న నౌక నుంచి 14 మందిని రక్షించిన యుఎస్

**మస్కట్, జూన్ 14:** ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న ఓడ ఇంజన్ వైఫల్యంతో మునిపోవడం ప్రారంభమైంది. సకాలంలో రెస్క్యూ చేయడంతో అందులో ఉన్న 14 మంది భారతీయుల్ని సురక్షితంగా కాపాడారు. అయితే, ఇదే ప్రాంతంలో జరిగిన మరో ప్రమాదంలో ఒక భారతీయ నావికుడు మరణించారు. జూన్ 14న ఎంఎస్‌వి విరాట్1 అనే కార్గో షిప్ మునిగిపోయినట్లు మస్కట్‌లోని భారతీయ రాయబార కార్యాలయం వెల్లడించింది. ఈ ప్రమాదం ఒమన్ లోని రాస్ అల్ హద్‌కు సుమారు 80 నాటికన్ మైళ్ల దూరంలో జరిగింది. ముందుగా పరిస్థితి తీవ్రంగా ఉండటంతో ఇండియన్ నేవీకి చెందిన నౌకలు సంఘటనా స్థలానికి వెళ్లాయి. అయితే, అమెరికన్ నేవీకి చెందిన పీ8 సముద్ర నిఘా విమానం సంఘటన స్థలానికి చేరుకుని ఒక లైఫ్ రాఫ్ట్ జారవిడిచి, భారతీయ సిబ్బందిని రక్షించింది. ఓడలోని 14 మంది సిబ్బంది లైఫ్ రాఫ్ట్ సాయం తో ప్రాణాలతో బయట పడ్డారు. ఎంవి జబల్ అలీ 9 నౌక కూడా సంఘటనా స్థలంలో సహా యక కార్యక్రమాల్లో పాలు పంచుకుంది. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఇదిలా ఉంటే మరో నౌకలో భారతీయ పౌరుడు నిశాంత్ ఉర్తానంతన్ మరణించారు. ఆరోగ్య కారణాల వల్ల మరణించినట్లు భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. అతడి మృతదేహం దుక్మ్ పోర్టులోని ఎంటీ సెలెస్టియన్ నౌకలో ఉంది. అతడి మృతదేహాన్ని వీలైనంత త్వరగా భారత్ పంపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రాయబార కార్యాలయం వెల్లడించింది.

## రాహుల్ ఆక్షేపణ

### అమెరికాకు నమ్మకమైన సేవకుడిలా వ్యవహరిస్తున్న మోడీ

**న్యూఢిల్లీ, జూన్ 14:** హర్మ్యూజ్ జలసంధిలో అమెరికా సైనిక దాడుల్లో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన ఘటనపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో కేంద్రం అమెరికాకు ఒక నమ్మకమైన సేవకుడిలా మోడీ వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ అమెరికా ఏమాత్రం పశ్చాత్తాపం చూపకపోగా, వారి ఆదేశాలను పాటించని నౌకలను సహించబోమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో హెచ్చరించడాన్ని ఆయన తప్పుబట్టారు. అమెరికా దాడుల్లో మన ముగ్గురు నావికులు చనిపోయి కొద్ది రోజులే అయింది. అయినా ఇంతవరకు వారి నుంచి కనీసం పశ్చాత్తాపం లేదు, క్షమాపణ లేదు. పైగా, మనకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. అమెరికా సైన్యం ఆదేశాలను తక్షణమే పాటించాలి. ఎలాంటి ఉల్లంఘనలైనా సహించేది లేదన్న వారి మాటలు చూడండి. ఒక స్వతంత్ర దేశం



ఇలాంటి భాషను ఎప్పటికీ సహించదు. కానీ మన బలహీన ప్రధాని మాత్రం నోరు మెదపడం లేదు. ఒక విధేయుడైన సేవకుడిలా వారి ఆదేశాలను వింటున్నారు, పాటిస్తున్నారు. ఈ బలహీన ప్రధాని దేశ గౌరవాన్ని కాపాడలేరు. ఎందుకంటే, దేశాన్ని అవమానించే వాళ్లే ఆయన నియంత్రణలో ఉన్నారు. అందుకే మన వాళ్లను చంపినా, మనల్ని అవమానించినా ఆయన మౌనంగా ఉండిపోతున్నారు. ఇది దేశ ప్రజలందరూ గమనించాలంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇతర నేతలు కూడా కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఈ ఘటనపై అమెరికా బేషరతుగా క్షమాపణ చెప్పాలని పవన్ ఖేరా డిమాండ్ చేశారు. విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందన చాలా బలహీనంగా ఉందని, ఆయన కేవలం ఇది సమర్థనీయం కాదు అనడం సరికాదని అన్నారు. మరో నేత మనీశ్ తివారీ మాట్లాడుతూ, అమెరికా మంత్రి వ్యాఖ్యలు బెదిరింపుగా ఉన్నాయని, నావికుల మృతికి వారే కారణమన్నట్లుగా ఉన్నాయని ఆరోపించారు. ఈ ఘటనపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అమెరికాతో మాట్లాడి, నావికుల మృతిపై తీవ్ర నిరసన తెలిపినట్లు వెల్లడించారు. వాణిజ్య నౌకలపై ప్రాణాంతక దాడులు సమర్థనీయం కాదని స్పష్టం చేసినట్లు తెలిపారు. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో జరిగిన ఈ ఘటన, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ విదేశాంగ విధానంపై ప్రతిపక్షాలకు ప్రధాన అస్త్రంగా మారింది.



# వేగంగా రూఫ్ టాప్ సోలార్ అనుసంధానం

● ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి

**తిరుపతి, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల గృహాలపై ఏర్పాటు చేస్తున్న రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్‌ను గ్రిడ్‌కు అనుసంధానించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆ సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి సూచించారు. తిరుపతి సర్కిల్, తిరుపతి టౌన్ డివిజన్, రేణిగుంట సబ్ డివిజన్, రేణిగుంట రూరల్ సెక్షన్ పరిధిలోని వెదుళ్ల చెరువు గ్రామంలో రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులు, గ్రిడ్‌కు అనుసంధాన ప్రక్రియను సిఎండి శివశంకర్ లోతేటి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ సంస్థ పరిధిలో సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ పనుల పురోగతిని ఆయా జిల్లాల నోడల్ ఆఫీసర్లు పర్యవేక్షి స్తూ, పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది, అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్దేశిత గడువులోగా పనులను పూర్తిచేయని కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) ఐటి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.ఉమాపతి, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జయప్రకాష్, సుబ్రమణ్యం, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పుణ్యకోటి, మల్లిఖార్జున,

# టిటిడిలో ఉద్యోగం పేరుతో మోసం

**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించి డబ్బులు తీసుకుని వివరకు మోసం చేసిన ఘరానా మోసగాడిపై తిరుపతి పోలీసులు కేసు నమోదు చేశారు. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఉదంతం వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి చెన్నారెడ్డికాలనీలో నివాసముంటున్న నీరుగట్టి ప్రకాశ్‌కు జ్ఞానేశ్వర్ పరిచయమయ్యాడు. ఈ పరిచయంతో అతనికున్న వాక్‌చాతుర్యంతో జ్ఞానాన్ని నమ్మించి పలు రకాలుగా మోసం చేసేవాడు. ఇలా తిరుపతికి చెందిన ప్రకాశ్‌కు టిటిడిలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నమ్మించాడు. బాధితుల నుండి వివిధ దఫాల్లో రూ.1.88 లక్షలు రాబట్టుకున్నాడు. నెలలు గడుస్తున్నా ఎంతకీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో మోసపోయానని గ్రహించిన ప్రకాష్ వివరకు తిరుపతి అలిపిరి పోలీస్ స్టేషన్‌లో నిందితుడిపై ఫిర్యాదుచేశాడు. దీనిపై పోలీసులు పూర్తివివరాలు సేకరిస్తున్నారు. అలిపిరి ఎస్ఐ శ్రీవాణి కేసు నమోదు చేసి నిందితుడు ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

# కోస్తాంధ్ర నుండి తమిళనాడు వరకు అల్పపీడన ద్రోణి

● రాష్ట్రంలో పలు చోట్ల పిడుగులు, ఉరుములతో వర్షాలు

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త:** పశ్చిమమధ్య బంగాళాఖాతం, దక్షి ణ నైరుతి బంగాళాఖాతం మీదుగా అల్పపీడన ద్రోణి విస్తరించి ఉందని దీని ప్రభావంతో సోమవారం మన్యం, అల్లూరి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, నంద్యాల, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందనివిపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. శ్రీకాకుళం, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, గుంటూరు, బాపట్ల, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. ఈదురుగాలులు, ఉరుములతో వర్షం పడే సమయంలో ప్రజలు చెట్ల క్రింద, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని సూచించారు. వర్షాలతో పొంగిపొర్లే వాగులు, కాలువలుతో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రకాశం బ్యారేజి వద్ద నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నదిలో పశువులను వదిలేయకుండా సురక్షి త ప్రాంతాలకు తరలించాలన్నారు. సాయంత్రం 5 గంటల నాటికి విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 38మిమీ, గుర్లలో 35.7, శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో 33, శ్రీకాకుళం జిల్లా లావేరులో 32, మన్యం జిల్లా సీతంపేటలో 32, శ్రీకాకుళం జిల్లా జి. సిగడాంలో 30.5 మిమీ వర్షపాతం రికార్డు అయినట్లు అధికారులు తెలిపారు. వర్షపు గాలుల వల్ల ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపడి ఉంటే వాటిని గమనిస్తూ వీలైనంత దూరంగా ఉండాలన్నారు. ఆకాశం మేఘావృతమై ఉరుములు వినిపించిన వెంటనే పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సురక్షి త ప్రాంతాలకు వెళ్లాలని

# విజయవాడ పోలీసు అస్త్రం


● ఎఐ ఆధారిత అస్త్రం యాప్, బహుళ ప్రయోజనం

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏఐ ఆధారిత అస్త్రం యాప్ త్వరలో ప్రజల వినియోగం కోసం విడుదల కానుంది. ఇందులో ఇప్పటికే పౌరులకు ఉపయోగపడే అనేక ఫీచర్లు ఉండగా, మరికొన్నింటిని ప్రస్తుతం జోడిస్తోంది. ఈ యాప్ వాహనదారులకు వారి దైనందిన ప్రయాణాల్లో ఉపయోగపడే వివిధ అంశాలతో పాటు ట్రాఫిక్ హెచ్చరికలను కూడా అందిస్తుంది. ఈ నెలలోనే ఇది అధికారికంగా ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఆయా ప్రాంతాలలో ప్రమాదాలను నివారించడంలో సహాయపడటానికి ఇది హెచ్చరికలను జారీ చేస్తుంది. ఫైండ్ మై పార్కింగ్ ఫీచర్ ద్వారా వినియోగదారులు విజయవాడ వ్యాప్తంగా పార్కింగ్ స్థలాలను గుర్తించి, తమకు సమీపంలో అందుబాటులో ఉన్న చోట తమ వాహనాలను పార్క్ చేసుకోవచ్చు. అంతేకాకుండా తమ వాహనాలకు జారీ అయిన ట్రాఫిక్ చలాన్‌లను (జరిమానాలను) తనిఖీ చేసుకుని వాటిని నేరుగా అప్లికేషన్‌లోనే చెల్లించేందుకు కూడా ఈ యాప్ వీలు కల్పిస్తుంది. రహదారిపై వాహనదారులు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడాన్ని గమనిస్తే, ఆ ఉల్లంఘనల ఫోటోలను తీసి అప్‌లోడ్ చేయడానికి బీ ఏ ట్రాఫిక్ కాప్ ఫీచర్‌ను ఉపయోగించవచ్చు. పోలీసులు వాటిని సమీక్షించి, నిబంధనలకు అనుగుణంగా జరిమానాలు విధిస్తారు. నగర పోలీసులు తమ సేవలను ప్రజలకు విస్తరించడానికి అస్త్రం యాప్‌లో ఏఐ సాంకేతికతను అనుసంధానిస్తున్నారు. ఇప్పటి వరకు, ఈ యాప్‌ను టెలిగ్రామ్ ద్వారా అనుసంధానమైన ట్రాఫిక్ పోలీసు సిబ్బంది అంతర్గతంగా ఉపయోగించేవారు. ఇది నగరంలోని కీలక ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీ, జామ్‌ల గురించి నిజసమయ హెచ్చరికలను అందిస్తుంది. ఈ యాప్‌ను పౌరులకు అందుబాటులోకి తీసుకురావడానికి, పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు ఆర్కాడిస్ సంస్థ సహకారంతో దీనిని మరింత అభివృద్ధి చేయిస్తున్నారు. ప్రస్తుతం మై రూట్స్, మ్యాప్, కన్జెషన్ ప్రెడిక్షన్, ఈవెంట్ క్యాలెండర్, ట్రాక్ మై రైడ్, అడ్వైజరీ, మై రూట్స్, వై యామ్ ఐ స్టక్ వంటి ఫీచర్లతో రూపొందించారు. దీని వినియోగాన్ని మెరుగుపరచడానికి అదనపు ఫీచర్లను జోడిస్తున్నారు. మొత్తం 13 ఫీచర్లను ప్లాన్ చేయగా, వాటిలో 12 ఇప్పటికే అభివృద్ధి చేశారు. వాహనదారుడు తమ మొబైల్‌లో జీపీఎస్ ఆన్ చేసి ఉంటే వారి మార్గంలో ట్రాఫిక్ బ్లాక్‌స్పాట్ సమీపిస్తున్నప్పుడు ఈ యాప్ హెచ్చరిక సందేశాన్ని పంపుతుంది, అలాగే ఆ ప్రదేశం కచ్చితమైన లొకేషన్‌ను కూడా ప్రదర్శిస్తుంది.విజయవాడ నగర పాలక సంస్థకి సంబంధించిన గుంతలు లేదా ఆక్రమణల వంటి పౌర సమస్యల ఫొటోలను తీసి, వాటిని అధికారుల దృష్టికి తీసుకురావడానికి మీరు ఖిపబ్లిక్ ఐఖి ఫీచర్‌ను కూడా ఉపయోగించవచ్చు. అదనంగా పార్కింగ్ స్లాట్‌లను ముందుగానే బుక్ చేసుకోవడానికి వివిధ మార్గాలలో సిటీ బస్సులను రియల్‌టైమ్‌లో ట్రాక్ చేయడానికి కూడా ఈ యాప్ మిమ్మల్ని అనుమతిస్తుంది. ఒక నిర్దిష్ట బస్సు కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేదు. యాప్‌లో బస్సు నంబర్‌ను నమోదు చేస్తే చాలు, దాని ప్రస్తుత లొకేషన్ తెలిసిపోతుంది. త్వరలో మై సిటీ బస్ ఫీచర్‌ను కూడా ప్రవేశపెట్టనున్నారు, దీనిపై ప్రస్తుతం ఆర్‌టిసి అధికారుల సమన్వయంతో పనులు జరుగుతున్నాయి.

# డిఎస్సీ నియామకాలపై తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

● వైసిపి నేతలు నిజాలను మరుగునపెట్టి రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారం చేస్తున్నారు ● అసత్య ఆరోపణలతో ఉపాధ్యాయుల మనోధైర్యాన్ని దెబ్బతీయడం దురదృష్టకరం ● మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**కడప, జూన్ 14 ప్రభాతవార్త:** డిఎస్సీ-2025 నియామకాలపై గత కొద్ది రోజులుగా కొందరు వ్యక్తులు ఒక పద్ధతి ప్రకారం తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. సంబంధిత ఉన్నతాధికారులు ప్రతి అంశంపై స్పష్టమైన వివరణలు ఇచ్చినప్పటికీ, అదే ఆరోపణలను పదేపదే ప్రచారం చేయడం బాధ్యతారాహిత్యమని రాయచోటి కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. తాజాగా స్పోర్ట్స్ కోటాలో టెట్ అర్హత లేకుండానే కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారికి డిఎస్సీ పోస్టులు కేటాయించారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యమన్నారు. బాధ్యతాయుత పదవులు నిర్వహించిన వ్యక్తులే ఇటువంటి తప్పుడు ప్రచారానికి పాల్పడటం విచారకరమని అన్నారు. డిఎస్సీ-2025లో మొత్తం 15,941 మంది నియమితులయ్యారని, వారిలో 7,955 మంది మహిళలు



ఉన్నారని తెలిపారు. మాజీ సైనికులు, దివ్యాంగులు, వివిధ రిజర్వేషన్ వర్గాలకు చెందిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం అవకాశాలు కల్పించామన్నారు. స్పోర్ట్స్ కోటా కింద మొత్తం 372 మంది మాత్రమే ఎంపిక కాగా, వారిలో బిసిలు 50శాతం, ఎస్సీలు 30శాతం, ఎస్టీలు 8శాతం, ఓసిలు 12శాతం ఉన్నారని వివరించారు. ఓసి వర్గానికి చెందిన వారిలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన వారు కేవలం 9మంది మాత్రమే ఉన్నారని, అదే కోటాలో కాపు, రెడ్డి, వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ, ముస్లిం వర్గాలకు చెందిన అభ్యర్థులు కూడా ఉన్నారని తెలిపారు. అన్ని నియామకాలు పూర్తిస్థాయి అర్హతలు, నిబంధనలు, రోస్టర్ విధానాలకు అనుగుణంగానే జరిగాయని స్పష్టం చేశారు. పూర్తి అర్హతతో ఎంపికై ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తిలో సేవలందిస్తున్న వారిపై తప్పుడు ప్రచారం చేయడం ద్వారా వారి మనోధైర్యాన్ని దెబ్బతీయాలని చూడటం సరి కాదన్నారు. సమాజంలో కల్లోలం సృష్టించేలా అసత్య ప్రచారాలు చేయడం క్షంతవ్యం కాదని హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేసిన మంత్రి, అసత్య సమాచారం వ్యాప్తి చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.

# అనుమానంతోనే హత్య

● వివాహిత హత్య కేసులో నిందితుడి అరెస్ట్




**నెల్లూరు క్రైం, జూన్ 14 ప్రభాతవార్త:** అక్రమ సంబంధం నేపథ్యంలో ఏర్పడిన మనస్పర్ధలు ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్నాయి. వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళను, తన మాట వినడం లేదనే కక్షతో ఓ వ్యక్తి కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటనకు సంబంధించి వేదాయపాలెం పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నెల్లూరు రూరల్ మండలం కనుపర్తిపాడు గ్రామానికి చెందిన కడప శ్రీకాంత్, ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన పీలం రేవతి అనే వివాహితతో అతనికి గత కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. ఐదేళ్ల క్రితం ఈ విషయం తెలిసి రేవతి భర్త ఆమెను వదిలేయగా, అప్పటి నుండి శ్రీకాంత్, రేవతి సహజీవనం సాగిస్తున్నారు. గత ఏడాది కాలంగా రేవతి నెల్లూరులోని ఓ బట్టల షాపులో పనిచేస్తూ, ఫోన్‌లో ఇతర వ్యక్తులతో మాట్లాడుతుండటం శ్రీకాంత్ గమనించాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. ఒక సందర్భంలో శ్రీకాంత్ రేవతిని కొట్టడంతో, ఆమె నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసును వెనక్కి తీసుకోవాలని శ్రీకాంత్ ఎంత బతిమిలాడినా రేవతి వినలేదు. దీంతో ఆమెపై కక్ష పెంచుకున్న శ్రీకాంత్, ఎలాగైనా హత మార్చాలని పథకం పన్నాడు. ఈ నెల 9న, రేవతి తన తండ్రికి లంచ్ బాక్స్ ఇచ్చి స్కూటీపై తిరిగి వస్తుండగా, శ్రీకాంత్ ఆమెను మాటల్లో పెట్టి పడారుపల్లి చెరువు కట్ట వద్ద ఉన్న ప్రహరీ గోడ వద్దకు తీసుకువెళ్లాడు. అక్కడ ఫోన్ కాల్స్ విషయంలో మరోసారి గొడవ జరగడంతో, వెంట తెచ్చుకున్న కత్తితో రేవతిని దారుణంగా పొడిచి హత్య చేశాడు. నిందితుడికి కూడా తన కుడి తొడపై గాయమైంది. ఆ తర్వాత, హత్యకు ఉపయోగించిన కత్తిని స్కూటీ డిక్కీలో పెట్టి, వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. నిందితుడికి ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స అందించారు. శనివారం మధ్యాహ్నం నిందితుడు డిశ్చార్జ్ అవ్వగానే, వేదాయపాలెం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు అతడిని అధికారికంగా అదుపులోకి తీసుకున్నారు. హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు, నిందితుడు వినియోగించిన హోండా స్కూటీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేదాయపాలెం సీఐ మాట్లాడుతూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ఇలాంటి దారుణాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సిలిండర్ పేలి ఒకరు మృతి

**డోన్, జూన్ 14 ప్రభాతవార్త:** డోన్ మండల పరిధిలోని ఆవలదొడ్డి గ్రామంలో తెల్లవారుజామున గ్యాస్ సిలిండర్ పేలి ఒకరు మృతి చెందగా మరొకరు పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని వెంటనే మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ గోకరమ్మ మృతి చెందగా మరొక మహిళ మాధవి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు డోన్ రూరల్ పోలీసులు తెలిపారు.

# నెల్లూరులో వ్యభిచార ముఠా గుట్టురట్టు



**నెల్లూరు క్రైం, జూన్ 14 ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్ ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఒక వ్యభిచార ముఠాను దర్గామిట్ట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. హోటల్ డాబాపై ఉన్న పెంట్ హౌస్‌లో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న ఈ దందాపై పోలీసుల దాడితో నిందితుల బండారం బయటపడింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఆదివారం దర్గామిట్ట పోలీస్ స్టేషన్‌లో సిఐ కళ్యాణ్ రాజు వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు మాగుంట లేఅవుట్‌లోని 1947 ఫుడ్ నేషన్ కాంప్లెక్స్ రెండో అంతస్తులో ఉన్న పెంట్ హౌస్‌లో వ్యభిచార కార్యకలాపాలు జరుగుతున్నాయని పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీనిపై వెంటనే స్పందించిన దర్గామిట్ట పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.కళ్యాణ్ రాజు, ఎస్ఐఎన్ ప్రభాకర్ ఇతర క్రైమ్ సిబ్బందితో కలిసి నెల్లూరు టౌన్ ఏఎస్పి అనుమతితో ఆ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పోలీసుల అదుపులో నిందితులు తనిఖీల్లో ఆ పెంట్ హౌస్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే దాడి చేసి, డాబా నిర్వాహకుడు మావిళ్ళ శ్రీకాంత్, అతని స్నేహితులు శ్రావణ్ కుమార్, షేక్ సాజిద్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడే ఉన్న ఒక మహిళను సురక్షితంగా రక్షించారు. నిందితులను విచారించగా, బయట ప్రాంతాల నుండి మహిళలను రప్పించి, వారిని వ్యభిచార కూపంలోకి నెట్టి, వచ్చే డబ్బును పంచుకుంటున్నట్లు తేలింది. ఈ ఘటనపై నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వారి వద్ద నుండి రూ.4,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు హెల్ప్‌లైన్‌కు తెలియజేయాలని పోలీసులు ప్రజలను కోరారు.

# బిడ్డను కాపాడపోయి.. తల్లి, బిడ్డ మృతి

**శ్రీరంగరాజపురం, జూన్ 14 ప్రభాతవార్త:** కూలికి వెళితేనే జీవనం సాగుతుంది... కూలికి వెళ్లి కొడుకుని కూతుర్ని చదివించుకుంటున్న తల్లి కూలి చేస్తున్న స్థలానికి బిడ్డ రావడం... సమీపంలోని ఫారం వద్దకు కుమారుడు సిద్ధార్థ్ వెళ్లడంతో బిడ్డను కాపాడు కోసం వెళ్ళిన తల్లి కాలు జారి ఫారం ఫండ్‌లో పడి తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం మండలం నెలవాయి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఎస్‌ఆర్‌పురం మండలంలోని నెలవాయి గ్రామపంచాయతీ నెల వాయి దళితవాడకు చెందిన సోమశేఖర్ రేవతి దంపతులకు ఓ కుమార్తె సౌమ్య (8తరగతి), కొడుకు సిద్ధార్థ్



తల్లి రేవతి



కొడుకు సిద్ధార్థ్

పదవ తరగతి చదువుతున్నారు. ఆదివారం రేవతి(35) నెలవాయి గ్రామ పరిధిలో రఘుపతినాయుడు పొలంలో కూలి పనికి వెళ్ళింది. కొడుకు సిద్ధార్థ్ (14) మధ్యాహ్నం సమయంలో తల్లి రేవతి దగ్గరికి వెళ్లాడు. అక్కడే దొరికిన మామిడి పండ్లను తిన్నారు. పక్కనే ఉన్న ఫారం పొండ్ గుంతలో చేతులు కడుక్కోవడానికి వెళ్లిన సిద్ధార్థ్ చాలాసేపు వరకు రాకపోవడంతో తల్లి రేవతి సిద్ధార్థ వెతుక్కుని వారం ఫండ్ వద్దకు వెళ్లి కన్న బిడ్డను రక్షి ంచు కోవడానికి ప్రయత్నించిన తల్లి రేవతి ఆ గుంతలో దిగింది. తల్లి బిడ్డ ఇద్దరికీ ఈత రాక పోవడంతో ఆ గుంతలోనే అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు అంటున్నారు. తమ మధ్య ఉంటూ హఠాత్తుగా తల్లి బిడ్డ ఇద్దరూ మృతి చెందడంతో నెలవాయిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు

## త్రిపుల్ ఐటిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సీట్లు

# అభినందించిన ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్




త్రిపుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థినిని అభినందిస్తున్న కలెక్టర్ లక్ష్మీశా

**విజయవాడ, జూన్ 14, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో 10వతరగతి చదివిన విద్యార్థులు త్రిపుల్ ఐటిలో సీట్లు సాధించటం అభినందనీయమని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా విద్యార్థులను ప్రశంసించారు. త్రిపుల్ ఐటిలో సీట్లు సాధించిన విద్యార్థులను ఆదివారం కలెక్టర్ అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 10వతరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన 63మంది విద్యార్థులు త్రిపుల్‌ఐటిలో సీట్లు సాధించారని కలెక్టర్ వివరించారు. విజయవాడ పడమటలోని జిడిఈటి మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల నుండి అత్యధికంగా 8మంది విద్యార్థులకు త్రిపుల్ ఐటిలో సీట్లు రాగా, మైలవరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సత్యన్నారాయణపురం ఏకేటిపి మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ఒక్కో పాఠశాల నుండి 5గురు విద్యార్థులు త్రిపుల్‌ఐటికి ఎంపికయినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఉన్నతి కారణమైన ఉపాధ్యాయులను తల్లిదండ్రులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ ఎల్.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడులో 102 మి.మీ వర్షం

● ఉమ్మడి అనంతపురం జిల్లాలో విస్తారంగా వర్షాలు

**అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో శనివారం రాత్రి పలు మండలాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. ముఖ్యంగా రాప్తాడులో 102 మి.మీ వర్షం కురవడం విశేషం. యాడికిలో 64.4, అనంతపురంరూరల్‌లో 62.4, అనంతపురం అర్బన్‌లో 60.2, పామిడిలో 55.4మి.మీ వర్షం కురిసింది. తాడిపత్రిలో 52.4, కూడేరులో 52, గార్లదిన్నెలో 44.8, గుంతకల్లులో 42.4, విడపనకల్లు 40.2, బుక్కరాయసముద్రంలో 40.2, పెద్దవడుగూరులో 39, ఉరవకొండలో 35.2, వజ్రకరూరులో 29.2, గుత్తి, ఆత్మకూరులో 26.6, నార్పలలో 19.6 మి.మీ వర్షం కురిసింది. అదే విధంగా బత్తలపల్లిలో 70.8, ధర్మవరంలో 54.2, కనగానపల్లిలో 48.4, కొత్తచెరువులో 33.4, బుక్కపట్నంలో 25.4, హిందూపురం 23.4, పుట్టపర్తిలో 22.6, నల్లమాడలో 21.6, తాడిమర్రిలో 21.4, ముదిగుబ్బలో 18.6, చిలమత్తూరులో 18.4 మి.మీ వర్షం కురిసింది. గత రెండు మూడు రోజులుగా వర్షం పడుతుండటంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తం అవుతోంది.



# కర్ణాటకలో ఆర్‌టిసి బస్సుకు ప్రమాదం

● ఏపికి చెందిన 20 మందికి గాయాలు

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటక- ఆంధ్రప్రదేశ్ సరిహద్దు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఏపికి చెందిన 20 మందికి గాయాలయ్యాయి. అధికారవర్గాల సమాచారం ప్రకారం, శనివారం సాయంత్రం మార్కాపురం జిల్లా పామూరు నుంచి బెంగళూరు బయలుదేరిన ఉదయగిరి డిపోకు చెందిన బస్సు ఆదివారం తెల్లవారుజామున 3.30గం.కు బెంగళూరు సమీపంలోని చింతామణి వద్ద రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులోని 20మందికి గాయాలయ్యాయి. తీవ్ర గాయాలపాలైన 10మందిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.

# పడవ ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం కోనూరులో విషాదం చోటుచేసుకుంది. బోటు బ్యాలెన్స్ తప్పి ప్రమాదవశాత్తు 10మంది వ్యక్తులు కృష్ణానదిలో జారి పడ్డారు. అయితే వీరిలో నలుగురు మృతి చెందారు. మరో ఆరుగురు సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. అయితే ఈ ఘటనపై మాజీ సిఎం జగన్‌మోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బోటు ప్రమాదం బాధాకరమని ట్వీట్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటించి అండగా నిలవాలని జగన్‌మోహన్ రెడ్డి కోరారు.

# ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బదిలీ

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. తదుపరి పోస్టింగ్ కోసం సాధారణ పరిపాలన శాఖకు రిపోర్టు చేయాలని ఆదేశించింది. మున్సిపల్ పరిపాలన పట్టణాబివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్‌కు ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. అదే విధంగా సౌరబ్ గౌర్ నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ జనవర్ పదవుల అదనపు బాధ్యతలను కూడా సురేష్ కుమార్‌కు అప్పగించింది.

# గోదావరి వరద జలాలపై ఏపికే పూర్తి హక్కులు

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** గోదావరి నది వరద జలాలపై దిగువ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి హక్కులు ఉన్నాయని, ఆ నీటిని వినియోగించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సమర్థనీయమని ఏపి జలవనరుల శాఖ విశ్రాంత ఇంజనీర్ల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్షుడు ఎం.విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ (జిడబ్లుడిటి) 1978లో వెలువరించిన తీర్పును వారు తమ లేఖలో ప్రస్తావించారు. ఎగువ రాష్ట్రాలకు ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు పోగా, దిగువకు ప్రవహించే మిగులు వరద జలాలను వాడుకునేందుకు ఆంధ్రప్రదేశ్‌కు సంపూర్ణ స్వేచ్ఛ ఉందని వారు తెలిపారు. అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టం1956 ప్రకారం, ఈ మిగులు జలాల వినియోగంపై కేంద్ర ప్రభుత్వం గానీ, ఎగువ రాష్ట్రాలు గానీ అభ్యంతరం తెలిపే అధికారం లేదని వారు తేల్చిచెప్పారు. గోదావరి- బనకచర్ల అనుసంధాన పథకం ద్వారా వరద నీటిని బొల్లపల్లి రిజర్వాయర్‌లో నిల్వ చేసి, కరవు పీడిత ప్రాంతాలైన కర్నూలు, కడప, ప్రకాశం జిల్లాలకు 75శాతానికి పైగా సాగునీటి భరోసా కల్పించవచ్చని సంఘం వివరించింది. ఈ ప్రాజెక్టు రాయలసీమ, కోస్తా ప్రాంతాల్లో వ్యవసాయం, తాగునీటి అవసరాలను తీర్చి, రాష్ట్ర ఆర్థిక స్థిరత్వానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొంది. గోదావరి జలాల పంపకాలపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య చర్చలు, న్యాయపరమైన అంశాలు నడుస్తున్న తరుణంలో విశ్రాంత ఇంజనీర్ల సంఘం చేసిన ఈ ప్రకటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

# దున్నపోతుతో నిరసన.. వైసిపి నేతలపై కేసు

విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి: ఎన్టీఆర్ జిల్లా నందిగామలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహనరావుతో పాటు మరికొందరిపై నందిగామ పోలీసులు కేసు నమోదు చేశారు. నందిగామలో 'వెన్నుపోటుకు రెండేళ్లు' అనే నినాదంతో దున్నపోతుతో వైసిపి నేతలు ప్రదర్శన చేశారు. ఈ నిరసనలో దున్నపోతు బెదిరిపోయి పరుగులు తీయడంతో అక్కడ ఉన్న ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ ఘటనపై తెలుగుదేశం పార్టీ నాయకులు నందిగామ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు, ప్రజల భద్రతకు భంగం కలిగించినట్లు పేర్కొంటూ వైసిపి నేతలపై కేసు నమోదు చేశారు. వైసిపి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావులపై కుడా కేసు నమోదైనట్లు సమాచారం. ఈ నిరసనలో పాల్గొన్న దున్నపోతు కారణంగా ట్రాఫిక్ అంతరాయం కలగడంతో పాటు, ప్రజలు భయాందోళనకు గురయ్యారని తెలిపారు. దీంతో ఈ ఘటనపై విచారణ చేపట్టినట్లు నందిగామ పోలీసులు వెల్లడించారు.

# తిరుమలలో జోరుగా సాగుతున్న ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ నిర్మాణం!



**తిరుమల, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలలో పర్యావరణ పరిరక్షణకు వీలుగా విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులను ప్రవేశపెట్టడంతో వాటికి ఛార్జింగ్ అవసరాలకు బాలాజీనగర్‌లో బస్‌స్టేషన్ నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. స్థలం అనువుగా ఉండటంతో చకచకా నిర్మాణ పనులు మొదలుపెట్టారు. ప్రస్తుతం తిరుమల-తిరుపతి మధ్య 70వరకు విద్యుత్ ఆర్టీసి బస్సులు నడుస్తున్నాయి. కాలుష్యరహిత ఎలక్ట్రిక్ వాహనాలను ప్రయోగాత్మకంగా టిటిడిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు వినియోగించారు. దీనివల్ల కాలుష్యశాతం తిరుమల ఘాట్‌రోడ్లపై తగ్గిందనే శాస్త్రవేత్తలు అంచనావేశారు. ఇప్పుడు తిరుమల ఘాట్ రోడ్లపై 70వరకు విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులు తిరుగుతున్నాయి. నిర్వహణ ఖర్చుకూడా బాగా తగ్గడంతో ఆ దిశగా ఆర్టీసి ముందుచూపుతో వ్యవహరిస్తోంది. ఏకంగా తిరుమలకు 150వరకు విద్యుత్ బస్సులు నడిపితే అందుకు తగ్గట్లు ఆర్టీసి డిపోను కూడా ఎలక్ట్రిక్‌గా మార్చుచేసే పనులు మొదలుపెట్టింది. బాలాజీనగర్‌కు పక్కన అవసరమైన సుమారు 2.86ఎకరాల స్థలంలో ఎలక్ట్రికల్ బస్‌స్టేషన్ ఏర్పాటు జరుగుతోంది. ఈ స్థలంలో ఆర్టీసి అవసరమైన నిర్మాణాలు, మార్పులు చేపట్టింది. ఇప్పటికే తిరుమలలో డీజిల్‌తో నడిచే వాహనాలను కూడా క్రమంగా తగ్గిస్తున్నారు. పూర్తిగా విద్యుత్‌తో నడిచే వాహనాలను కొండకు అనుమతించాలనే ఆలోచన ఉంది. తిరుమలడిపోకు చెందిన సుమారు 60వరకు బస్సులు ఉన్నాయి. ఈ బస్సులు తమిళనాడు, కర్నాటక, తిరుపతి ప్రాంతాల మధ్య నడుస్తున్నాయి. ఈ బస్సులన్నిటినీ విద్యుత్‌తో నడిచేవి తీసుకువచ్చేలోపు అందుకు అనుగుణంగా ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ కూడా నిర్మించి, పూర్తిస్థాయిలో గ్యారేజీ, పరికరాలు, విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు తదితర సౌకర్యాలను సమకూర్చుకోనుంది. రానున్న సెప్టెంబర్ నెలలోపు ఈ పనులు పూర్తయి మరిన్ని విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టాలని ఆర్టీసి సిద్ధంగా ఉంది.

15-6Pg7exHMNWJQE_15-6Pg7exHMNWJQE.qxd 15/Jun/26 12:33 AM Page 1





## మారిన ఆర్మీ యూనిఫాం

### బ్రిటిష్ ఆనవాళ్లకు చెక్..దేశీయ శైలిలో దుస్తుల రూపకల్పన

**న్యూఢిల్లీ, జూన్ 14:** ఇండియన్ ఆర్మీ వలసవాద ఆనవాళ్లను పూర్తిగా చెరిపేస్తూ డ్రెస్ కోడ్‌లో పలు కీలక మార్పులు చేసింది. కొత్తగా మెడ వరకు మూసి ఉండే కోటు (బండీజాకెట్)ను ప్రవేశపెట్టారు. దీనిని ఫుల్ స్లీవ్‌షర్టు, ఫార్మల్ ఫ్యాంట్, షూస్‌పై ధరించాల్సి ఉంటుంది. ఈ విధంగా మొదటిసారి దేశీయ శైలిలో ఆర్మీ అధికారుల దుస్తులు ఉండేలా మార్పులుచేసింది. ఇకపై గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం, ఆర్మీడే, గార్డ్‌ఆఫ్‌హానర్ లాంటి ముఖ్యమైన కార్యక్రమా ల్లో మాత్రమే పరేడ్ కమాండర్లు, కంటింజెంట్ కమాండర్లు, నిర్దేశిత సిబ్బంది మాత్రమే ఖడ్గాలు పట్టుకుంటారు. రివ్యూయింగ్ అధికారులు మాత్రం ఖడ్గాలు ధరించకూడదని నిబంధన పెట్టారు. ఇక శీతాకాలంలో ధరించేందుకు కొత్తగా బాటిల్ జాకెట్‌ను ప్రవేశపెట్టారు.అయితే వీటిని పూర్తి స్థాయిలో అందుబాటు లోకి తెచ్చేందుకు మూడు ఏళ్లు గడువు ఇచ్చారు. 2029 జూన్ నాటికి ప్రస్తు తం ఉన్న పాత స్వెటర్ల స్థానంలో వీటిని అందరు సైనికులకు అందుబాటులోకి తెస్తారు. బ్రిటిష్ కాలం నాటి 'రాయల్' పదాన్ని, రివ్యూయింగ్ ఆఫీసర్లు కత్తి పట్టుకునే విధానాన్ని రద్దు చేసింది. భారత సార్వభౌమాధికారాన్ని గుర్తుచేసే విధంగా సివిల్ డ్రెస్‌లో స్వదేశీ 'బందీ' జాకెట్, చలికాలం కోసం కొత్తగా 'బ్యా టిల్ జాకెట్' ప్రవేశపెట్టింది. ఈ మార్పులన్నింటినీ తాజాగా విడుదల చేసిన 'ఆర్మీ యూనిఫామ్స్ 2026 పాంప్లెట్'లో సవివరంగా పొందుపరిచింది. ఈ మార్పులు చేయడానికి గల కారణాన్ని 'స్వదేశీకరణ, జాతీయ నైతికతతో అను సంధానం' అనే అధ్యాయంలో స్పష్టంగా వివరించారు. దేశ ప్రజల సెంటి మెంట్లు, మారుతున్న మన దేశ గుర్తింపును దృష్టిలో ఉంచుకొని, ఈ సంస్క రణలు చేసినట్లు పేర్కొన్నారు.అలాగే, ఆర్మీ పరిధిలోని 246 రోడ్లు, భవనా లకు ఉన్న బ్రిటిష్ పేర్లను తొలగించి మన వీరుల పేర్లను పెట్టింది. ఇందులో 124రోడ్లు, 77కాలనీలు, 27భవనాలు, పార్కులు, మైదానాలు, హెలిప్యాడ్‌లు ఉన్నాయి. ఇప్పటివరకు వీటికున్న బ్రిటీష్ అధికారుల పేర్లు తీసేసి, మన దేశం కోసంప్రాణాలు అర్పించిన పరమవీరచక్ర గ్రహీతల, యుద్ధ వీరుల పేర్లు పెట్టా రు.ఇందులో భాగంగా కోల్‌కతాలోని ప్రసిద్ధ ఫోర్ట్ విలియం పేరును విజయ్ దుర్గ్‌గా మార్చింది.

## సైబరాబాద్ పోలీసులకు పట్టుబడ్డ అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్




**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** గ్రేటర్ పరిధిలో మాదకద్రవ్యాల స్మగ్లర్ల అరెస్టుల పర్వం ఆగడం లేదు. నిత్యం ఏదో ఒకచోట కొందరు డ్రగ్స్ స్మగ్లర్లు పట్టుబడుతూనే వున్నారు. తాజాగా శనివారంరాత్రి మాదాపూర్‌లోని చంద్రా నాయక్ తాండలో అపార్ట్మెంట్‌పై ఎస్ఓటి పోలీసులు దాడి చేయగా విజయ వాడకు చెందిన అంతర్ రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్ దనేకుల తరుణ్ తేజ (22) దొరిక పోయాడు. ఇతని వద్ద 15 గ్రాముల ఎండిఎంఎ , 382 గ్రాముల ఓజి కుష్ గంజా, తొమ్మిది సెల్‌ఫోన్లు, రెండు చిన్నపాటి తూకం యంత్రాలు, డ్రగ్స్ వాడకం కోసం ఉపయోగించే కాగితాలు, మాదకద్రవ్యాలను పాకింగ్ చేసేం దుకు కావాల్సి న సామాగ్రి ట్టుబడ్డాయి. విజయవాడకు చెందిన కార్తిక్, పృథ్వీ అనే డ్రగ్‌స్మగ్లర్ల నుంచి ఇతను మాదకద్రవ్యాలను తక్కువ ధరకు కొని వాటిని హైదరాబాద్‌లో తనకు తెలిసిన వారికి ఎక్కువ ధరకు విక్రయి స్తున్నాడు. వీరిద్దరిని పట్టుకునేందుకు పోలీసులు రంగంలో దిగారు. కాగా పోలీసుల దాడుల సందర్భంగా ఎనిమిది మంది యువకులు ఎండిఎంఎ, ఓజి కుష్ గంజాయి డ్రగ్స్ సేవించిన పరిస్థితులో వుండగా వారిని వెంటనే అదుపులోకి తీసుకుని ఎర్రగడ్డలోని మానసిక ఆసుపత్రిలోగల పునరావాస కేంద్రానికి తర లించారు. పట్టుబడ్డ తరుణ్ తేజను అరెస్టుచేసి రిమాండుకు తరలించారు.

## గోదావరిలో బోటుకు బ్రేక్

### ఆగిన పాపికొండల యాత్ర



**భద్రాచలం, ప్రభాతవార్త:** ప్రముఖ పర్యాటక కేంద్రమైన పాపికొండల విహారయాత్రలో ఆదివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. 89మంది పర్యాటకు లతో ప్రయాణిస్తున్న ఒక టూరిస్ట్ బోటు గోదావరినది మధ్యలో దేవీపట్నం సమీపంలో సాంకేతిక లోపంతో ఒక్కసారిగా నిలిచిపోయింది. నడి నదిలో ఇంజిన్ మొరా యించడంతో బోటులో ఉన్న పర్యాటకులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు బోటు నిలిచిపోయిన సమాచారం అందుకున్న వెంటనే జలవనరుల శాఖ, పర్యాటక శాఖ అధికారులు, బోటు నిర్వాహకులు అప్రమత్తమయ్యారు. యుద్ధప్రాతి పదికన సహాయక చర్యలు చేపట్టారు. తక్షణమే ప్రత్యామ్నాయంగా మరో బోటును ఘటనా స్థలానికి పంపించి, అందులోని 89 మంది పర్యాటకులను సురక్షి తంగా ఒడ్డుకు చేర్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగక పోవడంతో అటు ప్రయాణికులు, ఇటు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. పాపికొండల విహారయాత్రలను తాత్కా లికంగా నిలిపివేస్తున్నట్లు అధికారికంగా

## ఖాకీ మాటున కామాంధుడు

### వివాహిత మహిళపై లైంగిక వేధింపులు

### వరంగల్ ఐజికి బాధిత మహిళ ఫిర్యాదు

**వరంగల్ క్రైం, జూన్ 14 ప్రభాతవార్త:** వివాహిత మహిళపై వేధింపులకు పాల్ప డిన ఓ ఎస్సై పై కేసు నమోదు చేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. వరంగల్ పోలీసు కమిషనరేట్ సిసిఎస్ విభాగంలో పని చేస్తున్న ఎస్ఐ రాజ్‌కుమార్ 2022లో హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే వాడు. ఆ సమయంలో అదే ప్రాంతానికి చెందిన బాధిత మహిళ కుటుంబ కలహాల కారణంగా తన భర్త మీద మార్చి 2022లో ఫిర్యాదుచేసింది. ఇదే అదునుగా భావించిన ఎస్సై న్యాయం చేస్తానని నమ్మించి, అతడికి తెలిసిన న్యాయవాదితో భర్తకు విడాకులు ఇప్పించాడు. తర్వాత పెళ్లి చేసుకుంటానని ఆ వివాహితను నమ్మించి, లొంగదీసుకుని పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె రెండు సార్లు గర్భం దార్చలడంతో అబార్షన్ చేయించాడు. పెళ్లి విషయంపై ఎస్ఐని బాధిత వివాహిత గట్టిగా అడగడంతో న్యూడ్ ఫొటోస్‌తో బ్లాక్ మెయిల్ చేస్తూ, బెదిరింపులకు పాల్పడడం, ఆమె పనిచేసే చోటకి ఫోన్ నంబర్ లొకేషన్ తెలుసుకుని అక్కడి నుండి, బలవంతంగా తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆమె ఫోన్ నంబర్స్ ట్రాక్ చేసి అనుమానించి వేధింపులకు పాల్పడ్డాడు. ఈ నెల మొదటి వారంలో ఎస్ఐ బాధిత వివాహితను హన్మకొండలోని ఓ హోటల్‌కు తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడి, జీవితాంతం నాతోనే లైంగికంగా ఉండాలి, లేదంటే న్యూడ్ పిక్స్ బయట పెడతానని బ్లాక్ మెయిల్ చేశాడు. ఎస్ఐ అరాచకాన్ని భరించలేక భాదితురాలు హైదరాబాదులోని ఐజీకి ఫిర్యాదు చేసింది. ఉన్నతాధికారి ఆదేశాల మేర కు భరోసా సెంటర్‌లో మహిళా పోలీసు అధికారి బాధితురాలి స్టేట్‌మెంట్ తీసుకుని హనుమకొండ పీఎస్‌కు రిఫర్ చేశారు. ఈ మేరకు హనుమకొండ పోలీసు స్టేషన్‌లో నిందితుడు ఎస్ఐ రాజ్ కుమార్‌పై లైంగికదాడి, బెదిరింపు, చీటింగ్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఎస్ఐ వరంగల్ పోలీసు కమిషనరేట్ సీసీఎస్ విభాగంలో పని చేస్తున్నాడు. ఇంతకు ముందు ఎల్కతుర్తి పీఎస్ లో పని చేసినప్పుడు అవినీతి కారణంగా సస్పెండ్ సైతం అయ్యాడు.

# సైబర్ నేరగాళ్లకు ఇక చెక్

## కొత్త వ్యవస్థను రూపొందించిన పోలీసు శాఖ




**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్తప్రతినిధి:** సైబర్ నేరాలను నియంత్రించడం కోసం ఏపీ పోలీసు శాఖ ప్రత్యేక వ్యవస్థను రూపొందిస్తోంది. సైబర్ క్రిమినల్ మానిటరింగ్ అండ్ సర్వైలెన్స్ ఆర్కిటెక్చర్ పేరుతో ఈ సిస్టమ్ అందుబాటులోకి వస్తోంది. సైబర్ నేరాలకు పాల్పడే, సహకరించే వారిపై రౌడీషీట్ల తరహాలోనే సైబర్ క్రిమినల్ షీట్లను తెరవనుంది. సైబర్ నేర చరిత్ర కలిగిన, ఆ వ్యవస్థల్లో భాగమైన వారికి సంబంధించిన సమగ్ర వివరాలతో డేటా బేస్‌ను సిద్ధం చేస్తోంది.ముందుగా సైబర్ క్రిమినల్ షీట్లు కలిగిన వారి నివాసాలు, చిరునామాలను జియో ట్యాగింగ్ చేస్తోంది. ఆపై సైబర్ నేరాలు జరిగిన సత్వరమే స్పందించే విషయంలో ఏపీ పోలీసు యంత్రాంగం ఇప్పటికీ బాగా వెనకబడి ఉన్నారు. సైబర్ నేరాలు జరిగిన తర్వాత నేరగాళ్లను పట్టుకోవటమే కాకుండా ఈ తరహా వ్యవస్థీకృత మోసాల్లో ఉన్నవారందరిపైనా ముందే నిఘా పెట్టి, వారిని కట్టడి చేసేలా ప్రివెంటివ్ సైబర్ పోలీసింగ్‌ను అభివృద్ధి చేస్తున్నామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరించారు. మ్యూల్ ఖాతాల నిర్వాహకులు, సిమ్ కార్డుల సరఫరాదారులు, నకిలీ కేవైసీ హ్యాండ్లర్లు, పేమెంట్ అగ్రిగేటర్లు, క్రిప్టో హ్యాండ్లర్లు, టెక్నికల్ సపోర్టు ఏజెంట్లు, డేటా సరఫరాదారులు, సోషల్ ఇంజినీరింగ్ ఆపరేటివ్‌లు, అంతర్జాతీయ డిజిటల్ ఫ్రాడ్ సిండికేట్లు వంటి వ్యవస్థల ద్వారా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. ఈ తరహా నేరాలు ఆర్థిక భద్రతకే కాకుండా, దేశ అంతర్గత భద్రతకు ముప్పుగా మారాయన్నారు. అందుకే సైబర్ నేరగాళ్ల డేటాను సిద్ధం చేస్తున్నామని డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా పేర్కొన్నారు. వారిపై సైబర్ క్రిమినల్ షీట్లు తెరుస్తున్నామన్నారు. వీరు ఎలాంటి మోసాలకు పాల్పడే అవకాశముందో ముందే తెలుసుకునేలా ఫ్రాడ్ ప్యాటర్న్స్ పరిశీలిస్తామని అవి జరగకుండా ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

ఆన్‌లైన్‌లో ఆర్థిక మోసాలు, పెట్టుబడులు, ట్రేడింగ్ స్కామ్‌లు, ఫిషింగ్, ఓటీపీ, మోసాలు, అదే విధంగా రుణ యాప్‌లను అడ్డం పెట్టుకుని మోసాలు, సెక్స్‌టార్షన్స్, క్రిప్టో మోసాలు, సిమ్ స్వాపింగ్, సోషల్ మీడియా మోసాలు, ఐడెంటిటీ థెఫ్ట్, మ్యూల్ ఖాతాల నిర్వహణ, డార్క్ వెబ్ కార్యకలాపాలు, వ్యవస్థీకృతంగా డిజిటల్ మోసాలు చేసేవారందరిపైనా ఈ సైబర్ క్రిమినల్ షీట్లను తెరుస్తారు.

**సైబర్ నేరగాళ్ల డేటాబేస్ తయారు:** అంతేకాకుండా విదేశాల్లో ఉద్యోగ అవకాశాలంటూ సైబర్ నేరగాళ్ల పన్నిన ఎరకు చిక్కుకుపోయి అక్కడికి వెళ్లాక వారి ఆధ్వర్యంలో నడిచే సైబర్ నేరాల కాంపౌండ్లలో పనిచేసి, భారత్‌కు తిరిగివచ్చాక సైతం మళ్లీ అవే నేరాలకు పాల్పడుతున్న వారిపైనా పటిష్ఠమైన నిఘాను పెడతారు. సైబర్ నేరగాళ్లకు సిమ్‌కార్డులు, అద్దె బ్యాంకు ఖాతాలు, డిజిటల్ వాలెట్లు సరఫరా చేస్తున్న వారిపైనా, పట్టణ ప్రాంతాలు, వసతిగృహాలు, అద్దె ఇళ్లల్లో ఉంటూ సైబర్ నేరాల ముఠాల తరఫున పనిచేసే వ్యక్తులపైనా ప్రధానంగా నిఘాను ఉంచుతారు. వ్యక్తిగత వివరాలు, తాజా ఫొటోలు, మొబైల్ నంబర్లు, ఈ మెయిల్ ఐడీలు, బ్యాంకు ఖాతాలు, మ్యూల్ ఖాతాల లింకేజీలు వంటి వివరాలతో సైబర్ నేరగాళ్ల డేటాబేస్ తయారు చేస్తున్నారు.

**నేరగాళ్ల ప్రదేశాలకు జియో ట్యాగింగ్:** సైబర్ మోసగాళ్ల సోషల్ మీడియా ఖాతాలు, క్రిప్టో వాలెట్‌ల ఐడీలు, అనుచరుల వివరాలు, వారి సొంతూరు, ప్రస్తుత నివాసం, నేరచరిత్ర, గతంలో జైలుకు వెళ్లారా, నేరాలకు పాల్పడే తీరు మొదలైన అంశాలు ఈ డేటాబేస్‌లో ఉంటాయి. దీన్ని ఎప్పటికప్పుడు నవీకరిస్తుంటారు. సైబర్ నేరగాళ్ల నివాసాలు, వారు ఎక్కువగా తిరిగే ప్రదేశాలను జియో ట్యాగింగ్ చేస్తారు. సైబర్ నేరాలు అధికంగా జరిగే క్లస్టర్లు, హాట్‌స్పాట్‌లను గుర్తిస్తారు. అదే విధంగా మ్యూల్ ఖాతాల ఆపరేటర్లు, ఆ ఖాతాలను సమకూర్చేవారు అధికంగా ఉన్న ప్రాంతాలనూ మ్యాపింగ్ చేస్తారు. ఆ తర్వాత ఈ వివరాలన్నింటినీ జిల్లా స్థాయిలో సర్వైలెన్స్, కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థలతో అనుసంధానిస్తారు.




**ఇంటెలిజెన్స్ యూనిట్లతో సమన్వయం:** సైబర్ నేరాల్లో మోసాలకు ప్రధానంగా మ్యూల్ ఖాతాలనే వాడుతున్నారు. అందుకే మ్యూల్ ఖాతాలు కలిగి ఉన్నవారు, అనుమానాస్పద ఖాతాలున్న వారు, సైబర్ మోసాలకు సంబంధించిన సొమ్ము పదే పదే జమవుతున్న ఖాతాలను గుర్తించి డేటాబేస్ రూపొందిస్తారు. బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్లతో సమన్వయం చేసుకుంటూ ఈ సమాచా రాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తారు. ఏపిలోని సైబర్ నేరగాళ్లకు పొరుగు రాష్ట్రాల ముఠాలతో లింకులు ఉంటున్నాయి. ఇతర రాష్ట్రాల్లోని నేరగాళ్లు ఏపిలోని ప్రజల్ని లక్ష్యంగా చేసుకుంటున్నారు. అందుకే ఇతర రాష్ట్రాల్లోని సైబర్ నేరగాళ్ల డేటాను సైతం సేకరిస్తారు.

## పేర్ని నాని బహిరంగ క్షమాపణ చెప్పాలి

### - రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం డిమాండ్

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి పేర్ని నాని ఇటీవల మీడియాతో మాట్లాడుతూ పోలీస్ శాఖ సంక్షేమంపై సరియైన అవగాహన లేకుండా నిరాధారమైన అసత్య ఆరోపణలు చేయడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తూ ఇటువంటి నిరాధారమైన, అసత్య విమర్శలు చేయడం బాధ్యత గల మాజీ మంత్రి మానుకొని పోలీసులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని పోలీసు శాఖలో ఆర్డర్లీ విధానం 1979 సంవత్సరంలోనే జీవో ఎం.ఎస్ నెం. 612 మేరకు రద్దు చేయబడినదన్న విషయం తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పోలీసు సిబ్బంది వారి కుటుంబాల సంక్షేమంపై ప్రత్యేకమైన చొరవ తీసుకొని ఈ సంవత్సరం దాదాపు రూ. 430 కోట్లు బకాయిలు చెల్లించి రెండు అడిషనల్ సరెండర్ లీవులను మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. ఇక పోలీసు శాఖలో కేవలం నాలుగు సరెండర్/ అడిషనల్ సరెండర్ లీవ్ బకాయిలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి.

పోలీస్ శాఖలో ఏపి ఎస్పి విభాగంలో అనేక సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న 300 మంది హెడ్ కానిస్టేబుల్‌లకు ఎఆర్ ఎస్ఐలుగా పదోన్నతులు కల్పించి, 113 మంది ఏపిఎస్పి కానిస్టేబుల్‌లను సంబంధిత జీవోల మేరకు కన్వర్షన్‌పై పంపుతూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను పరిశీలించుకోవాలని పోలీస్ అధికారుల సంఘం కోరింది. ఇటీవల రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, పోలీసు సంక్షేమానికి కృషి చేయడంలో భాగంగా పోలీస్ సిబ్బంది పుట్టినరోజు, వివాహ రోజు కుటుంబాలతో సంతోషంగా గడిపేందుకు ప్రత్యేక లీవును 13ఏప్రిల్ 2026న మంజూరు చేసిన ఉత్తర్వులను పరిశీలించిన సూచించింది. 57 సంవత్సరాల వయసు దాటిన పోలీసు సిబ్బందికి బందోబస్తు విధులలో కొంత మినహాయింపు ఇస్తూ తేదీ: 08-06-2026న జారీ చేసిన సర్క్యులర్సును, ఇటీవల సిబ్బంది సంక్షేమం దృష్ట్యా పోలీసు భద్రత స్కీంలో ఇచ్చే రుణాలను పెంచుతూ, వడ్డీ శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాలను కూడా ఒకసారి పరిశీలించుకోవాలని తెలియజేస్తున్నావని పోలీసు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనకుల శ్రీనివాసరావు తెలిపారు.

## కేశినేని నాని ఆర్థిక నేరస్తుడు

### విజయవాడ ఎంపి శివనాథ్ ఆరోపణ

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ రాజకీయాల్లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని), మాజీ ఎంపీ కేశినేని శ్రీనివాస్( నాని' మధ్య వివాదం తారాస్థాయికి చేరింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకుంటూ ఏపీ రాజకీయాల్లో హీట్ పెంచేస్తున్నారు. ఇప్పటికే తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ కేశినేని నానిపై ప్రస్తుత విజయవాడ ఎంపీ, ఆయన సోదరుడు కేశినేని చిన్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నానిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని మాజీ ఎంపీ కేశినేని నానిపై తీవ్ర ఆరోపణలు చేశారు. కేశినేని నాని రూ.120కోట్ల బ్యాంకు కుంభకోణానికి పాల్పడ్డారని అన్నారు. రుణాలిచ్చే జాతీయ బ్యాంకులు రైతులు రెండు వాయిదాలు కట్టకుంటే పొలం లాక్కుంటారు, మూడు వాయిదాలు కట్టకుంటే ఆటో డ్రైవర్ల నుంచి వాహనం లాక్కుంటారు. ప్రజా ధనం లూటీ చేసిన మాజీ ఎంపీ రుణం గురించి పట్టించుకోని బ్యాంకు అధికారులు ఎవరితో లాలూచీ పడ్డారు? అంటూ చిన్ని ప్రశ్నించారు.న్యాయ వ్యవస్థలో చిన్న లూప్ హోల్ అడ్డంపెట్టుకుని న్యాయస్థానాలనుసైతం కేశినేని నాని తప్పుదోవ పట్టించారని, తనపై పోటీ చేసిన అభ్యర్థుల్ని ఫ్రాడ్ అనటం కేశినేని నానికి అలవాటని కేశినేని చిన్ని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రజారాజ్యం పార్టీ నుంచి బయటకొస్తూ చిరంజీవి, పవన్ కళ్యాణ్‌లనూ విమర్శించాడు. ఒక్క సాక్షి మీడియా, జగన్‌ను తప్ప ఇతరులదరినీ విరమర్శించే నాని ఆంతర్యం ఏంటి? అంటూ చిన్ని ప్రశ్నించారు. జగన్ పంథాలోనే దొంగే దొంగా దొంగా అని అరిచినట్లు చేయటం నానికి అలవాటు. సామాజిక మాధ్యమం వేదికగా నాని నాపై చేసేది అసత్య ఆరోపణలే. దీనిపై పోలీసులు తమ పని తాను చేసుకెళ్తున్నారు. విజయవాడ ప్రజలకు, అలాగే చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్‌లకు మాత్రమే తాను జవాబుదారినని, సోషల్ మీడియా పోస్టులకు కాదని పేర్కొన్నారు. తనపై చేసే ఆరోపణలకు సరైన ఆధారాలు ఉంటే వాటికి సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానని కేశినేని చిన్నీ స్పష్టం చేశారు.

## నవజాత శిశువుల ఆరోగ్య ప్రమాణాల గుర్తింపునకు ఏఐ ఆధారిత సేవలు

**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** నవజాత శిశువుల ఆరోగ్య ప్రమాణాల గుర్తింపునకు ఏఐ ఆధారిత సేవలు ఆశావర్కర్లు ఉపయోగించేం దుకు వీలుగా యాప్‌తో ఏపి ప్రభుత్వం అనుసంధానం చేయనుంది. యాప్ పనితీరును పూర్తిస్థాయిలో తెలుసుకునేందుకు ముందుగా 1000 మంది నవజాత శిశువుల వీడియోలు తీయనున్నారు. ఈ ప్రయోగాత్మక ప్రక్రియను మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలోని కొప్పురావు కాలనీ, కాజా, ఇందిరానగర్, ఎర్రబాలెం పట్టణ ఆరోగ్య కేంద్రాలు, పెదవడ్లపూడి పిహెచ్‌సి పరిధిలో ప్రారంభించారు. నవజాత శిశువుల ఆరోగ్య ప్రమాణాలను "శిశు మాపన్" యాప్ ద్వారా గుర్తించేలా అక్కడ పనిచేసే ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు శిక్షణ ఇస్తున్నారు. శిశు మాపన్ యాప్ ద్వారా శిశువును తాకకుండానే మొబైల్‌తో వీడియో తీసి వివరాలు నమోదు చేసే వెసులుబాటు దక్కుతుంది. ఈ యాప్ ద్వారా వైద్యారోగ్య సిబ్బందిపై పనిభారం తగ్గుతుంది.

నవజాత శిశువుల ఎదుగుదలలో లోపాలను గుర్తించేందుకు శిశు మాపన్ యాప్ ఉపయోగపడుతుందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వారిలో ఆరోగ్య సమస్య ఉంటే ఆయా ప్రాంతాల వైద్యాధికారులకు అలర్ట్ వెళ్తుందని చెప్పారు. తద్వారా పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించే వీలుంటుందని పేర్కొన్నారు. ఈ ఫలితాల ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏఐ ఆధారిత సేవల ద్వారా నవజాత శిశువుల ఆరోగ్య ప్రమాణాల గుర్తింపు ప్రక్రియను ప్రారంభిస్తామని సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

## వైసిపి ఫేస్‌బుక్ పేజీని బ్లాక్ చేసారు

### • మాజీ సిఎం వైఎస్ జగన్ ఆరోపణ



**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీసీ పార్టీ అధికారిక ఫేస్‌బుక్ పేజీని భారతదేశంలో కనిపించకుండా చేశారని, ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యేనని ఆ పార్టీ అధినేత జగన్ ఆరోపించారు. ఏపీ కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే కక్షపూరితంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ ఏడాది ప్రారంభంలో తమ పార్టీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను తొలగించారని, ఇప్పుడు ఫేస్‌బుక్ పేజీని లక్ష్యంగా చేసుకున్నారని జగన్ ఒక ప్రకటనలో తెలిపారు. "ఇది కేవలం వైసీపీపై జరిగిన దాడి కాదు. ప్రజాస్వామ్య విలువలు, భావప్రకటనా స్వేచ్ఛపై జరిగిన దాడి" అని ఆయన పేర్కొన్నారు. ఇలా ప్రతిపక్ష పార్టీ అధికారిక ఖాతాలను నిలిపివేయడం ప్రమాదకరమని, ఇది పూర్తిగా అప్రజాస్వామికమని అన్నారు. అమరావతి రాజధాని ఖర్చులు, డీఎస్సీ ప్రక్రియలో అవకతవకలు, టీటీడీ నెయ్యి టెండర్లు వంటి అంశాలపై ఆధారాలతో సహా అవినీతిని బయటపెడుతుండటంతోనే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు దిగుతోందని జగన్ ఆరోపించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలపై న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా పోరాడతామని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులు, సెన్సార్‌షిప్‌తో తమ గొంతును అణిచివేయలేరని, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడంలో వెనక్కి తగ్గేది లేదని తేల్చి చెప్పారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడేందుకు, తమ ఫేస్‌బుక్ పేజీని తక్షణమే పునరుద్ధరించాలని జగన్ డిమాండ్ చేశారు.

## మైనార్టీ విద్యార్థులకు అత్యుత్తమ రెసిడెన్షియల్ విద్య

### ●250 మంది విద్యార్థులకు ప్రముఖ విద్యా సంస్థల్లో ప్రవేశాలు ● బాలికల ఎంపిక 41 శాతానికి చేరడం శుభపరిణామం ● మంత్రి ఫరూఖ్ ● మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తుకు వక్ఫ్ బోర్డు భరోసా



**విజయవాడ, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి:** పేదరికంలో ఉన్న మైనార్టీ ఆడపిల్లలు, విద్యార్థులు ఉన్నత చదువుల ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని మైనారిటీ సంక్షేమ, న్యాయ, వక్ఫ్,ఉర్దూ అకాడమి శాఖల మంత్రి ఎన్ఎమ్‌డి. ఫరూఖ్ అన్నారు. మైనార్టీ విద్యార్థులకు రూ.6 కోట్లతో అత్యుత్తమ రెసిడెన్షియల్ విద్య అందిస్తుందన్నారు. రాష్ట్ర మైనార్టీ సంక్షేమం, వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తాలిమ్ ఏ హునర్ టాలెంట్ టెస్ట్‌లో ఉత్తీర్ణులైన 250 మంది విద్యార్థులకు కాలేజ్ అలాట్మెంట్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి మైనారిటీ సంక్షేమ, న్యాయ, వక్ఫ్, ఉర్దూ అకాడమీ శాఖల మంత్రి ఫరూఖ్ హాజరై మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనా కాలంలో ముస్లిం విద్యార్థులు బాగా చదువుకుని మంచి స్థాయికి చేరుకున్నారన్నారు. రాష్ట్ర రాష్ట్ర మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతి, విద్యా వికాసమే ధ్యేయంగా వక్ఫ్ బోర్డు తీసుకున్న నిర్ణయాలు అభినందనీయమని, ఇవి మైనారిటీల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతాయన్నారు. రాష్ట్రంలో వక్ఫ్ బోర్డుకు ఉన్న దాదాపు 11,000 ఎకరాల భూములను కాపాడుకుంటూ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు వంటి నగరాల్లో ఉన్న విలువైన వక్ఫ్ ఆస్తులను వాణిజ్యపరంగా అభివృద్ధి చేసి బోర్డు ఆదాయాన్ని పెంచాలని పిలుపునిచ్చారు. ఆక్రమణలకు గురైన మిగిలిన భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చట్టపరమైన చర్యలు వేగవంతం చేయనున్నామన్నారు. వక్ఫ్ బోర్డు తీసుకున్న ఈ అద్భుతమైన నిర్ణయాలకు ప్రభుత్వం తరఫున, కలెక్టర్ల ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. తాలీమ్ఎ హునర్‌లో 250 మంది మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి, వారి చదువు కోసం దాదాపు ఆరు కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 7,400 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 6,605 మంది పిల్లల నుంచి ఈ విద్యార్థులను ఉచిత రెసిడెన్షియల్ విద్య కార్యక్రమానికి ఎంపిక చేశామన్నారు. ఎంపికైన విద్యార్థులను విజయవాడలోని చైతన్య గోశాల క్యాంపస్‌లో చేర్పించి, ఉన్నత విద్యను అందించబోతున్నట్లు చైర్మన్ ప్రకటించారు.

స్థానిక పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ముస్లిం సోదరులతో మా కుటుంబానికి దశాబ్దాలుగా ఉన్న వ్యాపార, సాంస్కృతిక సంబంధాలను గుర్తుచేసుకున్నారు. తల్లికి వందనం ద్వారా ముస్లిం విద్యార్థులకు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికీ 15,000 చొప్పున అందుతుందని, దీనివల్ల వెనుకబడిన ముస్లిం కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 7,400 దరఖాస్తుల నుంచి ఎంపికైన విద్యార్థులను వక్ఫ్ బోర్డ్ ఖర్చులతో రాష్ట్రంలోని ఉత్తమ కార్పొరేట్ కాలేజీలలో చేర్పించడాన్ని అభినందించారు.

శాసన మండలి సభ్యులు జకియా ఖానమ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎవ్వరూ చేయని విధంగా పేద ముస్లిం విద్యార్థుల కార్పొరేట్ చదువుల కోసం వక్ఫ్ బోర్డు చైర్మన్ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. ఎంపికైన 250మంది విద్యార్థులు బాగా చదువుకుని, సమాజంలో ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని, కమ్యూనిటీకి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

మైనార్టీ వ్యవహారాల సలహాదారు షరీఫ్ మహ్మద్ మాట్లాడుతూ ముస్లిం విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న వక్ఫ్ బోర్డు కల్పిస్తున్న ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో రాణించాలని సూచించారు. క్రమశిక్షణ, కష్టపడి చదవడం ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యతోనే కుటుంబాల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి బాధ్యతగా స్వీకరించాలని అన్నారు.

శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఏ కుటుంబంలో విద్యాధికులు ఉంటారో ఆ కుటుంబం అన్ని విధాలుగా ముందుకు వెళ్తుందని, నూరు శాతం అక్షరాస్యత సాధించడంలో తల్లిదండ్రుల చిత్తశుద్ధి ముఖ్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 1995 లో వేసిన విద్యా పునాదుల వల్లే నేడు రాష్ట్రంలో విద్యాధికులు పెరుగుతున్నారని, పిల్లలను బడికి పంపడంపై ఆయనకున్న గట్టి సంకల్పాన్ని గుర్తుచేశారు.

శాసనసభ్యులు మహ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లిం సమాజం సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి విద్యే ఏకైక మార్గమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తెచ్చిన ఉమ్మీద్ పోర్టల్ బడ్జెట్ ద్వారా రాష్ట్రంలో 65 వేల ఎకరాల వక్ఫ్ ఆస్తులను కాపాడటం జరిగిందని చెప్పారు. ఈ మంచి విద్యా కార్యక్రమానికి తన వంతుగా లక్ష రూపాయల విరాళం ప్రకటిస్తూ, భవిష్యత్తులో మరింత సహాయం చేస్తానని హామీ చేశారు.రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ మహమ్మద్ ఫరూఖ్ షుబ్లీ మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే మొదటిసారిగా వక్ఫ్ బోర్డు ఆదాయాన్ని మైనారిటీ విద్యార్థుల ప్రయోజనాల కోసం కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సభ ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నారన్నారు. ప్రభుత్వ సహాయాన్ని గుర్తించి, విద్యార్థుల సంఖ్యను భవిష్యత్తులో 2,500 కి పెంచుకునేలా కమ్యూనిటీ నుండి మంచి స్పందన రావాలని కోరారు.

## వేదోక్తంగా సూర్య ఉపాసన






సూర్య ఉపాసన సేవ

**ఇంద్రకీలాద్రి, జూన్ 14 ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం వేదోక్తంగా సూర్య ఉపాసన సేవ నిర్వహించారు. ఆదివారం ఉదయము సూర్యోపాసన సేవ అత్యంత వైభవంగా నిర్వహించబడింది. లోక కల్యాణార్థం, భక్తుల క్షేమం కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ వేదపండితులు వేద పఠనంతో ఆదిత్యుని స్తుతిస్తూ ద్వాదశాదిత్యులతో పాటు ప్రత్యక్షనారాయ ణుని పూజించారు. అరుణ పారాయణం, మహాసౌర పారాయణం, ఆదిత్య హృదయం, సూర్య అష్టోత్తర శతనామావళిని పఠిస్తూ సూర్య భగవానుడికి ప్రత్యేక అర్చనలు చేశారు. శ్రీ స్వామివార్లకు ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.

**భక్తుల రద్దీ:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఇఓ వికె శీనానాయక్ ఆలయమంతా తిరుగుతూ ఎప్పటికప్పుడు భక్తులకు సులభంగా, శీఘ్రంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, పాలకమండలి సభ్యులు రాఘవరాజు క్యూలైన్లను క్రమబద్ధీకరించి భక్తులకు సేవలందించారు. క్యూలైన్లలో భక్తులకు మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు. దుర్గమ్మవారిని సినీ సంగీత దర్శకుడు కోటి ఆదివారం దర్శించుకున్నారు.

15-06pg10.qxd:15-06pg10.qxd 1/1/02 6:57 AM Page 1






# తళుక్కుమన్న ఇండియన్

ప్రపంచాన్ని సాకర్ ఫీవర్ ఊపేస్తోంది. దీనికి భారత్ కూడా మినహాయింపేమీ కాదు. మన జట్టు ప్రపంచకప్ ఆడకున్నా తమ ఫేవరెట్ జట్ల ఆటను ఆస్వాదించడానికి రాత్రిళ్లు జాగారం చేస్తున్నారు. అయితే మన టీమ్ లేని లోటును మనవాడు భర్తీ చేస్తున్నాడు. ప్రస్తుత సాకర్ కప్‌లో ఓ ఇండియన్ మెరిశాడు. భారతీయ మూలాలున్న వింగర్ నిషాన్ మాథ్యూ వేలు పిళ్లై... ప్రస్తుత ఫిఫా వరల్డ్ కప్‌లో అరంగేట్రం చేశాడు. భారత సంతతికి చెందిన ఓ ప్లేయర్ ఫిఫా వరల్డ్ కప్ ఆడటం ఇదే మొదటిసారి.

(వార్త క్రీడా విభాగం)

నిషాన్ మాథ్యూ వేలు పిళ్ళై...తుర్కియేతో మ్యాచ్‌లో ఆస్ట్రేలియాకు ఆడాడు. 61వ నిమిషం తర్వాత సబ్ స్టిట్యూట్‌గా ఎంట్రీ ఇచ్చాడు. 61వ నిమిషంలో గోల్ చేసిన ఇరన్కుండా స్థానంలో నిషాన్ గ్రౌండ్‌లోకి వచ్చాడు. మ్యాచ్ చివరికంటా ఆడాడు. అప్పటికే ఆస్ట్రేలియా 2-0 గోల్స్‌తో స్పష్టమైన ఆధిక్యంలో ఉండడంతో కోచ్ సలహాల మేరకు నిషాన్ డిఫెన్స్‌పైనే ఫోకస్ పెట్టాడు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించడంతో నిషాన్ ఎంట్రీ మ్యాచ్ చిరకాలం గుర్తిండిపోయేలా మారింది.

నిషాన్ వేలు పిళ్ళై మలయాళీ. స్వరాష్ట్రం కేరళ. నిషాన్ తల్లి గిల్లియన్ వేలుపిళ్ళై మలయాళీ. ఆమె ఆంగ్లో ఇండియన్. ఆస్ట్రేలియాలో స్థిరపడ్డారు. నిషాన్ మే7, 2001లో మెల్‌బోర్న్‌లో జన్మించారు. తల్లి ప్రోత్సాహంతో మెల్‌బోర్న్ విక్టరీ అకాడమీలో శిక్షణ పొందాడు. స్థానిక క్లబ్ నుంచి ఎదిగాడు. 2024లో ఆస్ట్రేలియా జట్టులో అరంగేట్రం చేశాడు. చైనాతో జరిగిన ఫిఫా వరల్డ్ కప్ క్వాలిఫయర్‌లో సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన ఏడు నిమిషాల్లోనే గోల్ చేశాడు. ఆస్ట్రేలియాకు 3-1 విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ గోల్ తర్వాత నిషాన్ పై ఆస్ట్రేలియా జట్టు మేనేజ్మెంట్ కు నమ్మకం పెరిగింది. ఏకంగా ఫిఫా ప్రపంచకప్‌లో ఆడే జట్టులో చోటు కల్పించింది.

తాజాగా టర్కీతో జరిగిన మ్యాచ్ కలుపుకుని ఇప్పటివరకు నిషాన్ మాథ్యూ వేలు పిళ్ళై ... 8 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. మూడు గోల్స్ నమోదు చేశాడు. ఆ మూడు గోల్స్ కూడా వరల్డ్ కప్ క్వాలిఫయర్లలో చేసినవే. ఈ ప్రదర్శనలే 26 మంది ఆస్ట్రేలియా సాకర్ జట్టులో నిషాన్‌కు చోటు కల్పించాయి.

# డ్రాతో సరిపెట్టిన సాంబా : బ్రెజిల్ స్పీడ్‌కు మొరాకో బ్రేక్

## 36 యేళ్ల తర్వాత స్కాట్లాండ్ గెలుపు బోణీ * టర్కీపై కంగారూల్ * నేడు ట్యూనీషియాతో నెదర్లాండ్స్ ఢీ

**న్యూజెర్సీ, జూన్ 14:** ఫిఫా ప్రపంచకప్‌ను అయిదుసార్లు ఛాంపియన్ బ్రెజిల్ నిస్సారంగా ప్రారంభించింది. సాంబా అభిమానుల ఆశలపై నీళ్లు చల్లుతూ గ్రూప్-సి తొలిమ్యాచ్‌లో మొరాకోతో 1-1తో డ్రాగా ముగించింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించింది.

గాయంతో నెయ్‌మార్ ఈ మ్యాచ్‌కు దూరం కావడం సాంబా అవకాశాలను దెబ్బతీసింది. యువ ఆటగాళ్లు స్థాయికి తగ్గ ప్రతిభ చాటలేకపోయారు. ఈ మ్యాచ్ ఆరంభం నుంచే మొరాకో దూకుడుగా ఆడింది. అష్రాఫ్ హాకీమి, నీల్ ఎల్ ఐనౌయి వరుసగా గోల్ పోస్ట్‌పై వరుసగా దాడులు చేస్తూ బ్రెజిల్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. ఎట్టకేలకు ఈ వ్యూహం 21వ నిమిషంలో ఫలించింది. బ్రాహిమ్ డియాజ్ అందించిన చక్కటి పాస్‌ను అందుకున్న మొరాకో ఫార్వర్డ్ ఇస్మాయిల్ సైబారీ.. బ్రెజిల్ డిఫెండర్లు మార్క్వినోస్, గాబ్రియెల్ మగల్హాస్‌లను బోల్తా కొట్టిస్తూ అద్భుతమైన ఫీల్డ్ గోల్‌ను సాధించిపెట్టాడు. ఈ గోల్‌తో మొరాకో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత 32వ నిమిషంలో బ్రెజిల్ స్టార్ వినీషియస్ జూనియర్ సూపర్ గోల్‌తో స్కోర్ 1-1 సమం చేశాడు.

రెండో అర్ధభాగంలో ఇరు జట్లు గోల్ చేయడంలో విఫలమయ్యాయి. బ్రెజిల్ సూపర్ స్టార్లు రాఫిన్హా, డానిలో, ఇగోర్ థియాగో చేసిన ప్రయత్నాలు కూడా ఫెయిల్ అయ్యాయి. మ్యాచ్ చివరి నిమిషాల్లో మొరాకో ఆటగాడు ఎల్ ఐనౌయి కొట్టిన లాంగ్‌రేంజ్ షాట్‌ను బ్రెజిల్ గోల్ కీపర్ అలిసన్ అద్భుతంగా అడ్డుకుని జట్టును ఓటమి నుంచి కాపాడాడు. కాగా 1934 నుంచి ఫిఫా ప్రపంచకప్‌లో తమ ఆరంభ మ్యాచ్‌లో బ్రెజిల్ ఒక్కసారి కూడా ఓడిపోలేదు. ఈ డ్రాతో తన అజేయ రికార్డును కొనసాగించింది. బ్రెజిల్ తదుపరి మ్యాచ్‌లో హైతీతో తలపడనుండగా, మొరాకో జట్టు స్కాట్లాండ్‌ను ఎదుర్కోనుంది.

### విజయం కోసం 36 యేళ్లు

గ్రూప్-సి మరో మ్యాచ్‌లో స్కాట్లాండ్ ఏకైక గోల్‌తో హైతీపై గెలుపొందింది. 36 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ సాకర్ ప్రపంచకప్‌లో విజయం నమోదుచేసింది. చివరిసారిగా 1990లో స్వీడన్‌పై 2-1గోల్స్ తేడాతో నెగ్గిన స్కాట్లాండ్.. మరో గెలుపు కోసం ఇన్నాళ్లు వేచిచూసింది. ఆరంభం నుంచి ఇరు జట్లు డిఫెన్స్‌కే ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చాయి. ఆ తర్వాత ఒక్కసారిగా స్కాట్లాండ్ గేమ్ ప్లాన్ మార్చింది. వరుసగా హైతీ గోల్ పోస్ట్‌పై దాడులు చేసింది. చివరకు 28వ నిమిషంలో జాన్ మెక్‌గిన్ గోల్ చేసి స్కాట్లాండ్‌కు 1-0 ఆధిక్యం అందించాడు. ఈ మ్యాచ్‌లో నమోదైన ఏకైక గోల్ ఇదే. ఆ తర్వాత హైతీ గోల్స్ సమం చేసేందుకు ప్రయత్నించింది. అయితే స్కాట్లాండ్ రక్షణ ఫంక్తిని ఛేధించడంలో విఫలమైంది. హైతీ 13 సార్లు గోల్ పోస్ట్‌ను టార్గెట్ చేసినా గోల్ చేయలేకపోయింది. ఈ విజయంతో స్కాట్లాండ్ గ్రూప్-సిలో అగ్రస్థానంలో నిలిచింది.





### ఆస్ట్రేలియా దూకుడు

ఫిఫా వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. కెనడాలోని వాంకోవర్ వేదికగా జరిగిన గ్రూప్-డి మ్యాచ్‌లో టర్కీపై 2-0 తేడాతో ఘన విజయం సాధించింది. 24 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ప్రపంచకప్ బరిలోకి దిగిన టర్కీకి కంగారూలు షాక్ ఇచ్చారు. మ్యాచ్ ప్రారంభమైన 27వ నిమిషంలోనే ఆస్ట్రేలియా యువ ఫార్వర్డ్ ఆటగాడు నెస్టోరీ ఇరాన్‌కుందా అద్భుతమైన కౌంటర్ ఎటాకింగ్ గోల్‌తో జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ప్రపంచకప్ చరిత్రలో ఆస్ట్రేలియా తరఫున గోల్ చేసిన అతి పిన్న వయస్కుడిగా ఇరాన్‌కుందా రికార్డు సృష్టించాడు.

ఆ తర్వాత టర్కీ ఆటగాళ్లు మ్యాచ్‌ను డ్రా చేయడానికి తీవ్రంగా శ్రమించినప్పటికీ ఆస్ట్రేలియా డిఫెన్స్ దాన్ని తిప్పికొట్టింది. ముఖ్యంగా 75వ నిమిషంలో మిడ్‌ఫీల్డర్ కానర్ మెట్‌కాఫ్ బాక్స్ వెలుపల నుండి ఒక అద్భుతమైన లో షాట్‌తో రెండో గోల్ అందించి ఆస్ట్రేలియా విజయాన్ని ఖాయం చేశాడు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 22 ఏళ్ల యువ గోల్‌కీపర్ పాట్రిక్ బీచ్ అసాధారణ ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నాడు. టర్కీ జట్టు చేసిన పలు ప్రమాదకరమైన గోల్ ప్రయత్నాలను సమర్థవంతంగా అడ్డుకున్నాడు. ఈ విజయంతో ఆస్ట్రేలియా ఆస్ట్రేలియా ఖాతాలో మూడు పాయింట్లు చేరాయి. ఈ గ్రూప్‌లో పరాగ్వేపై నెగ్గిన అమెరికా అగ్రస్థానంలో ఉండగా, ఆస్ట్రేలియా రెండో స్థానంలో కొనసాగుతోంది.

# టి20 ప్రపంచకప్‌లో భారత్ శుభారంభం




**బర్మింగ్హామ్:** ఇంగ్లాండ్ వేదికగా జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా శుభారంభం చేసింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపిన భారత మహిళల జట్టు... గ్రూప్-1 తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 64 పరుగులతో ఘనవిజయం సాధించింది. ఐసీసీ టోర్నీల్లో మరోసారి భారత్ జోరుకు పాకిస్థాన్ తలొగ్గింది. 171 పరుగుల లక్ష్య ఛేధనలో పాక్‌కు టీమిండియా స్పిన్నర్లు ముచ్చెమటలు పట్టించారు. 17 ఓవర్లలోనే 106 పరుగులకు కుప్పకూల్చారు.

మొదట బ్యాటింగ్ చేసిన భారత్ విమెన్ టీమ్ ఆరంభంలో తడబడింది. 18 పరుగులకే షఫాలీ, రోడ్రిగ్స్ వికెట్లను కోల్పోయింది. ఓపెనర్ స్మృతి మంధాన(44 బంతుల్లో 68) అర్ధ శతకంతో కదం తొక్కగా.. హర్మన్‌ప్రీత్ కౌర్(35 బంతుల్లో 36) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో భారత్ కోలుకుంది. స్లాగ్ ఓవర్లలో రీచా ఘోష్(17 బంతుల్లో 34), దీప్తి శర్మ(9 బంతుల్లో 12) తుఫాన్ బ్యాటింగ్‌తో రెచ్చిపోయారు. దీంతో భారత్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 రన్స్ చేసింది. 171 పరుగుల ఛేదనను పాక్ ధాటిగానే ఆరంభించింది. తొలి వికెట్‌కు 38 పరుగులు చేసింది. ఈ దశలో స్పిన్నర్ల ఎంట్రీతో ఒక్కసారిగా కుప్పకూలింది. దీప్తి శర్మ(10 రన్స్‌కు 5 వికెట్లు), శ్రీచరణి(21 రన్స్‌కు 3 వికెట్లు) బంతిని తిప్పేసి మ్యాచ్‌ను టీమిండియా వైపు మరల్చారు. దీంతో పాక్ వేగంగా వికెట్లు కోల్పోయింది. 17వ ఓవర్లో దిప్తి శర్మ ఏకంగా మూడు వికెట్లు తీసి పాక్‌ను 106 పరుగులకు ఆలౌట్ చేసింది. పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ మునీబా అలీ(41) టాప్ స్కోరర్‌గా నిలిచింది.

# స్వర్ణంతో మెరిసిన భారత్ ఆర్చర్లు

**షాంఘై:** అంతర్జాతీయ వేదికపై భారత ఆర్చర్లు అదరగొట్టారు. చైనాలోని షాంఘై వేదికగా జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్ స్టేజ్3 రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో కుంకుమ్ మొహోద్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవర స్వర్ణంతో మెరిశారు. ఫైనల్లో ఒలింపిక్ ఛాంపి యన్స్ దక్షిణ కొరియా జోడీ ఓహ్ యేజిన్, కిమ్ జెడివోక్‌పై భారత్ జోడీ అద్భుత విజయం సాధించింది. దీంతో ఒలింపిక్ ఛాంపియన్ కొరియా సిల్వర్‌తో సరిపెట్టింది.

ఆంటిల్యాలో జరిగిన వరల్డ్ కప్ ఆర్చరీలో భారత పతకం ఆశలు మోసిన ధీరజ్ బొమ్మదేవర, కుంకుమ్ మొహోద్ ఫైనల్లో గురితప్పని లక్ష్యంతో దూసుకెళ్లారు. తొలి రెండు రౌండ్లలో 37-36, 37-36తో ఆధిక్యం చాటారు. ఇక మూడో రౌండ్‌లోనూ పోటాపోటీగా పాయింట్లు స్కోరు చేశారు. 39-39తో ఇరు జట్లూ సమంగా నిలిచాయి. ఓవరాల్‌గా భారత్ జోడీ 113-111 పాయింట్ల తేడాతో విజేతగా అవతరించింది. మిక్స్‌డ్ ఈవెంట్‌లో ధీరజ్, కుంకుమ్‌కు ఇదే తొలి వరల్డ్ కప్ గోల్డ్ మెడల్. ఇక నాలుగేళ్ల తర్వాత భారత్ వరల్డ్ కప్ స్టేజ్‌లో ఈ విభాగంలో పసిడి పతకం సాధించింది. చివరిసారిగా 2022 ఈవెంట్‌లో రిధి ఫోర్, తరుణ్‌దీప్ రాయ్ జోడీ స్వర్ణం గెలుచుకుంది.




# టాప్-8 సంస్థల్లో 1.90 లక్షల కోట్ల ఎంక్యాప్ వృద్ధి

**ముంబై, జూన్ 14:** దేశంలోని అత్యంత విలువైన టాప్10 కంపెనీల్లో ఎనిమిది సంస్థల మార్కెట్ విలువలు గత వారం రూ.1.90 లక్షల కోట్ల మేర పెరిగింది. ఈ వృద్ధిలో ఐసీఐసీఐ బ్యాంక్ అగ్రస్థానంలో నిలిచింది. రెలిగేర్ బ్రోకింగ్ రీసెర్చ్ విభాగం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా మాట్లాడుతూ, గ్లోబల్ మార్కెట్లలో సానుకూల సంకేతాలు, విదేశీ కరెన్సీ ప్రవాహాలను ఆకర్షించేందుకు ఆర్‌బీఐ చేపట్టిన చర్యలు భారత ఈక్విటీ మార్కెట్లకు మద్దతుగా నిలిచాయని తెలిపారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరే అవకాశాలపై ఆశావహ సంకేతాలు రావడంతో పెట్టుబడిదారుల విశ్వాసం పెరిగిందన్నారు. టాప్10 కంపెనీల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతి ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), బజాజ్ ఫైనాన్స్, లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్‌అండ్‌టీ), హిందుస్థాన్ యూ నిలీవర్ మార్కెట్ విలువ పెరిగింది.


మరోవైపు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టీసీఎస్, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎల్ఐసీ, మార్కెట్ క్యాప్ తగ్గింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలువ రూ.56,223 కోట్ల మేర పెరిగి రూ.9.61 లక్షల కోట్లకు చేరుకుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ విలువ రూ.38,571 కోట్ల పెరుగుదలతో రూ.11.89 లక్షల కోట్లకు చేరగా, ఎస్‌బీఐ మార్కెట్ క్యాప్ రూ.36,138 కోట్ల పెరుగుదలతో రూ.9.38 లక్షల కోట్లకు చేరుకుంది.

బజాజ్ ఫైనాన్స్ విలువ రూ.18,367 కోట్లు పెరిగి రూ.5.72 లక్షల కోట్లకు చేరగా, భారతి ఎయిర్‌టెల్ మార్కెట్ క్యాప్ రూ.14,380 కోట్లు పెరిగి రూ.11.10 లక్షల కోట్లకు చేరింది. అలాగే ఎల్‌అండ్‌టీ మార్కెట్ విలువ రూ.13,241 కోట్ల పెరుగుదలతో రూ.5.57 లక్షల కోట్లకు చేరగా, హిందుస్థాన్ యూనిలీవర్ విలువ 10,984కోట్ల పెరుగుదలతో రూ.5.09 లక్షల కోట్లకు చేరింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాప్ కూడా 2,098 కోట్ల మేర పెరిగి 17.49లక్షల కోట్లకు చేరుకుంది. ఇక టీసీఎస్ మార్కెట్ విలువ రూ.13,296 కోట్ల మేర తగ్గి రూ.7.82 లక్షల కోట్లకు చేరగా, ఎల్ఐసీ మార్కెట్ క్యాప్ రూ.822 కోట్ల మేర క్షీణించి రూ.5.05 లక్షల కోట్లకు పడిపోయింది. మార్కెట్ విలువల పరంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ దేశంలోనే అగ్రస్థానంలో ఉంటే ఆ తర్వాత హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతి ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్ఐసీ స్థానాల్లో ఉన్నాయి.



# ఎఫ్‌టీఏలతో ఫర్నిచర్ రంగానికి భారీ ఊతం

## ఎగుమతులు, పెట్టుబడులు పెరిగే అవకాశం



**న్యూఢిల్లీ, జూన్ 14:** భారత్ ఇటీవల కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశీయ ఫర్నిచర్ పరిశ్రమకు కొత్త అవకాశాలను తెరుస్తున్నాయని పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఒప్పందాల ద్వారా ఎగుమతులు పెరగడంతో పాటు దేశీయ తయారీ సామర్థ్యాలు పెరిగి కొత్త పెట్టుబడులు వస్తాయని అంచనా. భారత్ ఇప్పటికే మారిషస్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ దేశాలు, ఒమాన్‌లతో ఎఫ్‌టీఏలను అమలు చేసింది. న్యూజిలాండ్, యునైటెడ్ కింగ్‌డమ్‌లతో ఒప్పందాలు కుదుర్చుకోగా, యూరోపియన్ యూనియన్‌తో చర్చలు విజయవంతంగా ముగించింది. ఇజ్రాయెల్, కెనడా, పెరూ, చిలీ, గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా), యూరేషియన్ ఎకనామిక్ యూనియన్ దేశాలతో కూడా ఇలాంటి ఒప్పందాల కోసం చర్చలు కొనసాగుతున్నాయి. గుజరాత్‌కు చెందిన నిప్పోన్‌ప్లై ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ కేతన్ ఠక్కర్ మాట్లాడుతూ, ఈ వాణిజ్య ఒప్పందాలు భారత ఫర్నిచర్ రంగానికి అపారమైన ఎగుమతి అవకాశాలను అందిస్తాయని తెలిపారు. ఇప్పటికే తమ సంస్థ విదేశాలకు ఉత్పత్తుల ఎగుమతులను ప్రారంభించిందని చెప్పారు. భారతీయ ఫర్నిచర్ ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయని, ప్రపంచ మార్కెట్లలో వాటికి మంచి డిమాండ్ ఉందని ఆయన పేర్కొన్నారు. ఆఫీస్, హోమ్ ఫర్నిషింగ్ ఉత్పత్తులను భారత్ పెద్ద ఎత్తున దిగుమతి చేసుకుంటోందని, వాటిని దేశీయంగా తయారు చేసే సామర్థ్యం మనకు ఉందని తెలిపారు. నిప్పోన్‌ప్లై ఇండస్ట్రీస్ ప్రాజెక్ట్ హెడ్ ఆస్థా ఠక్కర్ మాట్లాడుతూ, రౌండ్ డైనింగ్ టేబుల్స్, కాన్ఫరెన్స్ టేబుల్స్, మోనోలిథిక్ బఫెట్ టేబుల్స్, కుర్చీలకు మంచి విచారణలు వస్తున్నాయని తెలిపారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ వైస్‌చాన్సలర్ రాకేష్ మోహన్ జోషి మాట్లాడుతూ, ఎఫ్‌టీఏల వల్ల భారతఫర్నిచర్ రంగానికి విస్తృతమైన ఎగుమతి అవకాశాలు లభించాయని, పరిశ్రమలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వీడన్‌కు చెందిన ప్రముఖ ఫర్నిచర్ రిటైల్ సంస్థ ఐకియా ఇటీవల భారత్‌లో కొత్త ఉత్పత్తి అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. భారత ఫర్నిచర్ మార్కెట్ విలువ ప్రస్తుతం 30 బిలియన్ డాలర్లకు పైగా ఉంది. ప్రపంచ ఫర్నిచర్ ఎగుమతుల్లో భారత్ ప్రస్తుతం 16వ స్థానంలో ఉంది. ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అంచనాల ప్రకారం, ప్రపంచ ఫర్నిచర్ పరిశ్రమ 2030 నాటికి 872.5 బిలియన్ డాలర్ల మార్కెట్‌గా ఎదుగుతుంది. ప్రస్తుతం ప్రపంచ ఫర్నిచర్ ఎగుమతుల్లో భారత్ వాటా 1 శాతానికి కొద్దిగా ఎక్కువగా ఉంది.




# ఇపిఎఫ్ ఖాతాదారులకు 7 లక్షల ఉచిత బీమా

**న్యూఢిల్లీ, జూన్ 14:** భారతదేశంలోని వేతన ఉద్యోగులకు ఉద్యోగుల భవిష్య నిధి ఈపీఎఫ్ అత్యంత ముఖ్యమైన సామాజిక భద్రతా పథకాలలో ఒకటిగా కొనసాగుతోంది. ఈపీఎఫ్ పథకం ప్రకారం ఉద్యోగులు ప్రతి నెల తమ ప్రాథమిక వేతనంలో కొంత మొత్తాన్ని భవిష్య నిధి ఖాతాలో జమ చేయాలి. అదే మొత్తాన్ని యజమాని కూడా చెల్లిస్తారు. ఈ నిధిపై వడ్డీ జమ అవుతూ ఉండటంతో ఉద్యోగ విరమణ సమయానికి గణనీయమైన నిధి సమకూరుతుంది. ఇటీవల తీసుకొచ్చిన ఈపీఎఫ్‌ఒ3.0 సంస్కరణలలో భాగంగా ఉద్యోగులు పదవీ విరమణకు ముందే పీఎఫ్ నిధులను సులభంగా పొందే అవకాశాలు పెరిగాయి. డిజిటలైజేషన్, తక్కువ పత్రాల ప్రక్రియ, వేగవంతమైన క్లెయిమ్ పరిష్కారాలు, మెరుగైన ఆన్‌లైన్ సేవలు, సులభ ఖాతా నిర్వహణ వంటి ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చాయి. అయితే చాలా మంది ఉద్యోగులకు తెలియని మరో ముఖ్యమైన ప్రయోజనం కూడా ఈపీఎఫ్ ఖాతాతో అనుసంధానమై ఉంది. అదే ఎంప్లాయిస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ఈఎల్ఐఎస్ పథకం. ఈ పథకం కింద అర్హులైన ఈపీఎఫ్ సభ్యులకు రూ.7లక్షల వరకు బీమా రక్షణ లభిస్తుంది. ఇందుకోసం ఉద్యోగులు అదనంగా ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. సేవలో ఉండగానే ఉద్యోగి మరణించిన సందర్భంలో ఉద్యోగి వేతనం, ఈపీఎఫ్ నిల్వల ఆధారంగా కనిష్ఠంగా రూ.2.5 లక్షల నుంచి గరిష్ఠంగా రూ.7 లక్షల వరకు బీమా మొత్తం అందుతుంది. ఈడీఎల్ఐ పథకంలో భాగంగా ఉద్యోగి వేతనంలో 0.5 శాతం మొత్తాన్ని యజమాని బీమా నిధికి చెల్లిస్తారు. ఈ బీమా ప్రయోజనం ఉద్యోగి వేతనం, ఈపీఎఫ్ ఖాతా నిల్వలు మరియు గత సేవా వివరాల ఆధారంగా నిర్ణయిస్తారు. 12 నెలల సగటు పీఎఫ్ నిల్వలు లేదా సగటు నెలవారీ వేతనం ఆధారంగా లెక్కింపు జరుగుతుంది. ఈపీఎఫ్ సభ్యులకు ఆటోమేటిక్‌గా ఈడీఎల్ఐ బీమా వర్తిస్తుంది. ఉద్యోగి నుంచి అదనపు ప్రీమియం అవసరం లేదు. యజమాని వేతనంలో0.5బీమా నిధికి చెల్లిస్తారు. ఉద్యోగి మరణిస్తే నామినీలకు 2.5నుంచి 7లక్షల వరకుపరిహారం. క్లెయిమ్‌లను సాధ్యమైనంత త్వరగా, సాధారణంగా 20 రోజుల్లో పరిష్కరించేలా చర్యలుంటాయి.

# డివిడెండ్లు, బోనస్ షేర్లు బైబ్యాక్‌లపై ఇన్వెస్టర్ల దృష్టి

**ముంబయి, జూన్ 14:** పలు లిస్టెడ్ కంపెనీలు వచ్చేవారం కీలక కార్పొరేట్ చర్యలను చేపట్టనున్నాయి. డివిడెండ్ చెల్లింపులు, బోనస్ షేర్ల జారీ, షేర్ విభజన, షేర్ బైబ్యాక్‌లు వంటి చర్యల కోసం తేదీలు నిర్ణయించాయి. దీంతో ఆయా కంపెనీల షేర్లపై ఇన్వెస్టర్ల దృష్టి పెరిగింది. ఈనెల15న ఎస్ఎంసి గ్లోబల్‌సెక్యూరిటీస్ లిమిటెడ్ షేరు ఒక్కింటికి రూ.0.60తుది డివిడెండ్ కోసం ఎక్స్ డివిడెండ్‌గా ట్రేడ్ కానుంది. 16న ఆర్ ఆర్ కేబుల్ లిమిటెడ్ షేరు ఒక్కింటికి 5.50 తుది డివిడెండ్ కోసం ఎక్స్ డివిడెండ్‌గా మారనుంది. 18న క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఈముద్రా, జీహెచ్‌సీఎల్, హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్, మోనికా ఆల్కోబెవ్, స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్, టాటా టెక్నాలజీస్, విమ్టా ల్యాబ్స్ కంపెనీలు ఎక్స్ డివిడెండ్‌గా ట్రేడ్ కానున్నాయి. అలాగే 19నఅంబా ఎంటర్‌ప్రైజెస్, ఏడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్, కరోనా రెమెడీస్, జీహెచ్‌సీఎల్ టెక్స్‌టైల్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్, హిందుస్తాన్ ఇన్సులేటర్స్ అండ్ ఇండస్ట్రీస్, ఇండియామార్ట్ ఇంటర్‌మేష్, పాలీక్యాబ్ ఇండియా, రాఘవ ప్రొడక్టివిటీ ఎన్‌హాన్సర్స్, సనోఫీకన్స్యూమర్ హెల్త్‌కేర్ ఇండియా, సాలిటైర్ మెషిన్ టూల్స్, టాటా కమ్యూనికేషన్స్, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్, టొరెంట్ పవర్ కంపెనీలు ఎక్స్ డివిడెండ్‌లోకి ప్రవేశించనున్నాయి. బోనస్ షేర్లుమినీ డైమండ్స్ ఇండియా లిమిటెడ్ 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ప్రకటించింది. దీనికి రికార్డు తేదీ ఈనెల16గా నిర్ణయించారు.

# మొగవీరా కోఆపరేటివ్ బ్యాంక్‌పై ఆర్బీఐ ఆంక్షలు

## ఖాతాదారుల ఉపసంహారణకు లక్ష పరిమితి




**ముంబయి, జూన్ 14:** రాష్ట్రంలోని మొగవీరా కోఆపరేటివ్ బ్యాంక్ ఆర్థిక పరిస్థితి దిగజారడంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ పలు ఆంక్షలను విధించింది. బ్యాంకు ఖాతాదారులు తమ ఖాతాల నుంచి గరిష్టంగా లక్ష మాత్రమే ఉపసంహరించుకునేందుకు అనుమతించింది. ఈ ఆంక్షలు ఆరు నెలల పాటు కొనసాగనున్నాయని ఆర్బీఐ వెల్లడించింది.

ఆర్బీఐ ఆదేశాల ప్రకారం బ్యాంకు ఇకపై కొత్త రుణాలు మంజూరు చేయడం, ఇప్పటికే ఉన్న రుణాలను పునరుద్ధరించడం, పెట్టుబడులు పెట్టడం, నిధులు అప్పుగా తీసుకోవడం లేదా కొత్త డిపాజిట్లు స్వీకరించడం వంటి కార్యకలాపాలను నిర్వహించరాదు. బ్యాంకు ప్రస్తుత ద్రవ్య లభ్యత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రతి డిపాజిటర్ తన పొదుపు ఖాతా, కరెంట్ ఖాతా లేదా ఇతర ఖాతాల నుంచి గరిష్టంగా రూ.1 లక్ష వరకు మాత్రమే ఉపసంహరించుకునేందుకు అనుమతి ఇవ్వాలని బ్యాంకుకు ఆదేశించినట్లు ఆర్బీఐ తెలిపింది. బ్యాంకు పనితీరును మెరుగుపరచేందుకు ఆర్బీఐ గతంలో బోర్డు సభ్యులు, ఉన్నతాధికారులతో నిరంతరం చర్చలు జరిపిందని పేర్కొంది. అయితే పర్యవేక్షణలో గుర్తించిన సమస్యలను పరిష్కరించడంలో బ్యాంకు యాజమాన్యం తగిన చర్యలు తీసుకోకపోవడంతో పాటు డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడేందుకు స్పష్టమైన ప్రయత్నాలు చేయకపోవడంతో ఈ ఆంక్షలు విధించాల్సి వచ్చిందని వెల్లడించింది. ఈ ఆదేశాలను బ్యాంకు లైసెన్స్ రద్దుగా భావించరాదని ఆర్బీఐ స్పష్టం చేసింది. బ్యాంకు ఆర్థిక పరిస్థితి మెరుగుపడే వరకు విధించిన పరిమితుల పరిధిలోనే బ్యాంకింగ్ కార్యకలాపాలను కొనసాగించవచ్చని తెలిపింది. ఇకపై కూడా బ్యాంకు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తామని, డిపాజిటర్ల ప్రయోజనాల దృష్ట్యా మార్పులు లేదా అదనపు చర్యలు తీసుకుంటామని ఆర్బీఐ పేర్కొంది. డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) నిబంధనల ప్రకారం అర్హత కలిగిన డిపాజిటర్లు తమ డిపాజిట్లపై గరిష్టంగా రూ.5 లక్షల వరకు బీమా రక్షణ పొందే హక్కు కలిగి ఉంటారని ఆర్బీఐ వివరించింది.



## ట్రిలియనీర్‌గా మారినా..

# అతి చిన్న ఇంట్లోనే మస్క్

**టెక్సాస్, జూన్ 14:** లక్షకోట్ల సంపద మార్కును దాటిన ట్రిలియనీర్ ఎలాన్ మస్క్ వ్యక్తిగత జీవనశైలి అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అత్యంత నిరాడంబరంగా చిన్న ఇంట్లో ఇంట్లో నివసిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. స్పేస్‌ఎక్స్ ఐపీఓ ద్వారా సుమారు 75 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. ఒక్కో షేరును 135 డాలర్లకు విక్రయించడంతో, కంపెనీ మార్కెట్ విలువ ఏకంగా 1.77 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఆ తర్వాత రోజు ట్రేడింగ్‌లో షేరు విలువ దాదాపు 20 శాతం పెరిగి 162 డాలర్లకు చేరుకుంది. దీంతో స్పేస్‌ఎక్స్, టెస్లా కంపెనీలలో మస్క్‌కు ఉన్న వాటాలను కలుపుకుంటే, ఆయన నికర సంపద ట్రిలియన్ డాలర్ల మార్కును దాటింది. లక్షల కోట్ల సంపదకు అధిపతి అయినా, మస్క్ ప్రధాన నివాసం టెక్సాస్‌లోని బోకాచికాలో స్పేస్‌ఎక్స్ స్టార్‌బేస్ సమీపంలో ఉన్న ఒక చిన్న ప్రీఫ్యాబ్రికేటెడ్ ఇంట్లో నివసిస్తున్నారు. ఫార్చ్యూన్ మ్యాగజైన్ ప్రకారం ఈ ఇంటి విలువ 50వేల డాలర్లు మాత్రమే. 2020లో టెక్సాస్‌కు మారిన తర్వాత మస్క్ కాలిఫోర్నియాలోని తన విలాసవంతమైన ఆస్తులన్నింటినీ అమ్మేశారు. బాక్సబుల్‌అనే స్టార్టప్ నిర్మించిన ఈ ఇల్లు కేవలం 20x20 అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. ఇందులో ఒక లివింగ్ ఏరియా, బెడ్‌రూమ్, కిచెన్, బాత్‌రూమ్ మాత్రమే ఉంటాయి. మొత్తానికి మస్క్ జీవనశైలి అంతే ఆసక్తికరంగా మారింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps